ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం : fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
13-2-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 13, పేజీలు : 10+4 వెల : 6.50

29 వేలు దాటిన భూకంప మృతులు 5లో

ప్రపంచ దేశాల్లో 67.75 మందికి కరోనా


డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నికైన బండ ప్రకాష్‌ను అభినందిస్తున్న సిఎం కెసిఆర్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తదితరులు

# బిజెపి పతనం ఖాయం

## మోడీ గెలిచారు.. ప్రజలు ఓడారు

### మెడికల్ కాలేజీ ఇవ్వని బిజెపికి ఓట్లెందుకు వేయాలి?

### అప్పుల కుప్పగా దేశం.. కాంగ్రెస్ పాలనలో వృద్ధి 6.8% కాగా బిజెపి హయాంలో 5.5 శాతమే

### దేశం నాశనాన్ని చూడలేకే మార్పు కోసం యత్నిస్తున్నా..

### వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే: అసెంబ్లీలో సిఎం కెసిఆర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి12:** కేంద్ర ప్రభుత్వ జులుం.. అహంకారం ఎన్నోరోజులు ఉండదని, ప్రజాస్వామ్య దేశంలో ఎవరూ శాశ్వతం కాదని,2024 తర్వాత బిజెపి కుప్పకూలడం ఖాయమని తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. మన్మోహన్‌సింగ్ హయాంతో పోలిస్తే అన్ని రంగాల్లోనూ మోడీ ప్రభుత్వం వెనుకబడి ఉందని, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) గణాంకాలే చెబుతున్నాయని అన్నారు. తాను చెప్పే మాటలు అవాస్తవమైతే రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు.ఆదివారం అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ అనంతరం సభను ఉద్దేశించి కెసిఆర్ మాట్లాడారు. సుదీర్ఘ ప్రసంగం చేశారు.ఎన్నికలు జరిగినప్పుడు పార్టీలు, నాయకులు గెలుస్తున్నారని కానీ,ప్రజలు ఓడిపోతున్నారని సిఎం కెసిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి మించి ఏదో చేస్తారని ఆశించి 2014లో బిజెపి,మోడీలకు ఓటు వేస్తే,వాళ్లు గెలిచారని, అయితే భారత దేశ ప్రజలు ఓడిపోయారని అన్నారు. ఇప్పుడు దేశ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలోకి పడినట్లు అయిందని అన్నారు. దేశంలో ఒక విచిత్రమైన పరిస్థితి నెలకొందని, ఈ పరిస్థితి కారణం ఏంటనేదాని గురించి ప్రతి ఒక్కరూ ఆలోచించాలని, ప్రజల ఆశలు, ఆకాంక్షలు,ఆక్రోశాలపై ప్రజా జీవితంలో ఉన్న వారు చర్చ జరపాలని కోరారు. అలాంటి వాటికే పవిత్ర దేవాలయం ఈ శాసనసభ అని అసలు విషయం పక్కన పెట్టి,ఇంకేదో మాట్లాడుతున్నారని తెలిపారు. 75 సంవత్సరాల స్వతంత్ర్య దేశంలో ఈ రోజుకీ పక్షపాత ధోరణలు కపడుతున్నాయని, కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్రఅన్యాయం జరిగిందన్నారు. దేశంలో 157 మెడికల్ కాలేజ్‌లు ఇస్తే, ఒకటి కూడా రాదని, ఇది ప్రజాస్వామ్యమా? ≫2

## సభ నిరవధిక వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి12:** తెలంగాణ శాసనసభ సమావేశాలుముగిశాయి. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రసంగం అనంతరం సభను స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి నిరవధికంగా వాయిదా వేశారు. మొత్తం 56.25 గంటల పాటు బడ్జెట్ సమావేశాలు కొనసాగాయి. ఈనెల 3న తెలంగాణ బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగంతో ≫2

## కౌన్సిల్ డిప్యూటీ చైర్మన్‌గా బండ ప్రకాష్ ఏకగ్రీవం

### అభినందించిన ముఖ్యమంత్రి కెసిఆర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా భారత్ రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ఎమ్మెల్సీ బండ ప్రకారష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నికైన బండ ప్రకాష్‌కు ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు అభినందనలు తెలిపి శుభాకాంక్షలు చెప్పారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ఎన్నికకు సంబంధించి ఈ నెల 9న నోటిఫికేషన్‌ను జారీ చేశారు. ఈ నెల 11న బీఆర్ఎస్ తరపున బండ ప్రకాష్ తన నామినేషన్‌ను సమర్పించారు. ఆదివారం ఉదయం 10 గంటలకు శాసనమండలి సమావేశాలు ప్రారంభం అయిన తరువాత ప్రశ్నోత్తరాలను చేపడుతున్నట్టు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. ప్రశ్నోత్తరాలు ముగిసిన అనంతరం డిప్యూటీ చైర్మన్ ఎన్నిక ప్రక్రియను చైర్మన్ ప్రకటించారు. డిప్యూటీ చైర్మన్ పదవి కోసం బండ ప్రకాష్ ఒక్కరే నామినేషన్ వేశారు. డిప్యూటీ చైర్మన్ కోసం ఒక్క నామినేషనే రావడంతో బండ ప్రకాష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. డిప్యూటీ చైర్మన్‌గా ఎకగ్రీవంగా ఎన్నికైన బండ ప్రకాష్‌ను ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బండ ప్రకాష్‌ను మండలి హాల్‌లో నుంచి చైర్మన్ కుర్చీ వరకు మంత్రులతోపాటు తోడ్కొని వెళ్లి చైర్మన్ కుర్చీలో కూర్చోబెట్టి ≫2



## నాలుగు హైకోర్టులకు చీఫ్‌జస్టిస్‌ల నియామకం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** దేశంలోని నాలుగు రాష్ట్రాల హైకోర్టులకు ప్రధాన న్యాయమూర్తులను నియమించినట్లు ఆదివారంకేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్‌రిజిజు వెల్లడించారు. గుజరాత్ హైకోర్టులోపనిచేస్తున్న జస్టిస్ సోనియా గిరిధర్ గోకంజ్‌ను ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి కల్పించారు. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా ఆమె గుజరాత్ హైకోర్టులో నేటివరకూ ఉన్నారు. అక్కడ ఉన్న అరవింద్‌కుమార్‌ను సుప్రీంకోర్టుకు పదోన్నతిపై పంపించడంతో ఆయన స్థానంలో గోకంజ్‌ను నియమించారు. రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సందీప్ మెహతాను గువాహతి హైకోర్టు న్యాయమూర్తిగా నియమించారు. ఒడిశా హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ జస్వంత్‌సింగ్‌ను త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతిపై నియమించారు. అలాగే గువాహతి హైకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న ఎన్ కోటీశ్వర్‌సింగ్‌ను జమ్ముకాశ్మీర్, లడక్ ప్రధాన న్యాయమూర్తిగా నియమిస్తూఆదేశాలు జారీచేసామని కేంద్ర న్యాయశాఖ మంత్రి వివరించారు.

### నాగోల్ నుంచి ఎల్‌బీనగర్ దాకా

# మెట్రోరైలు



### మూడోసారి అధికారంలోకి రాగానే పెద్ద అంబర్‌పేట దాకా మెట్రో

### శాసనమండలిలో మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మెట్రోరైల్ రెండోదశ పనుల్లోనే నాగోల్ నుంచి ఎల్‌బీనగర్ పనులను పూర్తి చేయనున్నట్టు ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీ రామారావు తెలిపారు. శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి సభ్యులడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. శాసనమండలి సమావేశాలు ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కాగానే ప్రశ్నోత్తరాలను చేపడుతున్నట్టు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. జీఎస్‌టీ రూపంలో కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంత చెల్లించింది.. కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎంత వచ్చింది వివరాలను తెలపాలని ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రశ్నించగా.. ముఖ్యమంత్రి తరపున పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సమాధానమిస్తూ.. కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 3.20 లక్షల కోట్లను చెల్లించగా.. కేంద్రం నుంచి రాష్ట్రానికి రూ. 16,570.42 కోట్లు చెల్లించారని తెలిపారు. కేంద్రం నుంచి రూ. 2433.41 కోట్ల బకాయిలు జీఎస్‌టీ రూపంలో రావల్సి ఉందన్నారు. బీఆర్ఎస్ కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటి లోగా పూర్తి చేస్తారని సభ్యులు రాజేశ్వరరావు ప్రశ్నించగా.. అందుకు మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సమాధానమిస్తూ.. 2015వ సంవత్సరంలో బీఆర్ఎస్ పథకాన్ని తీసుకొచ్చినట్టు మంత్రి కేటీఆర్ తెలిపారు. ఇందులో భాగంగా 1985 జనవరి 1 నుంచి 2015 అక్టోబర్ 28 వరకు నిర్మితమైన అనధికారిక నిర్మాణాలు, అతిక్రమణలను క్రమబద్ధీకరించడానికి ఈ పథకం అమలు చేస్తున్నట్టు మంత్రి సభకు తెలిపారు. ఈ పథకం కింద 2,12,381 దరఖాస్తులు వచ్చాయని మంత్రి చెప్పారు. ఈ పథకంకు సంబంధించి కోర్టులో కేసు కొనసాగుతున్నందున ఎప్పటిలోగా దరఖాస్తులను క్లియర్ చేస్తామనేది చెప్పలేమని.. కోర్టు తీర్పుకు అనుగుణంగా ప్రభుత్వం వ్యవహారిస్తుందని మంత్రి సభకు తెలిపారు. రాష్ట్రంలో దివ్యాంగుల కోసం అభివృద్ధి కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను తెలపాలని సభ్యులు యు గంగాధర్‌గౌడ్ ప్రశ్నించగా.. అందుకు షెడ్యూల్ కులా అభివృద్ధి దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమాధానమిస్తూ రాష్ట్రంలోని దివ్యాంగుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. ఉపకారవేతనాలను అందించడం, ఆర్థికపరమైన పునరావాసం, వివాహాల ప్రోత్సాహక అవార్డులు, ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు 4 శాతం, విద్యలో 3 శాతం రిజర్వేషన్ల అమలు, పేదరిక నిర్మూలన కార్యక్రమాలోలన 5 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్టు మంత్రి కొప్పుల ఈశ్వర్ సభకు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,68,988 మంది దివ్యాంగులు వివిధ పథకాల ద్వారా లబ్ది పొందుతున్నారని మంత్రి సభకు చెప్పారు. మెట్రోరైల్ రెండోదశలో నాగోల్ నుంచి ఎల్‌బీనగర్ వరకు జతపరే అవకాశం ఉందా? అని సభ్యులు ఎగ్గే మల్లేషం ప్రశ్నించగా.. అందుకు ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీ రామారావు సమాధానం ఇస్తూ నాగోల్ నుంచి ఎల్‌బీనగర్ వరకు మెట్రోరైల్ రెండో దశలో పనులు చేపట్టే ఆలోచన ప్రభుత్వానికి ఉందని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేయకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే సొంత నిధులతో పనులు పూర్తి చేస్తుందన్నారు. అలాగే హ్యాట్రిక్‌గా మూడవ సారి అధికారంలోకి రాగానే నాగోల్ నుంచి పెద్ద అంబర్‌పేట్ వరకు కూడా మెట్రోరైల్‌ను కొనసాగిస్తామని మంత్రి కేటీఆర్ శాసనమండలిలో ప్రకటించారు.

## 12 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు

### ఎపికి బిశ్వభూషణ్ స్థానంలో జస్టిస్ అబ్దుల్ నజీర్

### లడఖ్ యుటికి కూడా గవర్నర్ మార్పు


ఎపి కొత్త గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** దేశంలోని 12 రాష్ట్రాలు ఒక కేంద్రపాలిత ప్రాంతానికి కొత్త గవర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీచేసారు. అలాగే మహారాష్ట్ర, లడక్ గవర్నర్ల రాజీనామాలను కూడా రాష్ట్రపతి ఆమోదించారు. వీరిస్థానాల్లో కొత్త గవర్నర్లను నియమిస్తూ ఆదివారం నోటిఫికేషన్ వెలువడింది. రాష్ట్రపతి సెక్రటేరియట్ విడుదలచేసిన నోటిఫికేషన్‌ప్రకారం మొత్తం 13 మంది కొత్తగవర్నర్లు నియమితులయ్యారు. లెఫ్టినెంట్ జనరల్ కైవల్య త్రివిక్రమ్ పర్నాయక్‌ను అరుణాచల్‌ప్రదేశ్‌కు లక్ష్మణ్‌రపసాద్ ఆచార్యను సిక్కింగ్ గవర్నర్లుగా నియమించారు. సిపి రాధా కృష్ణన్‌ను జార్ఖండ్ గవర్నర్‌గాను శివప్రతాప్ శుక్లాను హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా నియమించారు. అదేవిధంగా గులాబ్‌చంద్ కటారియాను అస్సాం గవర్నర్‌గాను, రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎస్ అబ్దుల్‌నజీర్‌ను ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గానియమిస్తూ ఉత్తర్వులు రామమందిరం కేసు విచారణలో నజీర్ కూడా రాజ్యాంగ ధర్మాసనంలో ఒక న్యాయమూర్తిగా వ్యవహరించారు. జారీ అయ్యాయి. అలాగే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న బిశ్వభూషణ్ హరిచందన్‌ను ఛత్తీస్‌ఘర్ గవర్నర్‌గాను, సుశ్రీఅనసూయ ఉయ్‌కేను మణిపూర్ గవర్నర్‌గాను పంపించారు. ఇప్పటివరకూ అనసూయ ఛత్తీస్‌ఘర్ గవర్నర్‌గా పనిచేస్తున్నారు. అదేవిధంగా మణిపూర్ గవర్నర్ లాగనేశన్‌ను నాగాలాండ్ గవర్నర్‌గాను, మేఘాలయ గవర్నర్‌గా ప్రస్తుతం బీహార్‌లో ఉన్న ఫగుచౌహాన్‌ను నియమించారు. హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను బీహార్ గవర్నర్‌గా బాద్యతలుచేపట్టాలని ఆదేశించారు. ఇక జార్కండ్ గవర్నర్‌గా ఉన్న రమేష్‌బైస్‌ను మహారాష్ట్ర కొత్తగవర్నర్‌గా నియమితులయ్యారు. రిటైర్డ్‌బ్రిగేడియర్ బిడి మిశ్రా ఇప్పటివరకూ అరుణాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా ఉన్నారు. ఇపుడు ఆయన లడక్‌కు కొత్త లెఫ్టినెంట్ గవర్నర్‌గా బాధ్యతలుచేపడతారు. వీరి నియామకాలు వారు ఆయా రాష్ట్రాల్లో బాధ్యతలుచేపట్టినప్పటినుంచి అమలులోకి వస్తాయని రాష్ట్రపతి సెక్రటేరియట్‌ప్రకటించింది.

## అన్ని నియోజకవర్గాల్లో సమీకృత వ్యవసాయ మార్కెట్లు

### కల్తీ విత్తనాల విక్రయాలపై కఠిన చర్యలు

### ఒక్క తెలంగాణలోనే పిడి యాక్టు అమలు: అసెంబ్లీలో సిఎం కెసిఆర్

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలోనూ అత్యాధునిక అధునాతన కూరగాయల మార్కెట్లను ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తెలిపారు. అలాగే కల్తీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాసనసభలో ఆదివారం సమీకృత వ్యవసాయ మార్కెట్లపై సభ్యులు ఎ జీవన్‌రెడ్డి, అంజయ్య అడిగిన ప్రశ్నలకు సీఎం కేసీఆర్ సమాధానమిచ్చారు. హైదరాబాద్‌లో ప్రస్తుత జనాభాకు అనుగుణంగా మార్కెట్లు లేవన్నారు. గతంలో ఆరు లేక ఏడు మార్కెట్‌లు మాత్రమే ఉండేవని తెలిపారు. శాస్త్రీయ దృక్పథం లేకుండా మార్కెట్లను నిర్మించారని చెప్పారు. నిజాం హయంలో సికింద్రాబాద్‌లో కట్టిన మోండా మార్కెట్‌ను చూసి ఆశ్చర్యపోయినట్లు వెల్లడించారు. కోటికి పైగా జనాభా ఉన్న హైదరాబాద్‌లో సరిపడా వెజ్, నాన్ వెజ్ మార్కెట్లు లేవన్నారు. హైదరాబాద్ మార్కెట్లకు సంబంధించి అధికారులతో సమీక్ష కూడా నిర్వహించినట్లు పేర్కొన్నారు. చాలాకూరగాయల మార్కెట్లు అనుకున్న పరిశుభ్రంగా లేవని వివరించారు. మట్టి, మురికి, దుమ్ములో కూరగాయలు అమ్మే పరిస్థితి ఉందని, ఇందువల్ల బాక్టీరియా వ్యాపిస్తుందని తెలియచేశారు. ఇటువంటి వాటికి దూరంగా ఉండాలంటే కూరగాయలు ఉంచే బల్ల కనీసం 2.50 అడుగుల ఎత్తులో ఉండాలని చెప్పారు. ఇందుకు అనుగుణంగా ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్లకు శ్రీకారం చుట్టామని వెల్లడించారు. కనీసం 2 లక్షల జనాభాకు ఒక సమీకృత వ్యవసాయ మార్కెట్ ఉండాలనే ఉద్దేశ్యంతో వీటికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా తెలంగాణలోని ప్రతీ నియోజకవర్గంలో సమీకృత వ్యవసాయ మార్కెట్లను ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. మోండా మార్కెట్ మాదిరిగా మార్కెట్‌లు ఉండాలన్నారు. ఇందుకుగాను రాష్ట్రంలోని అందరు జిల్లా కలెక్టర్లు మోండా మార్కెట్‌ను సందర్శించి, అక్కడ ఉన్న షాపుల పద్ధతులు వంటి వాటిని పరిశీలింప చేసినట్లు ≫2


ఆదివారం ప్రారంభమైన లక్షకోట్లతో నిర్మించిన ముంబయి-ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ హైవే

## లక్ష కోట్ల రహదారి

### ఢిల్లీ-ముంబయి ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించిన ప్రధాని మోడీ

**దౌసా(రాజస్థాన్), ఫిబ్రవరి 12:** ఢిల్లీనుంచి ముంబయికి నిర్మాణంచేపట్టే ఎక్స్‌ప్రెస్‌వే పనులను ప్రధానిమోడీ రాజస్థాన్‌లోని దౌసాలో ఆదివారం ప్రారంభించారు. 1400 కిలోమీటర్ల నిడివికలిగిన ఈఎక్స్‌ప్రెస్‌వే రాజస్థాన్‌లోని దౌసా మీదుగా వెళుతుంది. అలాగే 246 కిలోమీటర్ల పొడవయిన ఢిల్లీదౌసా, లాస్లాట్ ఎక్స్‌ప్రెస్ విభాగం కూడా ఈ ఎక్స్‌ప్రెస్‌వేలో ఉంది. దీనివల్ల ఢిల్లీనుంచి జైపూర్‌కు ప్రయాణసమయాన్ని ఐదు గంటలునుంచి మూడున్నర గంటలకు తగ్గిస్తుంది. ఈ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మానం వల్ల ఈప్రాంతంలో ఆర్థిక లావాదేవీలు ఇతర అవకాశాలు కూడా పెరుగుతాయి. మౌలికవసరులపై పెట్టుబడులు పెడితే తదుపరి పెట్టుబడులు అందుతాయని దౌసాలో ప్రధానిమోడీ మాట్లాడుతూ చెప్పారు. ధనావర్‌గ్రామంలో ఆయన ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఎక్స్‌ప్రెస్‌వే ప్రారంభానికి సూచనగా రిమోట్ బటన్‌ను నొక్కి ప్రారంభించారు. సబ్‌కా సాత్‌సబ్‌కా వికాస్ అన్న మా మంత్రంతోనే దేశం అభివృద్ధి పథంలోకి వెళుతోందని, సమర్థభారత్‌గారూపాంతరం చెందుతోందన్నారు. ఈ ఎక్స్‌ప్రెస్‌వే అభివృద్ధిచెందుతున్న నవీనభారత్‌కు నిదర్శనంగా ≫2

## సిఎం కెసిఆర్ నోట ఈటల మాట

### గతం మరచిపోనన్న రాజేందర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి12:** అసెంబ్లీలో నా ముఖం చూసేందుకు కూడా సిఎం కెసిఆర్ ఇష్టపడటం లేదని గతంలో పలుమార్లు ఈటల రాజేందర్ అన్నారు. కానీ ఆదివారంనాడు శాసనసభలో అందుకు విరుద్ధంగా జరిగిందని చెప్పారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా ఒక్కసారి కాదు.. దాదాపు 18,20 సార్లు మాజీ మంత్రి హుజురాబాద్ బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పేరు ≫2



లక్షకోట్లతో నిర్మించిన ముంబయి-ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ హైవేను ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో కేంద్రమంత్రి గడ్కరీ తదితరులు

# లక్ష కోట్ల రహదారి

≫ నిలుస్తున్నదన్నారు. ప్రభుత్వం హైవే ప్రాజెక్టులు, ఓడరేవులు, రైల్వేలు, ఆప్టికల్ ఫైబర్‌లలో పెట్టుబడులు పెడుతోందని, వైద్యకళాశాలలు ఏర్పాటుచేస్తోందని, వ్యాపారులు, చిన్నపాటి షాప్‌కీపర్లు, పరిశ్రమలకు ఎంతో మేలుజరుగుతోందని పేర్కొన్నారు. ఈ ఎక్స్‌ప్రెస్‌వే వల్ల ఉదయం బయలుదేరి ఢిల్లీలో పనులుచేసుకుని సాయంత్రానికల్లా తిరిగి వెనక్కి వచ్చే వీలు కలుగుతోందన్నారు. హైవేకు ఇరువైపులా ఉన్న కుగ్రామాలను కూడా అభివృద్ధిచేస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల గ్రామీణ చేతివృత్తుల ఉత్పత్తులు విక్రయించుకునే వీలు కలుగుతుందన్నారు. సరిస్కానేషనల్‌పార్క్ కియోలాడియో నేషనల్ పార్కు రంతంబోర్ నేషనల్‌పార్క్, జైపూర్, అజ్మీర్, వంటి నగరాలకు ఎంతోప్రయోజనకరంగా ఎక్స్‌ప్రెస్‌వే ఉంటుందననారు. పర్యాటకరంగం మరింత వృద్ధిలోకి వస్తుందన్నారు. కేంద్ర హైవేలశాఖమంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర సహాయ మంత్రి వికెసింగ్, కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ఇతర కీలక నాయకులు హాజరయ్యారు. వీడియో లింక్‌ద్వారా రాజస్తాన్ సిఎం అశోక్ గెహ్లోత్; హర్యానా సిఎం మనోహార్‌లాల్ ఖట్టర్‌లు తమ సందేశాలు వినిపించారు. ముఖ్యమంత్రి నివాసం నుంచి అశోక్ గెహ్లాత్ పాల్గొన్నారు. ఖట్టర్ నూహ్ జిల్లాలో ఏర్పాటయిన కార్యక్రమంనుంచి మాట్లాడారు. ఢిల్లీనుంచి ముంబయికి కేవలం 12 గంటల్లోనే ప్రయాణించేవిధంగా ఆనిమిది లేన్ల రహదారి నిర్మితం అవుతోంది. లక్షకోట్ల రూపాయలు ఇందుకుగాను ఖర్చుఅవుతోంది. గుజరాత్‌నుంచి మహారాష్ట్రవరకూ ఐదు కీలక రాష్ట్రాలను ఈఎక్స్‌ప్రెస్‌వే కలుపుతుంది. దౌసాలో మరో విభాగం హర్యానాలోని గురుగ్రామ్, సోహ్నా, నూహ్, మేవత్, రాజస్థాన్‌లోని అల్వార్, దౌసాలను కలుపుతుందని హైవే అథారిటీ ప్రకటించింది.

## వారం - వర్జ్యం

13-2-2023 సోమవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తి ధనిష్ఠ
అష్టమి తె.04-07; విశాఖ రా.10-16
వర్జ్యం రా.02-08 ల 03-41
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగులకు స్థాన చలనం.

**వృషభం:** ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**మిథునం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కర్కాటకం:** బ్యాంకు రుణాలు తీర్చి ఊరట పొందుతారు. ఉద్యోగంలో ఒత్తిడి.

**సింహం:** భూ తగాదాలు తీవ్రమవుతాయి. సంయమనంతో వ్యవహరించండి.

**కన్య:** సహనం అలవరచుకుంటే మంచిది. దేశాంతర ప్రయాణ సూచన.

**తుల:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. నూతన వ్యక్తులతో పరిచయం ఏర్పడుతుంది.

**వృశ్చికం:** తీర్థ యాత్రలు చేస్తారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**ధనుస్సు:** సొంతింటి స్వప్నం సాకారం. దేవాలయాలు సందర్శిస్తారు.

**మకరం:** కుటుంబంలో మనస్పర్థలుంటాయి. వృథా ఖర్చులను నివారించలేరు.

**కుంభం:** ప్రముఖులతో పరిచయం. క్రీడాకారులకు, కళాకారులకు సన్మానం.

**మీనం:** ఉద్యోగులకు పనిఒత్తిడి పెరుగుతుంది. కుటుంబంలో శుభ కార్య ప్రస్తావన.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# బిజెపి పతనం ఖాయం

≫ కో-ఆపరేటివ్ ఫెడరలిజం అంటే ఇదేనా? 157 నర్సింగ్ కాలేజీలు మంజూరు చేస్తే ఒకటి కూడా రాదా? కేవలం తెలంగాణకు మాత్రమే కాదు, ఏ రాష్ట్రానికి అన్యాయం జరిగినా జరిగినట్లే అని తెలిపారు. తెలంగాణకు రావాల్సిన రూ.495 కోట్లు వాళ్ల ఖాతాలో వేశారని, ఏడేళ్లుగా అడుగుతున్నా వాటిని ఇవ్వలేదు అని ప్రశ్నించారు. కేంద్రం మాటలు చూస్తే కోటలు దాటుతున్నాయని, ఇంతా చేస్తే దేశ రాజధాని ఢిల్లీలో తాగునీరు లేదన్నారు. రత్న గర్భంలాంటి ఈ దేశంలో పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయని, బిజెపి అధికారం చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు 20లక్షల మంది భారతీయ పౌరసత్వం వదిలేసుకున్నారని, సిటిజన్‌షిప్ వదులుకునే దౌర్భాగ్యం ఎంతో అర్థం కావడం లేదన్నారు. పారిశ్రామికవేత్తలు పారిపోతున్నారని, పరిశ్రమలు మూతబడుతున్నాయని, ద్రవ్యోల్బణం పెరిగిపోతుందని, 2014లో వీళ్లిదే చేస్తారని అధికారం ఇస్తే పెనం మీద నుంచి పొయ్యిలోకి పడిపోయినట్లు అయిందన్నారు. బిజెపి గెలిచిందని, భారత దేశ ప్రజలు ఓడిపోయారని వ్యాఖ్యానించారు. మన్మోహన్‌సింగ్ మంచి వ్యక్తి అని, పని ఎక్కువ చేస్తారు, ప్రచారం తక్కువ చేసుకుంటారని, మోడీ కన్నా కూడా ఆయన ఎక్కువ పనిచేశారని, అయితే ఆయన ఆవేవీ చెప్పుకోలేదన్నారు.

గోద్రా అల్లర్లపై బీబీసీపై డాక్యుమెంటరీ తీస్తే దాన్ని బ్యాన్ చేశారు. సుప్రీంకోర్టులో అక్కడి ఉపాధ్యాయ అనే వకీలు బీబీసీని బ్యాన్ చేయాలని కేసు వేశారని, ఆ అహంకారమా? అంత ఉన్మాదమా? సుప్రీంకోర్టులో కేసు వేస్తే దేశానికి అలంకారమా? మన గురించి ప్రపంచం ఏమనుకుంటుంది. ఇంత అనవసర వైఖరి అవసరమా? ప్రజాస్వామ్యాన్ని గౌరవించే పద్ధతి ఇదేనా? మనుషులన్నాక తప్పులు జరుగుతాయని, ఒప్పుకోవాలని, కొన్నిసార్లు నోరు జారి మాట్లాడుతారు సారీ చెబితే తప్పేముంది? అని పేర్కొన్నారు. మాట్లాడితే జైలులో వేస్తామని బెదిరిస్తారు. జులుం,అహంకారం ఎన్నిరోజులు ఉంటుందని,2024 తర్వాత కుప్పకూలడం ఖాయం,బంగ్లాదేశ్ వార్ గెలిచినప్పుడు పార్లమెంట్‌లో వాజ్‌పేయిగారు స్వయంగా 'దుర్గామాత ఆఫ్ హిందుస్తాన్' అని ఇందిరాగాంధీని పొగిడారని తెలిపారు. ఆ తర్వాత అలహాబాద్ జడ్జిమెంట్ వల్ల మహానాయకురాలైన ఇందిరాగాంధీ లాంటి వారినే ఈ దేశం ఓడించిందని, ఈ ప్రజాస్వామ్యంలో ఎవరూ శాశ్వతం కాదని సంయమన ఉండాలని పేర్కొన్నారు.

దేశంలో అంతులేని ప్రైవేటీకరణ తెస్తున్నారని, రైల్లు రైల్వే స్టేషన్లు,పోర్టులు అన్నీ పోతున్నాయని, చివరకు ఎల్ఐసిని కూడా అమ్మేయాలా? సోషలైజేషన్ ఆఫ్ లాసెస్, ప్రైవేటైజేషన్ ఆఫ్ ప్రాఫిట్ అనే నీతిని మోడీ ప్రభుత్వం అనుసరిస్తోందని, నష్టం వస్తే సమాజంపైన వెయ్, లాభం వస్తే ప్రైవేటు వాళ్లకు అప్పగించు అన్నట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వ్యాపారాత్మక ధోరణిలో వ్యాపారం చేయకూడదని, అవసరమైన చోట మాత్రమే వ్యాపారం చేయాలని పేర్కొన్నారు. రైతుల ధాన్యం కొనాల్సి వచ్చినప్పుడు నష్టం వచ్చినా కొన్నాం, ఒక చోట అధిక లాభాలు రావచ్చు,మరొక చోట పెద్దగా రాకపోవచ్చు. అన్నింటినీ సమ్మిళితం చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం వ్యాపారం చేయడు అంటే బాధ్యతల నుంచి తప్పుకోవడమే అని మోడీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈటల ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ అని పెట్టామని, కాడి మోసిన వాడు సిపాయి గాని,కాడి గుంజిన వాడు సిపాయి కాదు అని తెలిపారు.

కాంగ్రెస్ పాలనలో వృద్ధిరేటు 6.8 శాతం ఉందని, బిజెపి హయాంలో 2014-23 వరకు 5.5 శాతానికి వచ్చిందని, కాంగ్రెస్ వాళ్లది అంతులేని భావదారిద్ర్యం ఆ బాధ్యతపై మాపై పడిందన్నారు.యుపిఏ కాలంలో 24శాతం వృద్ధిరేటు ఎక్కువ. మన్మోహన్ హయాంలో తలసరి ఆదాయ వృద్ధిరేటు 12.73శాతం ఉంటే,మోడీ హయాంలో 7.01 శాతానికి పడిపోయిందన్నారు. ఇవన్నీ కాగ్ చెప్పిన గణాంకాలే అని తెలిపారు. జీడీపీలో అప్పుల శాతం 66.7శాతం ఉండగా, మన్మోహన్‌సింగ్ పాలన ముగిసే సమయానికి 52శాతానికి తగ్గించారని, అలా అప్పుల శాతాన్ని తగ్గించారని తెలిపారు. ఇక మోడీ హయాంలో 2014 నుంచి చూస్తే 52.2 శాతం నుంచి 56 శాతానికి పెరిగిందని, అప్పులు చేయడంలో మోడీని మించిన వారు లేరన్నారు. ఎగుమతుల వృద్ధి రేటు పెరిగితే, దేశం అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నట్లు అని తెలిపారు. మన్మోహన్‌సింగ్ హయాంలో ఎగుమతుల వృద్ధి రేటు 19.5శాతం ఉంటే,మోడీ హయాంలో 4.9శాతానికి పడిపోయిందని, మేకిన్ ఇండియా జోకిన్ ఇండియా అయిందన్నారు. విశ్వగురు ఎటు పోయె.... ఇదేం ప్రచారం.ఇవన్నీ కఠిన వాస్తవాలు, ఇందులో ఒక్కటి అబద్ధమైనా తాను రాజీనామా చేస్తానని చెప్పారు. అత్యంత అసమర్థ ప్రభుత్వం ప్రధాని మోడీదే అని సిఎం కెసిఆర్ విమర్శించారు. దేశంలో అదనపు జలాలు ఉన్నాయని, వాటిని సక్రమంగా ఉపయోగిస్తే దేశంలో ప్రతి ఎకరానికీ నీరు అందించవచ్చని తెలంగాణ సిఎం కెసిఆర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని దేని గురించి అడిగినా మాట్లాడదని, ఎన్డీయే అంటే నో డేటా అవేలేబుల్, ఆర్థిక శాఖ మంత్రి వచ్చి కామారెడ్డిలో డీలర్ షాపు వద్ద ప్రధాని మోడి ఫోటోలేదని కొట్లాడారని, ఒక దేశ ఆర్థిక మంత్రి రేషన్ డీలర్‌తో కొట్లాడుతారా? ఏం సాధించారని మోడీ ఫోటో పెట్టుకోవాలి అని ప్రశ్నించారు. మెడికల్ కాలేజీ అడిగితే ఇవ్వలేదని, మంత్రి సత్యవతి రాథోడ్ నాలుగైదు సార్లు వెళ్లి వచ్చారని, ములుగు దగ్గర జాగా చూపించినా ఇప్పటికీ దిక్కులేదన్నారు. ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేని బిజెపికి ఒక్క ఓటు అయినా ఎందుకు వేయాలని ప్రశ్నించారు. దేశ వృద్ధిలో తెలంగాణ సహకారం ఎంతో ఉందని, దేశ జనాభాలో మనం 3శాతం ఉంటే, జీడీపీలో 4.9శాతం వాటా ఉందని తెలిపారు. పెద్ద నోట్లను రద్దు చేసినప్పుడు ప్రధాని మోడీని కలిశానని, ఆయన చెప్పింది వేరు... చేసింది వేరని పేర్కొన్నారు. నల్లధనం పోతుందని, డిజిటల్ కరెన్సీ వస్తుందని, ఉగ్రవాదులకు డబ్బులు దొరక్కుండా పోతాయని, నగదు చలామణి తగ్గుతుందని ఆయన చెప్పిన మాటలు నమ్మి నేను ఒకే చెప్పా, నోట్ల రద్దుకు ముందు రూ.15-16 లక్షల కోట్ల నగదు చలామణి ఉంటే, ఇప్పుడు రూ.32.43 లక్షల కోట్ల నగదులు చలామణిలో ఉన్నట్లు వాళ్లే చెబుతున్నారని పేర్కొన్నారు. అసలు ఏ పాలసీ సక్సెస్ అయిందని ప్రశ్నించారు. వడ్లు కొనమంటే కొనరు. అదే మంటే ప్రజలకు నూకలు తినడం నేర్పండీ అని అంటారా? ఎంత అహంకారం? మాపై ఎన్నికుట్రలు చేశారో ఈటెల రాజేందర్ సహా అందరికీ తెలుసునన్నారు.

ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో ఎన్నో అడ్డంకులు సృష్టించారని, అన్నీ తట్టుకుని నిలబడ్డామని తెలిపారు. నీళ్లు తెసుకొచ్చామని,చెరువులు తవ్వించామని,చెక్‌డ్యామ్‌లు కట్టామన్నారు. పంజాబ్‌ను తలదన్నేలా పరిస్థితిని తీసుకొచ్చామన్నారు. భారత దేశంలో రెండో ర్యాంకులో ఉన్నామని, కచ్చితంగా మొదటి స్థానానికి వచ్చినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదన్నారు. కృష్ణా జలాల లెక్క తేల్చడానికి 2004లో బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ వేశారని, దాదాపు 20 ఏళ్లు కావొస్తుందని, ఇప్పటికి ఏ విషయమూ తేల్చరా? అని జలాల పంపిణీ లెక్కకే 20 ఏళ్లు పడితే,ఇక అనుమతులు ఎప్పుడు రావాలి? అని డిజైన్లు ఎప్పుడు ఫైనల్ కావాలి? ప్రాజెక్టు ఎప్పుడు కట్టాలి? ప్రజలకు నీళ్లు ఎప్పుడు ఇవ్వాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ చేయలేకపోయింది వదిలేయండి. మీరు చేయవచ్చు కదా! ఇప్పుడు బిజెపి వల్ల కూడా ఆ పని కావడం లేదని తెలిపారు. అందుకే బిఆర్ఎస్ పెట్టామని, మోడీ ప్రధాని అయిన నాలుగైదు రోజులకు నేను ముఖ్యమంత్రిని అయ్యా? వాళ్లను చూసి,చూసి విసిగి వేసారిపోయామన్నారు. దేశాన్ని ఈ పరిస్థితుల్లో చూడలేక, విశ్రాంతి తీసుకునే సమయంలో ఈ పోరు పెట్టుకున్నామని తెలిపారు. నీళ్ల యుద్ధాలు బంద్ కావాలి. ఎందుకంటే దేశంలో అదనపు జలాలు ఉన్నాయని, నేను భారతీయుడిని,దేశంలో ప్రతి ఎకరానికి నీళ్లు అందాలి. ఒకరికి ఒకరు సహకారం అందించుకోవాలని తెలిపారు.

మహారాష్ట్రలో సంప్రదింపులు చేసి మనం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించుకోలేదా? 40వేల టిఎంసీలు ఇస్తే దేశమంతా సుభిక్షితం అవుతుందని తెలిపారు. దేశంలో నీటి కోసం యుద్ధాలే ఉండవన్నారు. మరో 10వేల టిఎంసీలను తాగునీటికి,పరిశ్రమలకు ఇచ్చినా, మరో 25-30 టిఎంసీలు అదనంగా ఉంటాయని తెలిపారు.దీని కోసం ప్రపంచ బ్యాంక్ చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. విశ్వగురు అంతకన్నా అవసరం లేదని, దేశ గురువులు ఉంటే చాలునని తెలిపారు. దేశ ప్రజలు కూడా అదే కోరుకుంటున్నారని పేర్కొన్నారు. వాక్ శుద్ధి, చిత్తశుద్ధి,సంకల్ప శుద్ధి ఉంటే చాలునని, ప్రజల మేలు కాంక్షిస్తే భగవంతుడు కూడా ఆశీర్వదిస్తాడని తెలిపారు. ఈ దేశంలో ఇరిగేషన్ పాలసీ తీసి బంగాళాఖాతంలో పడేయాలి, భవిష్యత్‌లో బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, తామే చేసి చూపిస్తామని పేర్కొన్నారు. భారత దేశంలో ప్రతి ఇంటికీ తాగునీటిని అందిస్తామని తెలిపారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:12/02/23

DAY - SINGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 339261
2nd Prize Rs.7000/- 23340
3rd Prize Rs.3500/-
02134 02338 31225 34650 45021
53649 53951 56479 85152 95990
4th Prize Rs.200/-
0936 1014 3505 6163 7149 7434 8145
8641 9235 9628
5th Prize Rs.100/-
0417 0724 0738 3599 4129 5055 6358
6481 7391 9571
6th Prize Rs.50/-
0123 2221 3671 5387 7009 8089 9094
0162 2423 3997 5455 7027 8093 9120
0278 2439 4040 5559 7063 8127 9274
0561 2479 4041 5814 7102 8264 9280
0843 2512 4068 5896 7179 8271 9407
0902 2536 4077 6001 7201 8272 9484
0933 2547 4280 6085 7227 8273 9634
1036 2613 4441 6196 7585 8384 9689
1233 2717 4567 6433 7586 8415 9759
1303 2865 4705 6440 7788 8505 9975
1484 2896 4796 6458 7812 8614
1653 3012 5039 6469 7825 8682
2027 3327 5120 6580 7958 8791
2064 3610 5230 6815 8009 8932
2148 3612 5363 6871 8073 9062

DAY - KUIL SERIES Dr No:173
1st Prize Rs.100000/- 485293
2nd Prize Rs.7000/- 24679
3rd Prize Rs.3500/-
15098 16830 36795 43706 46318
52253 55432 58318 61583 76571
4th Prize Rs.200/-
0174 0574 3046 3132 3297 3433 4491
4820 6268 9315
5th Prize Rs.100/-
0377 1850 2647 3886 4477 6851 7201
8259 8820 9532
6th Prize Rs.50/-
0125 1922 4073 5299 6977 8272 9407
0253 2101 4201 5300 7203 8360 9600
0483 2172 4213 5448 7274 8384 9707
0489 2312 4350 5458 7276 8406 9710
0641 2533 4373 5491 7307 8448 9743
0923 2606 4450 5815 7484 8561 9849
1053 2620 4595 5860 7485 8602 9864
1081 2925 4606 5904 7756 8697 9881
1199 3044 4663 5996 7816 8749 9913
1312 3307 4731 6000 7895 8801 9927
1376 3336 4755 6086 7937 8890
1415 3352 4909 6122 8061 8905
1422 3512 5076 6330 8076 8974
1472 3799 5089 6479 8212 9344
1905 3976 5281 6698 8251 9362

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:12/02/23

DAY - ROSA SERIES Dr No:173
1st Prize Rs.100000/- 235385
2nd Prize Rs.7000/- 91058
3rd Prize Rs.3500/-
03828 09512 10633 35379 56089
56868 57062 61414 68641 89501
4th Prize Rs.200/-
1256 5188 5468 5633 6116 6469 7550
7680 7854 9253
5th Prize Rs.100/-
0724 1209 1827 1978 2364 4492 5956
7728 8843 9330
6th Prize Rs.50/-
0150 2105 4149 5699 7476 8190 9254
0174 2241 4239 5862 7494 8211 9299
0389 2309 4326 6130 7518 8287 9462
0480 2658 4483 6226 7578 8399 9491
0507 2793 4532 6378 7635 8511 9611
0722 2972 4551 6398 7637 8645 9630
0832 3355 4699 6416 7659 8714 9775
1085 3493 4705 6480 7666 8796 9880
1253 3523 4707 6687 7670 8882 9887
1449 3558 4754 6902 7804 8911 9971
1497 3599 4816 7018 7993 8965
1555 3818 4925 7086 7999 9060
1658 3864 5053 7127 8015 9087
1958 3923 5597 7200 8176 9134
2101 3995 5643 7292 8184 9166

DAY - DEAR SERIES Dr No:173
1st Prize Rs.100000/- 553727
2nd Prize Rs.7000/- 19835
3rd Prize Rs.3500/-
02835 37020 38639 39128 42667
45864 75329 85781 90939 93814
4th Prize Rs.200/-
0011 0768 1821 1870 4044 4167 5814
6408 6910 9797
5th Prize Rs.100/-
0084 0114 2420 4711 6503 7375 7716
8998 9333 9405
6th Prize Rs.50/-
0014 1264 2842 4204 6374 7384 8808
0088 1480 2890 4206 6462 7606 9146
0147 1496 2919 4286 6475 7769 9195
0211 1627 2927 4354 6511 7996 9296
0304 1867 3032 4756 6526 8009 9376
0570 1882 3058 4892 6580 8081 9428
0640 1973 3309 4914 6603 8190 9505
0682 1978 3404 4992 6627 8231 9547
0716 2013 3465 5053 6782 8298 9649
0845 2014 3703 5154 6861 8331 9690
0966 2046 3811 5269 6923 8400
1053 2203 3840 5390 6988 8438
1054 2516 3969 5690 7063 8499
1080 2660 4116 5765 7074 8670
1151 2706 4139 6153 7358 8733

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:12/02/23

DAY - THANGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 581239
2nd Prize Rs.7000/- 36622
3rd Prize Rs.3500/-
28889 37667 41387 45771 48054
49133 54829 57623 64339 88191
4th Prize Rs.200/-
1333 2703 3092 3758 4419 6380 6405
6664 7560 7679
5th Prize Rs.100/-
1817 2756 3207 4643 4657 4926 5385
7192 7438 9691
6th Prize Rs.50/-
0072 1449 2997 4689 5898 7735 9022
0124 1528 3006 4814 5927 7897 9105
0205 1661 3008 4894 6113 7917 9118
0308 1696 3071 4931 6207 7941 9219
0369 1750 3077 5194 6353 7980 9761
0371 1755 3189 5220 6356 8046 9875
0683 1801 3261 5274 6462 8085 9890
0745 1883 3362 5311 6510 8229 9922
0844 2001 3381 5354 6760 8237 9969
1001 2018 3748 5371 6874 8249 9987
1251 2375 3988 5505 6896 8265
1314 2517 4072 5509 7040 8308
1337 2547 4111 5659 7134 8465
1413 2743 4520 5666 7271 8699
1424 2811 4615 5813 7506 8816

DAY - VAIRAM SERIES Dr No:32
1st Prize Rs.50000/- 824176
2nd Prize Rs.7000/- 66294
3rd Prize Rs.3500/-
00099 14267 17721 31893 33086
33198 37707 45860 82438 99107
4th Prize Rs.200/-
2887 3718 4388 5198 5320 7679 8759
8856 9058 9833
5th Prize Rs.100/-
0732 2128 2373 3747 3797 3859 4151
5048 9482 9532
6th Prize Rs.50/-
0193 2184 3659 5519 6507 7736 9150
0231 2202 3828 5532 6531 8054 9199
0273 2288 3853 5568 6534 8172 9242
0407 2351 3877 5658 6600 8267 9279
0412 2402 4140 5834 6648 8376 9347
0694 2460 4236 5856 6659 8391 9647
0820 2466 4306 5924 6927 8618 9688
0874 2501 4498 5940 6960 8668 9859
1259 2573 4588 6058 7087 8673 9933
1284 2690 4591 6096 7137 8744 9938
1434 2753 4675 6106 7187 8785
1504 2831 4755 6281 7327 8794
1679 3131 4952 6474 7329 8796
1847 3381 5232 6482 7553 8857
2050 3383 5361 6491 7554 8997

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:12/02/23

DAY - NALLANERAM SERIES Dr No:173
1st Prize Rs.50000/- 935166
2nd Prize Rs.7000/- 50370
3rd Prize Rs.3500/-
03269 27116 34140 50800 58395
58449 79348 83546 91258 97676
4th Prize Rs.200/-
1250 1324 1524 2058 3666 3970 5167
6450 6542 9060
5th Prize Rs.100/-
0591 1210 2287 2377 2470 4290 7344
7818 8533 8556
6th Prize Rs.50/-
0218 1423 3096 4253 5969 7034 8398
0247 1549 3185 4354 6089 7105 8415
0251 1598 3223 4578 6189 7183 8622
0369 1703 3239 4674 6275 7243 8665
0407 1741 3264 4736 6505 7397 8684
0428 1761 3272 4851 6548 7701 8921
0506 1914 3378 4915 6624 7745 8954
0535 2341 3431 5065 6627 7913 9192
0555 2616 3562 5217 6644 7947 9567
0625 2637 3574 5338 6646 8004 9696
0723 2669 3688 5395 6663 8039
0926 2727 3799 5526 6698 8080
1112 2778 3923 5614 6710 8128
1164 2934 4044 5682 6914 8175
1414 3016 4232 5693 6983 8213

DAY - MANI SERIES Dr No:32
1st Prize Rs.50000/- 155765
2nd Prize Rs.7000/- 55276
3rd Prize Rs.3500/-
07519 09790 11192 20605 24664
27581 32037 56523 85725 92703
4th Prize Rs.200/-
0967 1292 3806 4395 4426 5299 6359
7047 7530 8575
5th Prize Rs.100/-
1959 3028 3205 3603 4614 5717 7037
7551 8085 9479
6th Prize Rs.50/-
0100 1480 2584 4010 5202 7042 8730
0202 1539 2596 4021 5534 7178 8770
0294 1556 2598 4097 5537 7185 8833
0339 1598 2668 4214 5565 7192 8879
0646 1649 2753 4343 5752 7304 8947
0708 1707 2781 4457 5944 7484 9206
0713 1897 3147 4502 5955 7505 9461
0740 2083 3164 4593 6141 7544 9721
0774 2228 3350 4694 6180 7558 9743
0791 2320 3374 4737 6341 7597 9757
0821 2400 3455 4776 6617 8001
1143 2432 3915 4853 6639 8251
1262 2492 3921 5064 6668 8320
1363 2536 3923 5139 6871 8704
1368 2542 3925 5165 7021 8712

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:12/02/23

DAY - KUMARAN SERIES Dr No:173
1st Prize Rs.50000/- 225527
2nd Prize Rs.7000/- 45783
3rd Prize Rs.3500/-
02456 05687 11076 44675 50300
62175 77983 86055 92872 97598
4th Prize Rs.200/-
0391 0498 1216 2213 2455 3600 3865
5757 7106 7726
5th Prize Rs.100/-
3351 3379 5808 5907 6161 6411 7111
8009 8542 9942
6th Prize Rs.50/-
0108 1523 3263 4462 6400 7297 8835
0268 1546 3313 4508 6417 7307 8877
0338 1806 3491 4596 6498 7349 9012
0531 1865 3525 4646 6543 7482 9015
0570 2116 3552 4748 6556 7624 9023
0623 2243 3682 4773 6695 7708 9471
0967 2280 3768 4857 6778 7792 9510
1006 2283 3777 4859 6856 7810 9583
1021 2465 3858 5031 6863 7996 9813
1156 2714 3875 5036 6867 8045 9906
1161 2784 3928 5290 6998 8126
1200 2789 4094 5306 7015 8223
1274 2849 4180 5513 7179 8260
1471 2954 4200 5661 7217 8301
1508 2965 4245 5679 7258 8332

DAY - VISHNU SERIES Dr No:173
1st Prize Rs.50000/- 838156
2nd Prize Rs.7000/- 72900
3rd Prize Rs.3500/-
09043 11386 12954 13841 32428
41727 50276 57270 59530 73922
4th Prize Rs.200/-
0612 2565 2735 2875 3879 7033 7093
7264 8059 9314
5th Prize Rs.100/-
0520 0692 2167 3976 5460 5504 7363
7920 8432 8769
6th Prize Rs.50/-
0267 0967 3027 4638 5595 7954 8979
0359 0971 3066 4751 5668 7986 9040
0369 1014 3099 4821 5884 7996 9652
0459 1153 3168 4930 5956 8044 9674
0476 1457 3440 4941 5966 8080 9736
0484 1491 3776 4965 6257 8105 9794
0506 1696 3949 5050 6371 8591 9838
0568 1722 4081 5174 6879 8691 9856
0581 2593 4124 5180 6927 8733 9860
0599 2620 4211 5227 7150 8740 9890
0654 2672 4216 5237 7396 8754
0662 2686 4217 5256 7715 8761
0716 2805 4218 5397 7745 8766
0770 2928 4313 5509 7820 8826
0873 2946 4489 5549 7891 8965

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:12/02/23

SWARNALAXMI SERIES Dr No:173
1st Prize Rs.50000/- 546776
2nd Prize Rs.7000/- 79138
3rd Prize Rs.3500/-
13747 24411 35341 46103 57536
68236 79973 81747 81987 92828
4th Prize Rs.200/-
0202 0247 2980 3036 3509 3681 5371
6723 7583 9687
5th Prize Rs.100/-
0400 2176 2415 3587 5032 5948 7245
8849 9271 9675
6th Prize Rs.50/-
0075 1479 2995 4145 5904 7568 9176
0089 1780 3017 4176 6100 7754 9276
0191 1861 3172 4195 6122 7761 9349
0397 1881 3178 4371 6454 7803 9350
0450 1882 3285 4395 6602 7821 9409
0457 1986 3295 4438 6972 8122 9471
0610 2034 3348 4499 7035 8227 9772
0620 2138 3368 4578 7038 8257 9881
0768 2152 3455 4975 7086 8283 9899
0791 2290 3502 5037 7097 8388 9948
0936 2320 3555 5176 7165 8606
0979 2367 3744 5210 7218 8716
1226 2661 4035 5287 7466 8816
1239 2674 4065 5679 7485 9014
1243 2911 4072 5759 7535 9044

DAY - LION SERIES Dr No:32
1st Prize Rs.50000/- 434940
2nd Prize Rs.7000/- 67923
3rd Prize Rs.3500/-
12536 12944 23824 34216 34837
45395 56676 78125 89136 91331
4th Prize Rs.200/-
1567 1626 2157 2527 2925 3529 4566
9301 9403 9798
5th Prize Rs.100/-
0130 0726 0840 2653 2953 4957 6241
7113 8463 9889
6th Prize Rs.50/-
0016 1496 3274 4408 5337 7639 8910
0023 1624 3407 4455 5569 7656 8985
0056 1723 3433 4465 5660 7665 9020
0194 1848 3567 4601 5700 7734 9152
0266 1876 3640 4661 5706 7769 9178
0374 1921 3719 4740 5962 7783 9240
0543 1945 3732 4753 6310 7877 9488
0583 2214 3798 4831 6323 7882 9501
0599 2329 3889 4874 6728 8051 9612
0638 2378 4008 4931 6770 8084 9922
0819 2627 4042 4959 7195 8204
0883 2722 4138 5030 7259 8255
1062 2799 4187 5189 7342 8367
1312 2909 4217 5273 7502 8571
1488 3248 4286 5291 7522 8652



ఆదివారం అసెంబ్లీలో ముఖ్యమంత్రి కెసిఆర్ పక్కన మేనల్లుడైన మంత్రి హరీష్



మండలిలో మంత్రి కెటిఆర్‌తో సోదరి ఎమ్మెల్సీ కవిత మాటామంతి

# కౌన్సిల్ డిప్యూటీ ఛైర్మన్‌గా బండ ప్రకాష్ ఏకగ్రీవం

≫ పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీఎం కేసీఆర్ మాట్లాడుతూ సాధారణ కుటుండంలో పుట్టి.. అంచలంచెలుగూ ఎదుగుతూ నేడు డిప్యూటీ ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఆనందంగా ఉందన్నారు. పీహెచ్‌డీ పూర్తి చేసి.. విద్యార్థి నాయకునిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి రాజ్యసభ సభ్యునిగా, శాసనమండలి సభ్యునిగా ఎన్నికై.. నేడు శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్‌గా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థి నాయకునిగా ఉంటూనే వరంగల్ మున్సిపాలిటీలో కౌన్సిలర్‌గా ఎన్నికై రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి ఎనలేని సేవచేశారని కొనియాడారు. భవిష్యత్‌లో ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్టు సీఎం కేసీఆర్ తెలిపారు. మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక ఉద్యమం సమయంలో ఎన్నోసందర్భాల్లో కలిసి నడిచామని గుర్తు చేసుకున్నారు. రాజ్యసభకు ఎన్నికై.. తరువాత ఎమ్మెల్సీగా ఎన్నిక.. ఇప్పుడు మండలి డిప్యూటీ ఛైర్మన్‌గా ఎన్నిక అయినందుకు అభినందనలు తెలిపారు. మండలిలో అధికార పక్షంతోపాటు.. ప్రతిపక్షానికి కూడా తగిన సమయం కేటాయిస్తూ సమావేశాలను కొనసాగించాలని ఆశిస్తున్నట్టు తెలిపారు. మంత్రులు, సహచర ఎమ్మెల్సీలు అభినందనలు తెలిపిన అనంతరం డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్ మాట్లాడుతూ తనను డిప్యూటీ ఛైర్మన్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తన శక్తి మేరకు అందరిని కలుపుకొని ముందుకుసాగుతానని తెలిపారు.

# సిఎం కెసిఆర్ నోట ఈటల మాట

≫ ప్రస్తావించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. సంక్షేమ హాస్టళ్లలో డైట్ చార్జీల పెంపు విషయంలో ఈటల రాజేందర్ సలహా తీసుకోవాలని ఆర్థిక,వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావుకు సిఎం కెసిఆర్ సూచించారు. ఈటల ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ అని పెట్టాం,ఈటల రాజేందర్ సభలో అనేక విషయాలను ప్రస్తావించారు. వాటిని స్వాగతిస్తాం, వాటిపై చర్చిస్తాం,అంటూ ఇలా పలుమార్లు ఈటల పేరును కెసిఆర్ ప్రస్తావించారు. కెసిఆర్ అసెంబ్లీలో తన పేరును పలుమార్లు ప్రస్తావించడంపై ఈటల స్పందించారు. అసెంబ్లీ ఆవరణలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అసెంబ్లీ వేదికగా నన్నుడ్యామేజ్ చేయాలని చూశారు. నన్నుడ్యామేజ్ చేసే వ్యూహంతోనే అలామాట్లాడారు. ఈటల అనే వ్యక్తి కెసిఆర్ మెతక మాటలకు పడిపోడని స్పష్టం చేశారు. పలకరించుకుంటే, పక్కన కూర్చుంటే పార్టీలు మారే వ్యక్తిని కాదని అన్నారు. ఒక అబద్ధాన్ని ఇటు చెప్పగలరు. అటూ చెప్పగల నాయకుడు కెసిఆర్. నన్నుచేసిన డ్యామేజ్ కడుక్కోవాలంటే ఎన్ని నెలలు పడుతుందో, ఈటల రాజేందర్ అసెంబ్లీకి రాకూడదని చేశారు. నామీద చేసిన దాడి, అవన్నీ మరిచిపోలేదు. నా సూచనలకు స్పందించినంత మాత్రా నేను పార్టీ మారను, ఎక్కడున్నా ఆ పార్టీకి విధేయుడిగానే ఉంటానని తెలిపారు. బడ్జెట్ సమావేశాలు ఇంత తక్కువరోజులు ఎప్పుడూ జరగలేదన్నారు. ప్రతిపక్షాలను అవమానపరిచేలా అధికార పార్టీ వ్యవహరించిందని తెలిపారు. మందబలం ఉందని మమ్మల్ని తిట్టే పని పెట్టుకున్నారని, అందరినీ సమానంగా చూసుకోవాల్సి ఉన్నా.. అదిజరగడంలేదని తెలిపారు. ఎస్ఐ,కానిస్టేబుల్ నియామకాల్లో చోటుచేసుకున్న లోపాలను సవరించాలని కోరినా పట్టించుకోలేదని, రాష్ట్రంలో ఉద్యోగులెవ్వరూ మానసికంగా సంతోషంగా లేరన్నారు. 12వ తేదీ వచ్చినా చాలా జిల్లాల్లో, జీతాలు రాలేదన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో బిజెపి గెలుపు ఖాయమని, నాకంటూ ఓ స్టేటస్ ఉందని, అందువల్లనే హుజరాబాద్ ప్రజలు బిఆర్ఎస్‌ను ఓడించారని తెలిపారు. నా సొంత అజెండా ఉండదని, ప్రజా సమస్యలు చర్చించేందుకే అసెంబ్లీకి వచ్చానని తెలిపారు. ప్రజా సమస్యలను చర్చించేందుకు ప్రభుత్వం పిలిస్తే వెళ్తా, డైట్ చార్జీల విషయంలో పిలిస్తే వెళతా అని ఈటల తెలిపారు. తాను బిఆర్ఎస్ పార్టీని వీడలేదని, వాళ్లే బయటకు పంపారని మరోసారి ఈటల గుర్తు చేసుకున్నారు. తన వాళ్లపై చేసిన దాడి,ఖర్చు,పెట్టిన ఇబ్బంది ప్రజలు మర్చిపోలేదని అన్నారు. పార్టీలు మారే కల్చర్ ఉన్న వ్యక్తి తను కాదని, మళ్లీ పిలిచినా బిఆర్ఎస్‌లోకి వెళ్లనని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి తన స్టైల్‌లో మాట్లాడారని... భట్టి,అక్బరుద్దీన్ ఓవైసి, జగ్గారెడ్డి పేర్లను కూడా అలానే పిలుస్తారని తెలిపారు. చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకే మోడీపై తిట్ల పురాణమని పేర్కొన్నారు. 2024 కెసిఆర్ తెలంగాణలో గెలవమనండీ దేశం తర్వాత, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బిజెపి సిద్ధంగా ఉందని, ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నిరవధిక వాయిదా

≫ మొదలయ్యాయి. 2నెల 6న ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆ తర్వాత గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై సభ చర్చించింది. అలాగే పలు బిల్లు,తీర్మానాలపై చర్చ సాగింది. సమావేశాలు చివరి రోజైన ఆదివారం ఆర్థిక మంత్రి హరీశ్‌రావు ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశపెట్టారు.

అలాగే ప్రశ్నోత్తరాల్లో భాగంగా బస్తీ దవాఖానాలు,గురుకులాలు,హరిత వనా లు, పునరుత్పాదక ఇంధన వనరులు, సమీ కృత వ్యవసాయ మార్కెట్లు,పంట రుణాల మాఫీ,అక్షరాస్యత తదితర అంశాలపై సమాధానాలు ఇచ్చారు. చివరగా ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ అనంతరం సిఎం కెసిఆర్ సమాధానం ఇచ్చారు. అనంతరం శాసనసభను నిరవధకంగా వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ పోచారం ప్రకటించారు.

# సమీకృత వ్యవసాయ మార్కెట్లు

≫ పేర్కొన్నారు. ఇలాంటి మార్కెట్లు అన్ని జిల్లాల్లోనూ నిర్మించాలని సూచించినట్లు వివరించారు. నారాయణపేట్ కూరగాయల మార్కెట్ మోండా మార్కెట్ కన్నా అద్భుతంగా నిర్మించారని ప్రశంసించారు. అదేవిధంగా రాష్ట్రంలో కల్తీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇప్పటికే కల్తీ, నకిలీ విత్తనాలు అమ్మే వారిపై పిడి యాక్టు పెడుతున్నామని చెప్పారు. కల్తీ విత్తనాలను నిరోధించడానికి ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని చర్యలు తెలంగాణలో తీసుకున్నామని తెలిపారు. కల్తీ విత్తనాలకు అడ్డుకట్ట వేసేందుకు పిడియాక్టు విషయమై కేంద్రాన్ని అనుమతిం చాలని కోరామని, దీనిపై స్పందిచ లేదని, పట్టుపట్టి దీన్ని సాధిం చామని వెల్లడించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్రంలో కల్తీ విత్తనాల విక్రయాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.

## అవినీతి మూలాలన్నీ నరేంద్ర మోడీ మెదడులోనే

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: దేశంలో జరిగే అవినీతి మూలాలు ప్రధాని నరేంద్ర మోడీ మెదడులోనే ఉన్నాయని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. అదానీ కంపెనీ షేర్లు కుప్పకూలిపోవడం వలన ఎల్ఐసీకి రూ. 40వేల కోట్లు, ఎస్‌బీఐకి రూ. 9వేల కోట్లు ఇతర బ్యాంకులకు వేలాది కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందన్నారు. నరేంద్ర మోడీ ఈ కుంభకోణాన్ని దేశంలో జరిగిన కుంభకోణమే కాదనే పరిస్థితిలో దాని ప్రస్థావనే తీసుకురాకుండా ప్రతిపక్షాల మీద ఎదురుదాడికి పూనుకోవడం అంటే.. దేశ ప్రజలపైన దాడి చేయడమే అవుతుందన్నారు. కుంభకోణం పైన జాయింట్ పార్లమెంటరీ కమిటీని వేయాలని డిమాండ్ చేశారు. దీనికి నిరసనంగా దేశ వ్యాప్తంగా అన్ని బ్యాంకుల ముందు ఎల్ఐసీ, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు కూనంనేని తెలిపారు. అదానీ వంటి అవినీతి పరులను నియంత్రణలోకి తీసుకొని ప్రభుత్వరంగ సంస్థలను కాపాడా లని డిమాండ్ చేశారు. సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా నేడు (సోమ వారం) ఎల్ఐసీ, ఎస్‌బీఐ, రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాల యాల ముందు ధర్నాలు చేపట్టనున్నట్టు కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు.

## స్వామి దయానంద మార్గం నేటికీ స్ఫూర్తిదాయకం

### 200వ జయంత్యుత్సవాలను ప్రారంభించిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: స్వామి దయానంద సరస్వతి చూపించిన మార్గం కోట్లాదిమందికి నేటికీ స్ఫూర్తిగా నిలుస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. స్వామి దయానంద 200వ జయంతి సందర్భంగా రెండేళ్లపాటు నిర్వహించే ఉత్సవాలను ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ..ప్రపంచాన్ని ఒకనాటికి అభివృద్ధి దిశగా తీసుకువెళ్లాల్సి ఉంటుందని స్వామి దయానంద సరస్వతి బలంగా నమ్మేవారని ప్రధాని అన్నారు. మహిళా సాధికారతకు దయానంద స్ఫూర్తినిచ్చారని ప్రధాని గుర్తు చేశారు. సామాజిక వివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా విస్తృత ప్రచారం సాగించారని ప్రధాని అన్నారు.

జ్ఞానం, ఆధ్యాత్మికతకు నిలువెత్తు నిదర్శనం దయానంద సరస్వతి, ఆయనకు మనమంతా శిరస్సు వంచి అభివాదం చేయాలని ప్రధాని అన్నారు. కేంద్ర సాంస్కృతికశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి, ఆ శాఖ సహాయమంత్రి రామ్‌మేఘ్వాల్, మీనాక్షిలేఖ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందు స్వామి దయానందకు సంబంధించిన వివరాల్ని ప్రధానమంత్రి కార్యాలయం(పిఎంఒ) ఓ ప్రకటనలో తెలియజేసింది. 1824, ఫిబ్రవరి 12న జన్మించిన దయానంద సరస్వతి సంఘ సంస్కర్తగా గుర్తింపు పొందారని, సామాజిక అసమానతలను పారద్రోలేందుకు 1875లో ఆర్య సమాజాన్ని స్థాపించారని పేర్కొంది.



### దైవ దూషణకు పాల్పడ్డాడంటూ

## మూకదాడి

### పాకిస్థాన్‌లో ఓ వ్యక్తి హత్య

లాహోర్, ఫిబ్రవరి 12: పాకిస్థాన్‌లోని పంజాబ్ రాష్ట్రంలో దారుణం జరిగింది. నంకానా సాహిబ్‌లో ఓ వ్యక్తి దైవ దూషణకు పాల్పడ్డారని ఆరోపించిన ముష్కర మూక ఆయనపై దాడి చేసి హత్యగావించింది. పోలీస్‌స్టేషన్ నుంచి బయటకు లాక్కొచ్చి బట్టలు చించి, తీవ్రంగా కొట్టి చంపారు. హత్యకు గురైన వ్యక్తి ఖురాన్‌ను అపవిత్రం చేశారని దుండగులు ఆరోపించారు. ఈ ఘటనపై స్థానిక పోలీస్ అధికారి మహమ్మద్ వకాస్ స్పందించారు. మహమ్మద్ వారిస్ అనే వ్యక్తి దైవ దూషణకు పాల్పడ్డారని ఆరోపిస్తూ కొందరు వ్యక్తులు ఆయనపై దాడి చేశారని తెలిపారు. ఆ తర్వాత ఆయణ్ని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లామని, దాంతో స్టేషన్‌లోకి చొరబడి ఆయణ్ని బయటకు లాక్కెళ్లారని తెలిపారు. వీధిలో ఈడ్చుకెళుతూ నగ్నంగా ఊరేగించారని, చివరికి ఆయన ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. పలువురు ఈ దారుణాన్ని చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. బాలలు సైతం ఆయనపై దాడికి పాల్పడినట్లు వీడియోలో కనిపిస్తోంది. స్థానికుల కథనం ప్రకారం వారిస్ తన మాజీ భార్య ఫోటోను ఖురాన్‌పై అతికించి భూత వైద్యం చేస్తుండటంతో ముష్కరులు ఆగ్రహంతో ఈ దాడికి పాల్పడ్డారు.



బడ్జెట్ సమావేశాల ముగింపు సందర్భంగా పబ్లిక్ గార్డెన్స్ ఇచ్చిన డిన్నర్‌లో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి హరీశ్‌రావు తదితరులు

## మాతృభాషను కచ్చితంగా నేర్చుకోవాలి..

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



విజయవాడ,ఫిబ్రవరి12, ప్రభాతవార్త ప్రతినిధి: మాతృభాషను ప్రతి ఒక్కరు కచ్చితంగా నేర్చుకోవా లని భారత పూర్వ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. మాతృభాషను ఎవరు విస్మరించకూడదని, అలాచేస్తే విపరిణామాలు చోటు చేసుకుంటాయన్నారు. పిల్లలకు తెలుగును తల్లిదండ్రులు తప్పని సరిగా నేర్పించామన్నారు. సామాజిక అవసరాలకు అనుగుణం ఇతర భాషల్లో అధ్యయనం మంచిదనేని,అయితే తల్లిభాషను వదిలిపెట్టడం మంచిది కాదన్నారు.విజయవాడలో మహాత్మాగాంధీ రోడ్డును ఎంజీరోడ్డుగా పిలవడం మన దౌర్భాగ్యమన్నారు. ఎంజీ రోడ్డును మహాత్మా గాంధీ రోడ్డుగానే పిలవాలని కోరుతున్నానన్నారు. ధర్మరక్షణ కోసం, మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం కోసం పూర్వీకులు ఆలయాలు నిర్మించా రన్నారు. సూర్యుడి వెలుతురును వినియోగించు కున్నన్నాళ్లు, మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. రాత్రి త్వరగా పడుకుని సూర్యోదయం వేళల్లో లేవాలని సూచించారు.

సెల్‌ఫోన్ అతిగా వినియోగిస్తే హెల్‌ఫోన్ అవుతుం దన్నారు. సెల్‌ఫోన్‌ను పరిమితంగా మాత్రమే వాడాలన్నారు.విజయవాడ యనమలకుదురులోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయాన్ని వెంకయ్య నాయుడు సందర్శించి,స్వామివారికి పూజలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. సనాతన సంప్రదాయక వ్యవస్థ మంచిజీవితానికి మార్గదర్శనం అన్నారు.నేటి సాయంత్రం ఆయన విజయవాడ పుస్తక మహోత్సవంలో గొల్లపూడి మారుతీరావు సాహిత్యవేదికపై సుప్రసిద్ధ కవి ముదిపర్తి కొండమాచార్యుల శతజయంతి సభ, మల్లంపల్లి సోమశేఖరశర్మ వ్యాససంకలనాల ఆవిష్కరణ సభలో పాల్గొన్నారు.

ఎమ్మెస్కో అధినేత విజయకుమార్ సభా నిర్వహణలో సాగిన ఈ సభకు ఐఎఎస్ అధికారి బుడితి రాజశేఖర్,కవి,సాహిత్యవేత్త వాడ్రేవు చిన వీరభద్రుడు, సుప్రసిద్ధ చరిత్రకారులు వకుళాభారణ రామకృష్ణ, ఎమ్మెస్కో సంపాదకులు డి.చంద్రశేఖర రెడ్డి ఆహ్వానితులుగా ఉన్నారు. విజయవాడలో 33వ పుస్తక ప్రదర్శనకు మంచి ఆదరణ లభి స్తోంది.

అయితే మహోత్సవానికి ఎంపిక చేసిన గ్రౌండ్ అధ్వాన్నంగా ఉండటంతో పుస్తక ప్రియులు ఇబ్బంది పడుతున్నారు.

## 16వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చినా అందిస్తాం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 12: ఎంత ఖర్చయినా సరే,రాష్ట్రంలో ఇకపై ఒక్క నిమిషం కూడా విద్యుత్ పోనీయమని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పేర్కొన్నారు. 16వేల మెగావాట్ల డిమాండ్ వచ్చినా సమస్య లేకుండా విద్యుత్ ఇస్తామని అసెంబ్లీలో ప్రకటించారు. దమ్మున్న ప్రధాని ఉంటే దేశంలో 24 గంటల విద్యుత్ ఎందుకు సాధ్యం కాదని ప్రశ్నించారు. రాష్ట్రం కోసం ఎంతో కష్టపడుతున్న ఉద్యోగులకు కూడా జీతాలు పెంచుతామని తెలిపారు. చిరు ఉద్యోగులకు కూడా రెగ్యులర్ వారి మాదిరి గానే జీతాలు పెంచు తామని పేర్కొ న్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలకు వేతనాలు అన్ని రాష్ట్రాల కంటే ఉద్యోగుల వేతనాలు కంటే ఎక్కువగానే ఉన్నాయని తెలిపారు. కొత్త సచివాలయం,ప్రగతి భవన్‌పై విపక్ష నేతల వ్యాఖ్యలకు సిఎం కెసిఆర్ కౌంటర్ ఇచ్చారు. కూలగొడితే చూస్తూ ఊరుకుంటామా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళ్లు రెక్కలు విరిచి పడేస్తారని మండిపడ్డారు. ఆ తమాషాలను ప్రజలే చూసుకుంటారని అన్నారు. ఈ మేరకు అసెంబ్లీలో కెసిఆర్ మాట్లాడుతూ బిజెపి ఎమ్మెల్యే ఈట రాజేందర్ సందు దొరికితే బద్నాం చేయాలనే ఆలోచనలో ఉన్నారని పేర్కొన్నారు. ఈటలకు అన్నీ తెలుసునని,ఇక్కడి నుంచి అక్కడికిపోతే అన్ని మర్చిపోతారా అని ప్రశ్నించారు.

అదానీ అంశంపై దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ నడుస్తుంటే... మోడీ ప్రసంగంలో అదానీ ప్రస్తావనే తీసుకురాలేదని మండిపడ్డారు. హిండెన్ బర్గ్ లేవనెత్తిన అంశంపై ప్రధాని వివరణ ఇవ్వాల్సిందేనని ఆ యన డిమాండ్ చేశా రు. అదానీ వ్యవహా రంపై ద ఎకానమిస్ట్ పత్రికలో కథనం వచ్చిందని పేర్కొన్న ఆయన అదానీ అంశంపై ఢిల్లీలో బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రశ్ని స్తున్నాయని తెలిపారు. 60,40 ఏళ్ల కిందటి నెహ్రూ,ఇందిరాగాంధీ పాలనను విమర్శిస్తున్న మోడీ... అదానీ విషయం చెప్పకుండా సంబంధం లేదని విషయాలు పార్లమెంట్‌లో ప్రసంగించారని కెసిఆర్ దుయ్యబట్టారు. మన్మోహన్‌సింగ్.., మోడీ కంటే ఎక్కువ మంచి పనులు చేశారని వివరించారు. మన్మోహన్,మోడీ పాలనపై పూజామెహ్రా ది లాస్ట్ డికేడ్' పుస్తకం రాశారని తెలిపారు. మన్మోహన్‌సింగ్ పాలనతో పోలిస్తే మోడీ హయాంలో దేశం ఘోరంగా దెబ్బతిన్నదని కెసిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కూల్చుతామంటే ప్రజలే కాళ్లు, రెక్కలు విరిచి పడేస్తారు**

**రేవంత్, సంజయ్ కామెంట్లపై సిఎం కెసిఆర్ సీరియస్**

## పాకిస్థాన్‌పై భారత మహిళల ఘనవిజయం

### ఏడు వికెట్ల తేడాతో పాక్ జట్టు ఓటమి

కేప్‌టౌన్, ఫిబ్రవరి 12: పాకిస్థాన్‌తో భారత్‌మహిళలు ఆడిన టి20 ప్రపంచకప్‌మ్యాచ్‌లో భారత వమిళలు ఏడు వికెట్ల తేడాతో



ఘనవిజయంసాధించారు. జెమీమా రోడ్రిగ్స్ 38 బంతుల్లో 53పరుగులుచేసి అర్థశతకం నమోదుచేసింది. రీచాఘోష్ కూడా 20 బంతుల్లో 31 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి మెరుపులు మెరిపించారు. మరో ఓవర్ మిగిలి ఉండగానే భారత్ మహిళా జట్టు లక్ష్యాన్ని ఛేదించింది. మహిళల టి20ల్లో భారత్‌కు ఇదే అత్యధిక లక్ష్యఛేదన కాగా ఓవరాల్‌గా ఇదే రెండో అత్యధిక లక్ష్యఛేదన కావడం గమనార్హం. 150 పరుగుల లక్ష్యంతోబరిలోకి దిగిన టీమిండియాకు యస్తికా భాటియా 17, షెఫాలీవర్మ33 పరుగులతో బోణీచేసారు. ఇద్దరూ 5.3 ఓవర్లలో తొలివికెట్‌కు 38 పరుగులుజోడించారు. బాగా ఆడుతున్న దశలో భాటియాను సాదియా ఇక్బాల్ పెవిలియన్ చేర్చింది. జెమీమాతో కలిసి రెండో వికెట్‌కు 27 పరుగులుజోడించిన షెఫాలీ సిక్స్ కొట్టేందుకు ప్రయత్నించగా బౌండరీలైన్‌వద్ద నష్రా సంధు అద్భుతక్యాచ్‌తో ఆమె ఔట్ అయింది. దీనితో భారత్ 65 పరుగులవద్ద రెండో వికెట్ నష్టపోయింది. జెమీమాతోకలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్(16) పాక్ కెప్టెన్ మరూఫ్ బౌలింగ్‌లో క్యాచౌట్‌గా వెనక్కిపోయింది. దీనితో భారత్ 93 పరుగులవద్ద మూడో వికెట్ నష్టపోయింది. చివరి మూడు ఓవర్లలో టీమిండియా విజయానికి 28 పరుగులు అవసరం కాగా 18వ ఓవర్‌లో రీచాఘోష్ హ్యాట్రిక్‌ఫోర్లు బాది 19వ ఓవర్‌లోజెమీమా మూడు ఫోర్లు బాదడంతో భారత్ విజయం సాధించింది. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లనష్టానికి 149 పరుగులుచేసింది. రెండో ఓవర్‌లోనే జావేరియా ఖాన్ వికెట్‌కోల్పోయిన పాక్ 12.1 ఓవర్లలో 68 పరుగులకే నాలుగు వికెట్లునష్టపోయింది. పాక్ ఆడుతున్న తీరుచూస్తే ఆజట్టు 130 పరుగులుచేయడమే గొప్ప అన్నట్లుగా కనిపించింది. కానీ కెప్టెన్ బిస్మా మరూఫ్ 55 బంతుల్లో 68పరుగులుచేసి మరో ఎండ్‌లో పాతుకుపోయింది. బిస్మా అర్థసెతకంతో సత్తా చాటితే ఆయేషా నసీమ్ 25 బంతుల్లో 43 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. ఇద్దరూ చివరి ఐదు ఓవర్లలో 58 పరుగులు రాబట్టారు. దీనితో పాకిస్థాన్ నాలుగు వికెట్లనష్టానికి 149 పరుగులుచేసింది. ప్రపంచకప్‌లో భారత్‌పై పాకిస్థాన్‌కు ఇదే అత్యధిక స్కోరు అని చెప్పవచ్చు. ఈమ్యాచ్‌లో భారత ఫీల్డర్లు బౌండరీలైన్‌వద్ద డైవ్‌చేస్తూ బౌండరీలను ఆపారు. కానీ చివరి రెండు ఓవర్లలో ఆయేషా ఇచ్చినక్యాచ్‌ను రెండుసార్లు జారవిడిచారు. చివరి ఓవర్‌లో క్యాచ్‌వదిలేయడంతో అదికాస్తా సిక్స్‌గా మారింది.

## సొంతింటి కల నెరవేరేనా?

### టిటిడి ఉద్యోగులకు స్థలం చూపారు..ప్లాటింగ్ మరిచారు!



తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి: దాదాపు మూడుదశాబ్దాల కాలంనుంచి ఎదురుచూస్తున్న సొంతింటి కల ఈ ఏడాది అయినా సాకారమవుతుందా!?అనే విస్మయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులు వ్యక్తం చేస్తున్నారు. సొంతింటి కోసం ఉద్యోగులు సుమారు 4వేలమందికి పైగా దాదాపు సుదీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్నారు. తమ వాటాగా నగదు రూపంలో డబ్బులు చెల్లించినా ఇప్పటికీ స్థలాలకు ప్లాటింగ్ చేయడం జరగలేదని పలువురు ఉద్యోగులు అంతర్మథనం చెందుతున్నారు. ఇంటిస్థలాల విషయం ఇప్పుడు ముందు నుయ్యివెనుక గొయ్యి చందంగా తయారైందని అంటున్నారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్నామని చెబుతున్న టిటిడి అధికారులు, పాలకమండలి ఇంటిస్థలాలపై ప్రత్యేక దృష్టి సారించాలనికోరుతున్నారు. ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో తిరుమల,తిరుపతి పరిసరాల్లోని పలు ఆలయాల్లో, అనుబంధ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగుల నివాసాల కోసం ప్రభుత్వం నిబంధనల మేరకు స్థలాలు చూపినా, మూడునెలలుగా ప్లాటింగ్ చేసి కేటాయించడం మరిచారనే టిటిడిలో గుప్పుమంటోంది.

టిటిడి ఉద్యోగులకు ఇళ్లస్థలాల కోసం తిరుపతి జిల్లా పరిధిలోని వడమాలపేట మండలం అరణ్యంపాదిరేడు గ్రామ శివార్లలోని సుమారు 300 ఎకరాలు భూమిని గత ఏడాదే టిటిడికి ప్రభుత్వం కేటాయించింది.దీనికి సంబంధించి సుమారు 62కోట్ల రూపాయలు నిధులను చెక్కురూపంలో టిటిడి పాలకమండలి ,టిటిడి పూర్వ ఇఒ (ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి) డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి చొరవతో ఉద్యోగసంఘాల నాయకులు తిరుపతి జిల్లాకలెక్టర్‌కు అంద జేశారు. అంతేగాక ఈ స్థలం పక్కనే మరో 140 ఎకరాల అదనపు స్థలం కూడా టిటిడికి కేటాయించేందుకు ప్రభుత్వం సుముఖత చూపింది. ఈ స్థలాలను కేటాయించడంలో ఎదురైన చిన్న ఇబ్బందులను పరిష్కరించడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచనలతో మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే, తుడ ఛైర్మన్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు.అయితే ఇప్పటివరకు ఉద్యోగుల ఇళ్లస్థలాలకు కేటాయించిన భూమిని అప్పగించక పోవడంతో, అవసరమైన పనులు కూడా ముందుకుసాగలేదు. ప్రభుత్వం నుంచి స్థలం పూర్తిగా టిటిడికి స్వాధీనం పరిచినా తరువాత అభివృద్ధి నత్తనడకన ఉందని చెబుతున్నారు.

ప్రస్తుతం టిటిడికి కేటాయించిన 300 ఎకరాల భూమిలో ఒక్కో ఉద్యోగికి 40 అంకణాలు కేటాయించినా 4,500 మంది వరకు ఉద్యోగులకు ప్లాటింగ్ గుర్తించే వీలుకలుగుతుంది. అయితే దాదాపు ఏడాది కావస్తున్నా తమ ఇళ్లస్థలాల కేటాయింపు విషయంపై ఆలస్యమవుతుండటంతో టిటిడి ఉద్యోగులు అంతర్మథనం చెందుతున్నారు. టిటిడిలో తిరుమల,తిరుపతితోబాటు స్థానికంగా పలు ఆలయాల్లో, విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు మూడు దశాబ్దాలుగా ఇళ్ళస్థలాల కోసం వేయికళ్ళతో ఎదురుచూస్తున్నారు.

తెలంగాణ ప్రభుత్వం
నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
కార్యనిర్వాహక ఇంజనీర్ వారి కార్యాలయం, ఇరిగేషన్ విభాగము నెం.1, సూర్యాపేట.
టెండరు నోటీసు నెం.1,2 & 3EE/2022-23, తేదీ: 13.02.2023. పనిపేరు: O&M సూర్యాపేట నియోజకవర్గం నందు యస్.ఆర్.యస్.పి.స్టేజ్-II యొక్క డి.బి.య.71 యొక్క 21R మైనర్ కాలువపైన UT Pipe రిపేరు మరియు బ్యాంకింగ్ (2) పనులకు మరియు నేలొండ నియోజకవర్గం నందు మూసీ కుడి కాలువపైన 25.150KM వద్ద క్రాస్ రెగ్యులేటర్‌ల రిపేరు (1) పనులకు బిడ్‌లను ఆహ్వానించడమైనది. (నోట్: టెండరు నోటీసు నెం. 1EE/2022-23 పనిని SC కి రిజర్వు చేయబడినది). అంచనా విలువ:మొత్తము: రూ.8.28 లక్షలు. టెండరు స్వీకరించు చివరి తేదీ మరియు సమయం: 20.02.2023 మ.3.00గం.ల వరకు. మిగతా వివరాలకు http://tender.telangana.gov.in వెబ్‌సైట్ నందు చూడగలరు.
DIPR.No.12421-PP/CL/Advt/1/2022-23 తేదీ: 10.02.2023 సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, ఇరిగేషన్ విభాగము నెం.1, సూర్యాపేట.

# జనతంత్ర లేదు.. ధనతంత్రమే!



ఆదివారం కర్నూలులో మీడియాతో మాట్లాడుతున్న కేంద్రమంత్రి దేవాన్స్ చౌహాన్

### ఎపి పరిస్థితులపై అసంతృప్తి వ్యక్తం చేసిన కేంద్రమంత్రి దేవాన్స్ చౌహాన్

**కేంద్ర బడ్జెట్‌లో రూ. 42 వేల కోట్లు ఇచ్చాం**

**రూ. 68 వేల కోట్లతో రోడ్ల నిర్మాణం**

కర్నూలు బ్యూరో, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లో ధనతంత్ర పాలన కొనసాగుతుందని ఎక్కడ కూడా జనతంత్ర అనేది కనిపించడం లేదని కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి దేవాన్స్ చౌహాన్ అన్నారు. కాబట్టి ఏపి ప్రజలు బిజెపికి మద్దతిస్తే జనతంత్రమైన పాలన అందించి చూపుతామ న్నారు. కేంద్రబడ్జెట్‌పై రాయలసీమ మేధావులతో ఏర్పాటు చేసిన సదస్సుకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మాజీ రాజ్యసభ సభ్యులు టిజీ వెంకటేష్ అధ్యక్షతన కర్నూలులో జరిగిన ఈ సదస్సునుద్దేశించి మంత్రి మాట్లాడారు. జనరంజక మైన బడ్జెట్‌ను ప్రధాని మోడీ నేతృత్వంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రతిపక్షాల వాదనలు అర్థరహితమని తెలిపారు. అలాగే ఏపి అభివృద్ధికి కేంద్రంఅందిస్తున్న సహకారంపై మాట్లా డారు. ఏపికి కేంద్రబడ్జెట్‌లో రూ.42 వేల కోట్లు కేటాయించామని గతంలో ఎప్పుడు ఈ స్థాయిలో బడ్జెట్ కేటాయించలేదన్నారు.

ఏపిలో స్పెషల్‌స్టేటస్ పేరు లేకపోయినా రూ.48 వేల కోట్ల అభివృద్ధి పనులు కొనసాగుతున్నా యన్నారు. అలాగే రూ.68 వేల కోట్లతో రోడ్ల నిర్మాణం కొనసాగుతోందని, ఎయిమ్స్ కోసం రూ.6వేల కోట్లు కేటాయించామని పేర్కొన్నారు. కర్నూలులో డిఆర్‌డిఓకి రూ.3వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని, ఏ అభివృద్ధి విషయమైనా రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించిన తరవాతనే కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని స్పష్టత ఇచ్చారు. నేడు ప్రపంచంలో చాలాదేశాలు దివాళా దిశగా నడుస్తు న్నాయని ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, శ్రీలంక వంటి దేశాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయా యన్నారు.

అయితే భారత్ మాత్రం ఆర్థిక మాంద్యంను ఎదుర్కొని నిలదొక్కుకుంటుంద న్నారు. అదేవిధంగా బిజెపి నేత,మాజీ రాజ్యసభ సభ్యుడు టిజీ వెంకటేష్ మాట్లాడుతూ కేంద్రం లక్షలాది ఇళ్లు కట్టించిందని ప్రభుత్వం వాటిని లబ్దిదారులకి ఇస్తే బిజెపి ప్రభుత్వం మరికొన్ని ఇళ్లు మంజూరు చేస్తుందన్నారు. వాటర్,రోడ్లు,రైల్వేలకు కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని కానీ రాష్ట్ర ప్రభుత్వం వాటిని జీతాలకు వాడుకుం టోందన్నారు. గత బడ్జెట్‌తో పోలిస్తే ఈ బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి దాదాపు రూ.70వేల కోట్ల నిధులు కేటాయించిందని తెలిపారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం వాటిని సద్వినియోగం చేసుకో కుండ స్పెషల్ స్టేటస్ ఇష్యూను తెరపైకి తీసుకొ స్తుందని విమర్శించారు. స్పెషల్ స్టేటస్‌కు బదులుగా ఇన్‌డైరెక్ట్‌గా కేంద్రం పలు అబివృద్ధి పనులకు భారీగా నిధులు ఇస్తోందని రాష్ట్ర ప్రభుత్వం వాడుకోవడం లేదని దీనివల్ల ఆ ఫండ్స్ వెనక్కి వెళుతున్నాయన్నారు. కొందరి నాయకుల వల్ల కర్నూలు శివారులోని రైల్వే రీ హ్యాబిటేషన్ పనులకు ఆటంకం కలిగిందని దీనివల్ల కాంట్రాక్టర్లు పనులు చేయలేకపోతున్నారని టీజీ తెలిపారు.

వార్త

పరుల దయ కోరటం అంటే తన స్వాతంత్య్రాన్ని అమ్ముకోవడమే.

-గాంధీజీ

# దాయాది ప్యాకేజికి ఆంక్షల ముళ్లు!

అటు ఉగ్రవాదం, ఇటు చొరబాట్లు, పొరుగు దేశాలపై దుమ్మెత్తిపోయడమే పనిగాపెట్టుకున్న పాకిస్థాన్ ఇపుడు అంతర్గత సంక్షోభంలో కూరుకునిపోయింది. ఒకపక్క చైనాను మచ్చిక చేసుకని గ్వదర్ ఓడరేవు ఆధునీకరణ పనులు అప్పచెప్పి వందలాదికోట్ల డాలర్ల ఆర్థికసాయం పొందుతున్నప్పటికీ వాటన్నింటినీ వడ్డీతోసహా తనచైనామిత్రుడు ముక్కుపిండి వసూలుచేస్తున్నాడు. దీనితో ఇపుడు గల్ఫ్ దేశాల కూటమినుంచి కూడా కొంత ఆర్థికసాయం అందుతుందని ఆశించిన దాయాదికి ఇపుడు ఆర్థికవనరులు అడుగంటిపోయి అంతర్గత ఆర్థికసంక్షోభంలో కూరుకునిపోయింది. గడచిన రెండేళ్లుగా ఐఎంఎఫ్‌వద్ద ప్రతిపాదించిన బెయిలౌట్ ప్యాకేజి ఇప్పటికీ ఒక కొలిక్కిరాలేదు. రానురాను, రోజురోజుకూ పాకిస్థాన్ పరిస్థితులు క్షీణిస్తుండటంతో ఐఎంఎఫ్ బెయిలౌట్ ప్యాకేజి విడుదలకు పలు షరతులు విధించింది. ఇప్పటికీ సిబ్బందిస్థాయిలోనే చర్చలుకొనసాగుతున్నాయి. అత్యున్నతస్థాయి భేటీ ఎప్పుడు జరిగేను? ఎప్పటికీ ఈ ఒప్పందం కొలిక్కివస్తుందన్నది పాకిస్థాన్ ప్రధానమంత్రి షరీఫ్‌కుసైతం అంతుబట్టని అంశంగా ఉంది. మరోపక్క తమకు మిత్రులుగా ఉన్న దేశాలు కూడా మొండిచెయ్యిచూపిస్తున్నాయి. ఉదారంగా ఆదుకునే సౌదీ నుంచి కూడా అంతంత మాత్రంగానే నిధులు సాయం అందాయి. దీనితో ఇపుడు ఐఎంఎఫ్ బెయిలౌట్ ప్యాకేజి ఒక్కటే పాకిస్థాన్‌కు దిక్కయింది. ఒకవేళ ఐఎంఎఫ్ ప్యాకేజి అందినా పాక్‌లో ఆర్థిక సంస్కరణలు అమలు అనేది అనివార్యం అవుతున్నది. ఇంతకీ ఐఎంఎఫ్‌నుంచి పాకిస్థాన్‌కు అందేసాయం 700 కోట్ల డాలర్లు. ఇందుకోసం ఆర్థిక, విధివిధానాల ఒడంబడికలు పూర్తయ్యాయి. అన్ని షరతులను విధిలేక ఒప్పుకున్న పాకిస్థాన్‌కు మొదటి విడతగా 1.7బిలియన్ డాలర్లు అందుతుందన్న నమ్మకం ఎక్కడా కలగడంలేదు. పాక్ అందచేసిన నివేదికలు, క్షేత్రస్థాయి పరిశీలనకు ప్రపంచ బ్యాంకు ప్రతినిధిబృందం నాథన్ పోర్టర్ నేతృత్వంలో గతనెలలోనే పర్యటించి తన నివేదికను అందించింది. ఎగుమతులు లేవు. దిగుమతులు చేసుకుందామన్నా చెల్లింపులకు విదేశీకరెన్సీ నిధులులేవు. ఇప్పటికే పాకిస్థాన్‌లో విద్యుత్‌సమస్యలు, వంటగ్యాస్ లభించని పరిస్థితి. నిత్యావసరాలు కొండెక్కి కూర్చున్నాయి. ఒకవిధంగా చెప్పాలంటే ఒకప్పుడు శ్రీలంకలో నెలకొన్న పరిస్థితులు ఇపుడు పాకిస్థాన్‌లో అలుముకుని ఉన్నాయి. అందుకేనేమో పాక్ యువతలో ఎక్కువశాతం ఇపుడు విప్లవ భావాలకు ఆకర్షితులవుతున్నారనిపిస్తోంది. ఈపరిస్థితులు ఇలా ఉంటే స్మగ్లింగ్, మత్తుపదార్థాల రవాణా, అఫ్ఘాన్‌సరిహద్దుల నుంచి గంజాయిని దిగుమతులు చేసుకోవడం లేదా సాగుచేసి అక్కడినుంచి డ్రోన్లసాయంతో భారత్ సరిహద్దుల్లో స్మగ్లర్లకు జారవిడవడం వంటి పనులుచేస్తున్న పాకిస్థాన్ పాలకులకు వీటిని అరికట్టడం మాట ఎలా ఉన్నా ముందున్న ప్రధాన సమస్య ఆర్థిక పతనం నుంచి గట్టెక్కడం. ఈపరిస్థితులపైనే ఇపుడు పాక్‌ప్రధాని షెహబాజ్‌షరీఫ్ తలమునకలవుతున్నారు. ఆర్థికపరిస్థితి ఎలా ఉందంటే ఆదేశంలో మూడు బిలియన్ డాలర్ల దిగువకు విదేశీ కరెన్సీ నిల్వలుపడిపోయాయి. మొదటి విడతగా అందాల్సిన 1.2 బిలియన్ డాలర్ల బెయిలౌట్ ప్యాకేజి ఇప్పటికీ రాలేదు. సరికదా వస్తుందన్న ఆశలు ఆశలుగానే ఉండిపోతున్నాయి. వీటన్నింటినీ అధిగమించాలంటేపాక్‌లో ఇపుడు ఐఎంఎఫ్ సూచించిన సంస్కరణలు రావాలి. వాటిలోప్రధానంగా 170 బిలియన్ రూపాయలు అంటే సుమారు 17వేల కోట్ల రూపాయల పన్నులు వసూళ్లు చేయాలి. ఇప్పటికేఉన్న పన్నులకుతోడు అదనంగా వీటిని విధిస్తారు. సామాన్యమానవునికి ఇబ్బందులు లేకుండా ఈ పన్నువసూళ్లు ఉంటాయని పాక్ ఆర్థికమంత్రి ఇషాక్ ధర్ చెపుతున్నా ఖచ్చితంగా సామాన్యులకు ధరాఘాతం తప్పదని చెప్పకతప్పదు. ఇక విద్యుత్ ఛార్జిలను పెంచాలి. దేశంలో విద్యుత్‌ఉత్పత్తికి రెండునుంచి మూడులక్షలకోట్లు వ్యయం అవుతుంటే రాబడులు 1.8లక్షలకోట్లు మాత్రమే ఉన్నాయి. దీనివల్లనే ఆర్థికలోటుపెరగడం, తద్వారా రుణ భారం కూడాపెరుగుతోంది. ఇక విధిలేనిపరిస్థితుల్లోట్యారిఫ్‌ను కూడా పెంచాల్సి ఉంటుంది. ఇక విదేశీ కరెన్సీ ఖజానాకోసం మిత్రదేశాలను అభ్యర్థించామని, ఖచ్చితంగా చేయూతనిస్తాయన్న ధీమాతో ఉంది. ఏది ఎలా ఉన్నా ప్రస్తుతం దేశంలో ఉన్న విదేశీ కరెన్సీ నిల్వలు 2.916 బిలియన్ డాలర్లరానున్న పక్షంరోజుల దిగుమతులకు సరిపోతాయి. మూడేళ్లక్రితం ఐఎంఎఫ్‌తో ఆరుబిలియన్ డాలర్ల బెయిలౌట్‌ప్యాకేజికి ఒప్పందంచేసుకోగా అదికాస్తా ఇపుడు ఏడు బిలియన్ డాలర్లకుపెరిగింది. ఇపుడు పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి మొత్తం ఐఎంఎఫ్ బెయిలౌట్ ప్యాకేజి లేదంటే సంస్కరణల మాటున పన్నులపెంపుపైనే ఆధారపడి ఉన్నది. విద్యుత్ ట్యారిఫ్‌లు పెంచడం, కస్టమ్స్ సుంకాలు, అమ్మకపు పన్ను, ఇంటిపన్ను, ఇలా అందుబాటులో ఉన్న అన్ని పన్నులను పెంచక తప్పేపరిస్థితులు లేవు. ప్రజల్లో ప్రభుత్వంపట్ల వ్యతిరేకత ఎదురుకాకుండా జాగ్రత్తలుపడుతున్నా అలుముకున్న పరిస్థితులు ప్రజలు తెలుసుకోలేని అజ్ఞానులేమీ కాదు. ఓపక్క ఉగ్రవాదంపై అటు ఐక్యరాజ్య సమితి నుంచి అగ్రరాజ్యాలవరకూ పాకిస్థాన్‌ను ఏకాకిని చేసే పనిలోపడ్డాయి. గల్ఫ్‌దేశాలకూటమి తనకు చేతనైనంతగా ఆదుకుంటూవస్తోంది. స్వదేశంలో వస్తున్న పన్ను రాబడులు పాలకుల వ్యయాలకే సరిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో మిత్రదేశాల చేయూతతోపాటు ఐఎంఎఫ్‌వంటి అంతర్జాతీయ సంస్థలనుంచి అందే భూరి ఆర్థిక సాయం ఒక్కటే పాక్‌కు కొండంత బలాన్ని ఇస్తుంది. ఈలోపు పన్నులపెంపుద్వారా మొత్తం 170 బిలియన్ రూపాయల వసూళ్లను లక్ష్యంగా పెట్టుకుంటున్న షరీఫ్ ప్రభుత్వం పన్నులపెంపుతో ప్రజావ్యతిరేకతను మూటగట్టుకుంటే మరోసారి ఎన్నికలకు వెళ్లక తప్పదన్నది నిర్వివాదాంశం.

యుద్ధకాలంలోనైనా, శాంతి సమయంలోనైనా ప్రభుత్వ ఆశయం ఒక్కటే కావాలి.



విలియం హెన్రీ హ్యారిసన్

శాస్త్రంలో అపార పరిజ్ఞానంగల మేధావి కఠిన పదాలను అతి తక్కువగా ప్రయోగిస్తాడు. అల్పజ్ఞాని మాత్రం అలాంటి పదాలపై ఎక్కువ మక్కువ చూపుతాడు.



హెర్మన్ మెల్విల్

## ప్రజావాక్కు



### రాజకీయాలలో సంయమనం అవసరం

రాజకీయాలలో సంయమనం, మాట నిలకడతనం వంటి లక్షణాలు ఉండటం ఎంతోఅవసరం. అయితే ఈ మధ్య రాజకీయ నాయకుల భాష చూస్తుంటే ఎంతో ఆందోళన కలుగుతోంది. ఉన్నతపదవులలో ఉన్నవారు, విస్తారమైన రాజకీయ అనుభవం ఉన్నవారు కూడా ఆవేశంతో రగిలిపోతూ ప్రత్యర్థులపై ప్రచురణార్హం కాని భాష వినియోగిస్తూండడం, అవి వైరల్ అయ్యి ప్రపంచ దేశాలలో ఉన్న మన తెలుగువారు చదవడం కూడా జరుగుతోంది. తిత్తి తీస్తా, నాలుక కోస్తా, చంపుతా, చెప్పుతో కొడతా, కుక్కలు, నక్కలు, తోడేళ్లు వంటిఅసభ్యకర పదజాలంతో పరస్పర విమర్శలు చేసుకుంటుండడం బాధాకరం. విమర్శలు నిర్మాణాత్మకంగా, మంచి పదజాలంతో, వ్యంగ్యంగా ఉంటే ఎవరికి ఏం బాధ కలగదు. తామువాడుతున్న పదజాలం యావత్ ప్రపంచంవింటోందన్న విషయం మననేతలకు ఎరుక కావాలి. అంతేగాని ఎంతఅసభ్య పదజాలం ప్రయోగిస్తేఅంతగా ప్రజలు మనల్ని ఇష్టపడతారనుకోవడం ఉట్టి భ్రమ. మీడియా కూడా ఇలాంటిపదజాలాన్ని ప్రింటులోగాని, టెలికాస్ట్‌లోగాని రాకుండా ఉండేలా స్వీయ నియంత్రణ విధించుకోవడం మంచిది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### బిజెపి పేదల పార్టీ కాదు

బిజెపిలో కోట్ల రూపాయలు అంతకన్న ఎక్కువ కరెన్సీ నోటు ఉన్నవారే అధికంగా ఉన్నారు. ఆనోట్లను తీసుకుని ఎన్నికలలో పోటీ చేసేందుకు వారికి అవకాశం కల్పిస్తున్నారు. పేదవారికి మాత్రం అవకాశం ఇవ్వడం లేదు. రాజకీయాల్లో సరే కనీస జీవనాన్ని గడిపే అవకాశం అయినా ఇవ్వటం లేదు. అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్ల నుంచి పేదవారి పట్ల వివక్ష చూపుతూనేఉంది. బడ్జెట్‌లోను వారికి మొండిచేయి. భిన్నమైన పార్టీ బిజెపి అధికారంలోకి వస్తే తమకంతా మంచి జరుగుతుం దని తమ దరిద్రంపోతుందని ఆశించిన పేదలు, మధ్యతరగతి వారికి నిరాశ మిగిలింది.

-మిథునం, హైదరాబాద్

### మధ్యాహ్నభోజనంలో నాణ్యతాలోపం

మధ్యాహ్నభోజనం తిన్నపాఠశాల విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారు. నిర్వాహకులకు బిల్లులు చెల్లించకపోవడంతో వారు నాసిరకం పదార్థాలతో మమ అనిపిస్తున్నారు. వండి వడ్డించే వారికి వేతనాలు కూడా సరిగా ఇవ్వడం లేదు. నాడు- నేడు విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు అంటూ పత్రికల్లో భారీ ప్రకటనలు గుప్పిస్తున్న పాలకులు వాస్తవ పరిస్థితిని గుర్తించి మధ్యాహ్నభోజనం కాస్తనాణ్యతగా ఉండేలా చూడాలి.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### బస్సుల్లో స్త్రీలకు సీట్లు పెంచాలి

హైదరాబాద్ నగరంలో ప్రతివెయ్యిమంది పురుషులకు తొమ్మిది వందల యాభైఐదు మందిమహిళలు ఉన్నారు. అంటే దాదాపు అంతే నిష్పత్తిలోఉన్నారు. స్త్రీలుకూడా మగవాళ్లతో సమానంగా విద్యలో, ఉద్యోగాల్లో పోటీపడుతున్నారు. వారు ప్రతి రోజు ఉద్యోగాలకు, కళాశాలలకు వెళ్లాలంటే సామాన్య ధరలతో అందుబాటులో ఉన్న రవాణాసౌకర్యం బస్ మాత్రమే. రోడ్డు రవాణా సంస్థ బస్సులలో మహిళలకు అతి తక్కువగా సీట్లు ఉండటం వలనచిన్నారిఆడపిల్లలు, బాలింతలు, ఉద్యోగినీలు చాలా దూరం అతికష్టంగా ప్రయాణిస్తున్నారు. కాలేజీ చదివేయువతీ, యువకులు స్మార్ట్‌ఫోన్ చూస్తూ సాటి మహిళలకు కూర్చోడానికి సీట్ ఇవ్వడంలేదు. యువస్త్రీ శిఖామణులు ముందుగావచ్చి స్నేహితురాళ్లతో ముచ్చటిస్తూ నిలబడి ఉన్న తోటి వృద్ధ స్త్రీలకు సీట్ ఇవ్వడం లేదు. చట్టసభల్లో, ఉద్యోగాల్లో స్త్రీలకు రిజర్వేషన్లకు అవకాశం కలిగిస్తున్నారు. కానీ రోజువారి బస్ ప్రయాణంలో వయస్సు మీరిన స్త్రీలు చాలా కష్టాలు ఎదుర్కొంటున్నారు.

-ఆళవందార వేణుమాధవ్, హైదరాబాద్

### స్వార్థ రాజకీయాలు విడనాడాలి

మనభారతదేశంలో స్వాతంత్య్రం రాకముందు ఎంతో మంది భారతీయులు నిస్వార్థంగా స్వాతంత్య్రపోరాటం చేసి అమరులయ్యారు. వారు బ్రిటిష్ కొలువులో ఉద్యోగాలు చేసి ఉండి ఉంటే లక్షలు సంపాదించే వారేమోకాని వారు అలా చేయలేదు. కాని నేడు మనదేశంలో రాజకీయ నాయకులు పదవులు అడ్డం పెట్టుకొని పందికొక్కుల్లా రాబందుల్లా ప్రజల సొమ్ము తింటున్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే ఆయన పొందుపరిచిన రాజ్యాంగ సూత్రాలు తుంగలో తొక్కి స్వార్థపూరితంగా కోట్లు సంపాదిస్తున్నారు. ఇదే ఇలాగేపోతే ప్రజాస్వామ్యం అంతరించిపోయే అవకాశం ఉంది. కావునా రాజకీయ నాయకులు, పార్టీలు తమ పద్ధతులు మార్చుకోవాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

### జోనల్ కార్యాలయాల ఏర్పాటు ఎప్పుడు?

రాష్ట్రంలోని కోస్తాప్రాంతం ప్రజల సౌలభ్యం కొరకు విజయవాడ, విశాఖపట్నంలో లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర లోకాయుక్త రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరి సంవత్సరం కాలం గడిచిపోయింది. అయినా ప్రభుత్వం వైపు నుంచి ఎటువంటిస్పందన లేదు. పాలన వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యం అంటున్న పాలకులు లోకాయుక్త జోనల్ కార్యాలయాలను ఎందుకు విజయవాడ, విశాఖలో ఏర్పాటు చేయలేకపోయారో ప్రజలకు చెప్పాలి.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉప ప్రణాళికల అమలులో ఉదాసీనత!

ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక చట్టం అమలుకు ఇప్పటికైనా పటిష్ట ఏర్పాటు జరగాలి. దళిత ఆదివాసీల ప్రాధాన్యాలను పరిగణనలోకి తీసుకొని పథకాలు సంఘాలను భాగస్వాములను చేయడం తప్పనిసరి. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. తెలుగు రాష్ట్రాల్లో ఉన్నత విద్యకు నోచుకొని ఎస్సీల్లో 22శాతం, ఎస్టీలలో 33శాతం విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రణాళిక రచించి అమలు చేయాలి. మానవాభివృద్ధి సూచికలో అత్యంత ప్రధానమైన విద్యతో పాటు వైద్యాన్ని చేర్చాలి. తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీల జనాభా నిష్పత్తి మేరకు నిధులు ఖర్చు చేయడం ప్రభుత్వాల బాధ్యత. పాలకులు దానికి కట్టుబడి ఉన్నప్పుడే దళిత, గిరిజన సాధికారత సాకారమవుతుంది. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం వారి జనాభాను గణనలోకి తీసుకుని ప్రత్యేక పథకాలను రూపొందించాలి.



గుమ్మడి లక్ష్మీనారాయణ

షెడ్యూల్డు కులాలు, తెగల అభ్యున్నతి, సామాజిక భద్రతకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక, షెడ్యూల్డ్ తెగల ఉప ప్రణాళిక (ఆర్థిక వనరుల ప్రణాళికా రచన, కేటాయింపు, వినియోగం) చట్టం-2013 తెచ్చారు. ఈ చట్టం ప్రకారం అన్ని శాఖలకు ప్రభుత్వ కేటాయింపుల్లో 16.4 శాతం నిధులను ఎస్సీలకు, 6.6శాతం నిధులు ఎస్టీలకు జనాభా ప్రకారం ఖర్చు చేయాలి. ఉమ్మడి రాష్ట్ర విభజన తరువాత కేటాయింపులు మారాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీలకు 16.4, ఎస్టీలకు 5.3 శాతం, తెలంగాణలో ఎస్సీలకు 15.45, ఎస్టీలకు 9.3 శాతం చొప్పున అభివృద్ధి వ్యయాన్ని బడ్జెట్‌లో కేటాయించాల్సి ఉంది. చట్టం అమలులోకి వచ్చి 2023 జనవరి 24 నాటికే పదేళ్లు గడిచింది. దాని అమలుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వాలు నేటికీ ఎస్సీ, ఎస్టీలకు చేసింది అంతంత మాత్రమే. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక చట్టం ద్వారా బడ్జెట్ కేటాయింపుల్లో 2011 జనాభా లెక్కలను కాకుండా 2001 లెక్కలనే పరిగణనలోకి తీసుకున్నారు. అంటే పదేళ్లలో పెరిగిన జనాభాను విస్మరించారు. చట్టం అమలుకు పదేళ్ల కాల పరిమితి విధించారు. చట్టం అమలు అనేది నిరంతర ప్రక్రియగా ఉండాలి తప్ప, కాలపరిమితితో సాధించేది ఏమీ ఉండదని ఇవి తేటతెల్లం చేస్తున్నాయి. సాధారణ పథకాల ఖర్చును సైతం ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికలో చూపించే అవకాశం కల్పించడం ఈ చట్టంలోని మరో లొసుగు. ఉపాధి హామీ పథకంలో పనిచేసే ఎస్సీ, ఎస్టీల మళ్లింపు వల్ల తీరని నష్టం జరుగుతోంది. వారికి ఇచ్చే వేతనం, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల ప్రజలకు ఇచ్చే పింఛన్, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న 'నవ రత్నాల'ను ఉపప్రణాళిక బడ్జెట్ ఖర్చుగానే చూపుతున్నారు. ఇది ఆ వర్గాలకు అన్యాయం చేయడమే. ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికలకు కేటాయించిన బడ్జెట్లో మిగిలిన మొత్తం మురిగిపోయేలా చట్టం చేశారు. మిగులు బడ్జెట్‌ను వచ్చే యేడాది కేటాయింపులకు కలపాలన్న సూచనలను గాలికి వదిలేశారు. 2017-22 మధ్య అయిదేళ్లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అభివృద్ధి వ్యయ బడ్జెట్ రూ.5,89,309 కోట్లు. అందులో 16.4 శాతం (రూ.96,647 కోట్లు) ఎస్సీలకు వెచ్చించాలి. కానీ రూ.69,213 కోట్లు మాత్రమే కేటాయించారు. ప్రత్యేకంగా ఎస్సీలకు ఉద్దేశించిన (లక్షిత)పథకాలకు రూ. 27,394 కోట్ల వ్యయం చేశారు. ఎస్టీలకు 5.3 శాతం (రూ.31,233 కోట్లు) వెచ్చించాల్సి ఉండగా రూ. 24,003 కోట్లు కేటాయించారు. రూ. 7,284 కోట్లు మాత్రమే లక్షిత తెలంగాణలో వెచ్చించారు. అయిదేళ్లకు అభివృద్ధి రూ. 4,97,719 కోట్లు. అందులో 145.45 శాతం(రూ.58,000కోట్లు) ఎస్సీలకు కేటాయించాలి. రూ. 81,070 కోట్లు కేటాయించిన లక్షిత పథకాలకు రూ.31,825 కోట్లు ఖర్చు చేశారు. ఎస్టీలకు 9.3 శాతం (48,288కోట్లు) బదులు రూ.79 కోట్లు కేటాయించారు. లక్షిత పథకాలకు రూ.18,915 కోట్లు వ్యయం చేశారు.




నిరుపేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు మండలాన్ని ప్రామాణికంగా తీసుకొని అక్కడ ఉన్న బెస్ట్‌కార్పొరేట్ స్కూల్‌ను గుర్తించి ఎస్సీ, ఎస్టీ విద్యార్థులనూ స్కూల్లో చదివించేందుకు అయ్యే ఖర్చును సబ్‌ప్లాన్ నిధుల ద్వారా మంజూరు చేసేందుకు ఉద్దేశించిన పథకం 'బెస్ట్ అవైలబుల్ స్కీం' ద్వారా చాలామంది లబ్ధిపొందారు. ఇతరదేశాల్లో డిగ్రీ అనంతర విద్యను చదువుకునేందుకు విద్యోన్నతి పథకం ద్వారా ఆ ప్రభుత్వం చేయూత నిచ్చింది. మెరిట్ అప్‌గ్రేడేషన్, స్కిల్ అప్‌గ్రేడేషన్, బుక్‌బ్యాంక్ వంటి పథకాల ద్వారా పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు ప్రోత్సాహకాలు అలాగే కేంద్ర నిధులద్వారా స్వయం ఉపాధిపథకాలు గతంలో అమలుజరిగాయి. ఎస్సీ, ఎస్టీలు ఇతర వర్గాలతో సమాన స్థాయికి వచ్చేందుకు ఇటువంటి పథకాలు దోహదపడతాయి. ఎస్సీ సబ్‌ప్లాన్ గత వార్షిక బడ్జెట్‌లో ఎస్సీకార్పొరేషన్‌కు దాదాపు 2000 కోట్లుకేటాయింపులు చూపించగా, వాటిని నవరత్న పథకాలకు మళ్లించడం విచిత్రం. ఇదే తరహాలో ఉంటే అభివృద్ధి వేగవంతం ఎలా అవుతుంది? ప్రతి ప్రభుత్వానికి వారి ప్రాధాన్యతలు వారికి ఉంటాయి. వైఎస్సార్ పార్టీ నవరత్నాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంలో ఏ విధమైన వ్యతిరేకత లేదు. కానీ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ విషయంలో అలక్ష్యం వహిస్తూ, వారి నిధులను వారికేఖర్చు చేయాలనే ప్రాథమిక సూత్రాన్ని విస్మరిస్తున్నది. మొక్కుబడిగా బడ్జెట్ కేటాయింపులు చేసి సాధారణ పథకాల్లో ఎస్సీ, ఎస్టీల శాతాన్ని లెక్కగట్టి వారికి నిధులను కేటాయిస్తున్నట్లు చూపించడం ద్వారా సబ్‌ప్లాన్ అమలు తీరును అవహేళన చేస్తున్నారు. గతంలో సబ్‌ప్లాన్ నిధులను హైదరాబాద్ సుందరీకరణకు కూడా వాడారు. ఇరు రాష్ట్రాలలో ఎస్సీ, ఎస్టీ స్టేట్ కౌన్సిల్ సమావేశాలు జరగడం లేదు. నోడల్ ఏజెన్సీల సమావేశాలు జరిగిన సందర్భాలు చాలా తక్కువ. ఇక ఉన్నతస్థాయి వర్కింగ్ గ్రూప్ సమావేశం ఊసే ఎత్తడం లేదు. జిల్లా మానిటరింగ్ కమిటీల ఏర్పాటుకాని, సమీక్షలు కానీనివేదికలు భూతద్దంలో వెతికినా కనిపించవు. ఇది ప్రభుత్వ బాధ్యతారాహిత్యమే. చట్టాన్ని సక్రమంగా అమలు చేసే ఉద్దేశంగాని, ఎస్సీ, ఎస్టీల నిధులను కొన్ని ప్రత్యేక పథకాల ద్వారా వారికి ఉపయోగించాలనే శ్రద్ధ ఈ ప్రభుత్వాలకు లేదు. వారం రోజుల క్రితం చట్టాన్ని మరో 10 సంవత్సరాలకు పొడిగించేందుకు ఆర్డినెన్స్ ఇచ్చినట్లు తెలుస్తోంది. చట్టం అమలే సరిగా లేనప్పుడు పొడిగింపు ద్వారా ఒనగూరే ప్రయోజనం ఏమున్నది. ఉప ప్రణాళిక సక్రమ అమలు కొరకు ఉద్దేశించిన పాలనావ్యవస్థలను ఒకసారి అయిన సమావేశపరిస్తే అధికారులు, సంబంధితులు ఇచ్చే సూచనలు ఆధారంగానైనా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుంది. గతంలో ప్రభుత్వాలు రూపొందించిన సబ్‌ప్లాన్ నిబంధనలను ఒక్కసారి పరిశీలిస్తే నిబంధనల అమలు ఎలాఉందో అవగతమవుతుంది. ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక చట్టం అమలుకు ఇప్పటికైనా పటిష్ట ఏర్పాటు జరగాలి. దళిత ఆదివాసీల ప్రాధాన్యాలను పరిగణనలోకి తీసుకొని పథకాలు సంఘాలను భాగస్వాములను చేయడం తప్పనిసరి. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. తెలుగు రాష్ట్రాల్లో ఉన్నత విద్యకు నోచుకొని ఎస్సీల్లో 22శాతం, ఎస్టీలలో 33శాతం విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రణాళిక రచించి అమలు చేయాలి. మానవాభివృద్ధి సూచికలో అత్యంత ప్రధానమైన విద్యతో పాటు వైద్యాన్ని చేర్చాలి. తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీల జనాభా నిష్పత్తి మేరకు నిధులు ఖర్చు చేయడం ప్రభుత్వాల బాధ్యత. పాలకులు దానికి కట్టుబడి ఉన్నప్పుడే దళిత, గిరిజన సాధికారత సాకారమవుతుంది. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం వారి జనాభాను గణనలోకి తీసుకుని ప్రత్యేక పథకాలను రూపొందించాలి. ●

# అన్నదాతను ఆదుకోవడం అందరి బాధ్యత

దుర్గమ్ భైతి

మనది వ్యవసాయ ప్రధాన దేశం. రైతే రాజు. రైతు లేనిదే రాజ్యం లేదని గర్వంగా చెప్పుకుంటాం. జై జవాన్, జైకిసాన్ అని గట్టిగా నినాదాలు చేస్తాం. నిత్య కృషి వలురైన రైతుల పరిస్థితి దినదినగండమే. ప్రతిపాలక పక్షం తమది రైతు ప్రభుత్వమని చెబుతారు. తమని గెలిపిస్తే రైతులకు మేలు చేస్తామని ప్రతిపక్ష పార్టీలు వాగ్దానాలు చేస్తుంటాయి. గల్లీ నుండి ఢిల్లీ వరకు నాయకులు వేదికలపై రైతుల కోసమే తాము పని చేస్తున్నామని ప్రకటిస్తారు. మనది వ్యవసాయ ప్రధాన దేశం కాబట్టి అందరు రైతుల గురించి ప్రస్తావిస్తారు. ఇది మనమందరం గర్వపడాల్సిన విషయం. అయినప్పటికీ రైతులు సంతోషంగా వ్యవసాయం చేస్తున్నారా అనేది బాగా ఆలోచించవలసిన విషయం. వర్షాభావ పరిస్థితులపై ఆధారపడిన రైతులు ఆ సంవత్సరం వర్షాలు కురియనిచో వారు పొట్టకూటి కోసం నగరాలకు లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లవలసిన దుస్థితి. ఇక నీటి వనరుల ద్వారా సేద్యం చేసే వారు అయితే విత్తన కొనుగోలు నుండి ధాన్యం అమ్మకం వరకు రైతులు ఎక్కడో ఒకచోట మోసపోతూనే ఉన్నారు. నకిలీ విత్తనాలు కావచ్చు, ట్రాక్టర్ యజమానులు కావచ్చు. పంట సమయంలో చీడపురుగుల బెడద కావచ్చు. చేతికి వచ్చిన పంట ప్రకృతి వైరీత్యాల వల్ల (అకాల వర్షం, వరదలు, రాళ్లు, గాలివానలు, కరవు మొదలైనవి) వచ్చే నష్టం కావచ్చు. మార్కెట్‌లో దళారీల దోపిడీ వలన ఇలా రైతు జీవనం దినదిన గండంగా మారింది. రైతు అంటే అందరికి అలుసే. ఏదో ఒక రకంగా రైతులను మోసం చేయాలనే చూస్తారు. ప్రకృతి కరుణించి, పంటలు మంచిగా పండినా రైతులకు పెద్దగా ప్రయోజనాలు లేవు. ఉదాహరణకు ఒక రైతు ఎకరం పొలంలో వరి పంట సాగు చేస్తే సగటున 18 నుండి 25 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. ప్రభుత్వ మద్దతు ధర 2060 రూపాయల ప్రకారం అతనికి సగటున దాదాపు 46 వేల రూపాయలు వస్తాయి. ఎకరానికి సాగుకి అయ్యే ఖర్చు, విత్తనాలకు 1800, సహజ ఎరువు లకు 3000, ట్రాక్టర్ దున్నకమునకు పదివేలు, కృత్రిమ ఎరు వులకు 2,500, చీడపురుగుల నివారణకు వెయ్యి, నారు, నాట్లు, కలుపు, కూలీలకు ఐదువేలు, గొర్రు, ఒడ్డు చదును చేయడానికి రెండువేలు (60 శాతం మంది ఈ పని రైతులే చేస్తారు), వరి కోత మిషన్‌కు2500, రవాణా, మార్కెట్ ఖర్చులు 1500, అద నపు ఖర్చులు వెయ్యి రూపాయలు అనుకున్నా రైతుకు మిగిలేది పదివేల నుండి 15వేలవరకు మాత్రమే. ఇది ఒక అంచనా మాత్రమే. అన్ని చోట్లా ఇలాగే ఉండకపోవచ్చు. ఒక్కొక్కసారి పెట్టుబడి కూడా గిట్టుబాటు కాకపోవచ్చు. ఎక్కువ లేదా తక్కువ అక్కడి పరిస్థితులను బట్టి మారవచ్చు అనే విషయాన్ని గమనించాలి. కౌలు రైతులయితే వారికి ఇంకా ఖర్చులు అదనంగా ఉంటాయి. కొన్ని నేల స్వభావం, విత్తనాల నాణ్యత, ఎరువుల వాడకం, నీటిపారుదల, రైతుచూపించే శ్రద్ధను బట్టి దిగుబడిలో హెచ్చు తగ్గులుంటాయి. ఏరకంగా చూసినా ఆరు నెలలపాటు శ్రమించిన రైతుకు మాత్రం సరైన ప్రతిఫలం రావలసి ఉంది. ఇప్పటికైనా ధాన్యం మద్దతు ధరను ప్రభుత్వం రైతుశ్రేయస్సుని దృష్టిలో పెట్టుకుని పెంచాలి. ఎరువుల ధరలు నియంత్రణ చేయాలి. నకిలీ విత్తనదారుల నుండి రైతులను రక్షించాలి. ఎక్కువ మంది రైతులకు సాంకేతికత గురించి తెలియదు. వ్యవసాయశాఖ నిత్యం రైతులకు అందుబాటులో ఉండి, వారిని జాగృతపరచాలి. పంట చేను సంరక్షణ కొరకు వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు రైతులకు సూచనలు తెలియచేయాలి. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. డాక్టర్, ఇంజినీర్, లాయర్, పోలీసు, క్రికెటర్ నవుతాను అనే నేటి విద్యార్థులు నేను రైతునై మట్టిలో మాణిక్య సిరులు పండిస్తాను అని గర్వంగా చెప్పిన రోజు మన రైతులకు మంచి రోజులు వచ్చినట్లుగా భావించవచ్చు. పారిశ్రామిక వేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, క్రికెటర్లు, సినిమారంగ ప్రముఖులు రైతుల గురించి ఆలోచన చేయాలి. చిన్న, సన్నకారు రైతులకు పెట్టుబడి సహాయం చేయాలి. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో చేయూతనివ్వడానికి ముందుకు రావాలి. లాభం వచ్చినా, నష్టం వచ్చినా నేలతల్లిని నమ్ముకుని వ్యవసాయాన్ని అంకితభావంతో చేస్తూ దేశంలో ఆహార కొరత లేకుండా నిత్యం శ్రమిస్తున్న ఓ అన్నదాత నీకు వందనం. అటువంటి అన్నదాతలను ఆదుకోవడం మనందరి బాధ్యతగా ప్రతి వారు భావించాలి. నిజమైన భారతం వ్యవసాయ క్షేత్రంలో ఉన్నదని ప్రపంచానికి చాటి చెప్పాలి. భావి భారత పౌరులైన విద్యార్థులను క్షేత్రపర్యటనల నిమిత్తం వ్యవసాయ పొలాలకు తీసుకెళ్లి రైతుల గొప్పదనం గురించి తెలియపరచాలి. ●

# రాజకీయాలలో యువత పాత్ర పెరగాలి

పి.సుష్మ

రాజకీయాలంటే వయసు మళ్లీ పోవాలి. తలలు పండిపోవాలి అన్నది ఒకప్పటి మాట. కానీ ప్రస్తుత పరిస్థితులు మారాయి. అదొక అంతుపట్టని ఆట. ఒక వర్గానికో ఆర్థికంగా బాగా కలిగి ఉన్న వ్యక్తులకో సంబంధించిన విషయం. ఇది సామాన్యుడికి ఆలోచించడానికి కూడా అర్హత లేని విషయంగా పరిగణించబడుతుంది. అదే ఆలోచన ధోరణితో తరాలు అడుగులేస్తున్నాయి అని చెప్పుకోవడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఈ సువిశాల భారతదేశంలో 14 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాల వయసు గల వ్యక్తులతో కూడిన తరగతి అనగా యువతే అత్యధిక సంఖ్యలో ఉన్నారు. శారీరకంగానూ, మానసికంగానూ అత్యంత శక్తివంతమైన తరగతి కాకుండా దేశాభివృద్ధికి తమ కుటుంబాల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేసేవారు వీరే. భారతదేశానికి వెన్నుముక యువత. నేటి యువతే రేపటి దేశభవిత అన్న సూక్తులతో తప్పవారి శక్తిసామర్థ్యాలను రాజకీయాల్లో ఉపయోగించుకునే అవకాశం ఏ రాజకీయపార్టీలు ఇవ్వడం లేదనే చెప్పుకోవాలి. వ్యక్తిగతంగాను సామాజికంగానూ కుటుంబపరంగాను వాటిగల కారణాలు కూడా లేకపోలేదు. రాజకీయం అంటే పెట్టుబడులతో కూడుకున్న వ్యాపారంలా మారిపోయింది. అందులోనూ వారసత్వ రాజకీయాలు, తండ్రితాతలు ఇతర రక్తసంబంధీకుల అండదండలతో బరిలోకి దిగేవాళ్లు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. కొత్తగా అభివృద్ధి సమాజసేవ అనే ఆశలతో వచ్చేవాళ్లు ఆర్థికంగా బలంగా ఉన్నవారైతే ఏఅధికార పార్టీలోనూ నామమాత్రపు పదవుల్లోనూ, ఆర్థికంగా లేనివారు కార్యకర్తలుగానో నిలదొక్కుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారు. బరిలో దిగేముందు కర్తవ్యాల గురించి దిగాక కహానీలు చెప్పే నాయకులు కూడా కోకొల్లలు. వరుస వారసత్వ రాజకీయాల చరిత్రలు విని అది మనకు సంబంధం లేని విషయంగా తీసుకున్న యువత కూడా లేకపోలేదు. కొత్త సీసాల్లో పాతసారాలాగానే పరిస్థితులను చూసి రాజకీయాల పట్ల చైతన్యవంతం అయ్యే యువత కంటే విసిగిపోయి అసహ్యించుకొని, మనకు అనవసరమైనదని భావించేవాళ్లే ఎక్కువ మోతాదులో ఉన్నారు. సమాజంలో వ్యక్తిగతంగా తమ కాళ్లపై తాము నిలబడటమే నిలువెత్తు ప్రశ్నలా మిగిలిపోయింది. కుటుంబం దగ్గరే సగం యువత జీవితాలు అగాధంలో నెట్టి వేయబడుతున్నాయి. ఆర్థిక వెనుకబాటుతనం ఒక కారణమైతే దాన్ని అధిగమించడానికి గల ఉపాధి అవకాశాలు లేకపోవడం ఇంకో కారణం. ఇంకో 20ఏళ్లపాటు జనాభా పరంగా భారతదేశంలో యువతే అత్యధికంగా ఉంటారని మరే దేశం భారతదేశాన్ని అందుకోలేదనే అంచనాలు ఆనందంతోపాటు ఎన్నడూ లేని స్థాయిలో నిరుద్యోగిత ఉందని చేదు వార్తను కూడా చేరవేసింది. నూతన విద్యావిధానాలు యువతను విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో అభివృద్ధిచెందుతున్న ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశాలను కల్పించడంలో కొంత మేరకు వెనుకబాటుతనంలోనే ఉంది. వారి శక్తిసామర్థ్యాల మేరకు ఉపాధి కల్పన యువత దేశానికి వరమవుతుంది. పని దొరకని, దొరికినా భద్రత లేని జీవితాన్ని జీవిస్తున్నారు. అలాంటివారు సమాజాభివృద్ధికి తమవంతు తోడ్పాటును ఎలా అందిస్తారు? తమ జీవితానికి మనుగడ ముప్పు ఉన్నప్పుడు ఉపాధి అవకాశాల కోసం తప్ప వేరే ఆలోచన లేకుండా దేశం పట్ల కుటుంబపట్ల తమ హక్కులను బాధ్యతలను రోజు



రోజుకు మర్చిపోతున్నారు. దీనికితోడు తల్లిదండ్రులు ఒక నిర్దిష్ట లక్ష్యంతో పిల్లల్ని తయారు చేస్తున్నారు. వారు వారికి సంబంధించిన పనులతోనే భవిష్యత్తు నిర్మించుకోమని చెప్తున్నారేతప్ప సామాజిక కార్యక్రమాలు సహకరించాలని కోరుకోవడం లేదు. నిరుద్యోగం, ప్రభుత్వ ఉద్యోగాలు చేరడానికి లంచాలు, రికమండేషన్లు అంటూ అసాంఘిక కార్యకలాపాలని చూసిన యువత రాజకీయ అధికారానికి దూరంగా ఉండాలని కోరుకుంటున్నారు. దేశ అభివృద్ధిలో యువతను భాగంచేస్తూ రాజకీయ చైతన్యం కలిగించే కార్యక్రమాలు ఏప్రభుత్వాలుకానీ పార్టీలుకాని చేయడంలేదు. తమ తాత్కాలిక ప్రయోజనాలకోసం పార్టీలు ప్రలోభాలు పలుకుతూ, శాశ్వత ప్రయోజనాలను విస్మరిస్తూ దేశభక్తి అనే మాటను పక్కకు పెట్టి కులతత్వం, మతతత్వం, ప్రాంతీయతత్వం అంటూ సమాజాన్ని నాలుగు రకాలుగా విడగొట్టి విద్వేషపూరితమైన చర్యలకు పాటు పడుతున్నాయి. రోజురోజుకి నాయకుల అవినీతి కథలు బయటికి వస్తున్న తీరు కూడా దేశ యువతకు రాజకీయాల పట్ల అసహనాన్ని పెంచుతున్నది. ప్రభుత్వాలు సరైన యువజన విధానాలను అమలుపరచకపోగా కార్పొరేట్ పెట్టుబడులతో ఆకర్షణీయంగా తెలియకుండానే విలువైన సమయాన్ని, మన ఆర్థిక సంపదను ఏకపక్షంగానూ ప్రభుత్వ అనుమతితో ఉన్నా అది బయటకు కనిపించకుండా గుట్టుచప్పుడుగా యువతశక్తిని సమయాన్ని దోచేస్తున్నాయి. మద్యపానాలు, ధూమపానం సామాజిక మాధ్యమాలు అంటూ తమ ఒత్తిడిని తగ్గించుకోవడానికి అలవాటుగా వాడుతూ అది కాస్త వ్యసనంగా మారి పెడదారి పడుతున్నారు. ప్రస్తుత రాజకీయాలలో సుభాష్‌చంద్రబోస్, భగత్‌సింగ్, ఆజాద్, తిలక్ మొదలైనటువంటి మార్గదర్శకత్వం చూపించే నాయకులు లేరు. తమ భావాలతో ఆలోచనలతో యువత మదిలో కొత్త విప్లవాన్ని తీసుకువచ్చే రాజకీయ గురువులు కరవయ్యారు. తమ స్వార్థాల కోసమే పని చేస్తూ ప్రజాసంపద కొల్లగొడుతూ అక్రమ ఆస్తులు ఆర్జిస్తూ వారసత్వ రాజకీయాలను విస్తరింప చేసుకుంటున్నారు తప్పా ఓ కొత్తతరం, ఓ కొత్త ఒరవడి సృష్టించడానికి సహాయసహకారాలు అందించట్లేదు. రాజకీయ వాతావరణం రోజురోజుకు క్షీణించడమే కాక నిజమైన రాజకీయ నాయకుల స్థానంలో అధికారం, సంపద కోసం అత్యాశగా వచ్చి అనవసరమైన అలజడులను సమాజంలో సృష్టించేవ్యక్తులే ఎక్కువ. ఏదిఏమైనప్పటికీ సామాజిక స్పృహ లేని యువత దాన్ని కల్పించలేని, కప్పిపుచ్చుకొనే ప్రభుత్వాలు పార్టీలు, నాయకులు ఉన్నంతవరకు ఏ దేశాభివృద్ధి జరగదు. ముందు తరాలకు ఆర్థికసామాజిక న్యాయం జరగాలంటే నేటియువతను చైతన్యపరిచే దిశగా ముందుకువెళ్లాలి. ఉన్నతమైన లక్ష్యాలతో, ప్రణాళికలతో సమాజాన్ని నిర్మించే నాయకులను ప్రభుత్వాలు, పార్టీలే తయారు చేయాలి. దానికి కావాల్సిన అవకాశాలను అర్హతలను కల్పించాలి. ఒకప్పటితో పోలిస్తే ప్రస్తుతం ఉన్న సమాజంలో అన్ని రంగాల్లో యువతకు ప్రాధాన్యం లభిస్తుంది. అలాగే రాజకీయాల్లోకూడా యువత క్రియాశీల పాత్రవహించే సదుపాయాలను కల్పించాలి. అందుకు రాజకీయ పార్టీల్లో ప్రక్షాళన జరగాల్సిన అవసరం ఉన్నది. కళాశాలలో, విశ్వవిద్యాలయాల్లో జరిగే ఎన్నికల పోటీ చేసే విద్యార్థినాయకుల ద్వారా ఇంకా చైతన్యం కల్పించి రాజకీయ అవకాశంతో పెంపొందించి కృషి చేయాలి. రేపటి సమాజ నిర్మాణానికి తమ వంతు బాధ్యత ఎంత ఉందో యువతకు తెలియచేస్తూ మార్గదర్శకత్వం చేయాలి. రాజకీయాల్లోకి యువత ప్రవేశించడం ద్వారా ఎంతో కొంత రాజకీయ పరిస్థితి మారి నవ యువ సమాజం రూపుదిద్దుకుంటుంది. ●

# 29 వేలు దాటిన భూకంప మృతులు

**● 50 వేలు దాటుతుందని ఐరాస అంచనా ● శిథిలాల నుంచి సజీవంగా బయటపడ్డ 2నెలల పసిపాప**





**ఇస్తాంబుల్, ఫిబ్రవరి 12:** టర్కీ, సిరియాల్లో భూకంపం వల్ల మరణించినవారి సంఖ్య ఆదివారానికి 29 వేలు దాటింది. టర్కీలో 24,617మంది, సిరియాలో 4500 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. మరణాల సంఖ్య 50వేలకుపైగా ఉండే అవకాశమున్నదని ఐక్యరాజ్యసమితి రిలీఫ్ చీఫ్ మార్టిన్ గ్రిఫ్ఫిత్స్ అంచనా వేశారు. రెస్క్యూ బృందాలు చేపట్టిన సహాయక చర్యల్లో కొన్ని అద్భుతాలు నమోదవుతున్నాయి. టర్కీలోని హాతేలో 128 గంటల తర్వాత రెండు నెలల పసిపాపను రెస్క్యూ బృందాలు శిథిలాల నుంచి ప్రాణాలతో బయటకు తీశాయి. మరోచోట 70 యేళ్ల వృద్ధురాలిని, ఆరు నెలల గర్భిణిని రెస్క్యూ బృందాలు కాపాడాయి. గడ్డకట్టే చలిలోనూ రెస్క్యూ బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. సిరియాలో జబ్లేహ్‌కు చెందిన సెల్‌ఫోన్ షాప్ ఉద్యోగి జఖారియా(23) మురికినీరు తాగి ప్రాణాలు దక్కించుకున్నాడు. తాను బతుకుతానని అనుకోలేదంటూ శిథిలాల నుంచి బయటపడ్డ అనంతరం కన్నీటిపర్యంతమయ్యాడు. సహాయక బృందాలు కాపాడినవారిలో ఏడు నెలల బాలుడు, ఏడేళ్ల బాలిక, 12 ఏళ్ల బాలిక ఉన్నారు.

**సాయమందిస్తున్న పలు దేశాలు:** తమ దేశంలోని బంధువుల ఇళ్లలో టర్కీ భూకంప బాధితులు తాత్కాలికంగా తలదాచుకోవచ్చని జర్మనీ తెలిపింది. బాధితులకు తమ వంతు సాయమందిస్తామని పేర్కొంది. చైనా 53 టన్నుల టెంట్లను టర్కీకి పంపించింది. ఇప్పటికే భారత బృందాలు టర్కీకి చేరుకొని సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. దాంతోపాటు బాధితులకు అవసరమైన ఔషధాలు, ఇతర సామగ్రిని కూడా భారత్ అక్కడికి పంపించింది. రెండు దేశాల భూకంప బాధితులకు అమెరికా 85 మిలియన్ డాలర్ల సాయాన్ని ప్రకటించింది.

**దొంగల చేతివాటం, 48మంది అరెస్ట్:** ఇల్లు కాలి ఒకడేడుస్తుంటె..చూరుల చుట్ట కాలక మరొకడేడ్చినట్లు..టర్కీలో కొందరు దొంగతనాలకు ఇదే అదనుగా భావిస్తున్నారు. భూకంపం ధాటికి పెద్దపెద్ద భవనాలు కూలి శిథిలాల దిబ్బలుగా మారిన ప్రాంతాలను టార్గెట్‌గా చేసుకొని కొందరు దొంగలు చేతివాటం ప్రదర్శిస్తున్నట్లుగా టర్కీ అధికారులు గుర్తించారు. అలాంటివారిలో 48మందిని ఇప్పటికే అరెస్ట్ చేసినట్లు వారు వెల్లడించారు. హాటే ప్రావిన్స్‌లో దోపిడీలకు పాల్పడిన 42మందిని, గజియాటెంప్‌లో ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. దోపిడీదారులు కూలిన భవనాల నుంచి నగదుతోపాటు, మరణించిన వారిపై ఉన్న విలువైన ఆభరణాలను ఎత్తుకెళుతున్నట్లు అధికారులు తెలిపారు. దోపిడీలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ హెచ్చరించారు. ఇప్పటికే భూకంపం సంభవించిన 10 ప్రావిన్సుల్లో 3 నెలలపాటు టర్కీ ప్రభుత్వం అత్యవసర పరిస్థితి విధించింది. అత్యవసర పరిస్థితుల్లో గతంలో దోపిడీలకు పాల్పడినట్లు పోలీస్ రికార్డుల్లో ఉన్నవారిని 4 రోజులపాటు నిర్బంధించే ఆనవాయితీ ఉంది. ఇప్పుడు ఆ సమయాన్ని వారం రోజులకు పెంచారు.

**భారత్ నుంచి అపూర్వ సాయం:కృతజ్ఞతలు తెలుపుతున్న టర్కీ ప్రజలు:** భూకంప బాధితులకు సాయపడేందుకు భారత్ నుంచి రెస్క్యూ బృందాలతోపాటు వైద్య బృందాలు కూడా వెళ్లాయన్నది గమనార్హం. టర్కీలోని హతాయ్ ప్రావిన్స్ ఇస్కెండ్రన్‌లో ఏర్పాటు చేసిన 60 పారాఫీల్డ్ ఆస్పత్రిలో భారత ఆర్మీతోపాటు 96మంది భారత వైద్య సిబ్బంది పని చేస్తున్నారు. కష్టకాలంలో ఉన్న తమకు భారత్ అన్ని విధాల సాయపడటం చూసి టర్కీ ప్రజలు కృతజ్ఞతలు చెబుతున్నారు. భారత ఆర్మీ ఏర్పాటు చేసిన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ బాధితుడు మాట్లాడుతూ భారత్‌కు ధన్యవాదాలు. కష్టకాలంలో ఉన్న మాకు తోడుగా వచ్చినందుకు అభినందనలు. భారత ఆర్మీ సేవలు పొందుతున్నందుకు సంతోషిస్తున్నాం' అన్నారు.

ఇటీవల ఓ టర్కీ మహిళ మనం అందిస్తున్న సాయానికి మెచ్చి భారత సైనికురాలిని ముద్దాడిన చిత్రం సోషల్ మీడియాలో వైరల్ అయింది.

హతాయ్ ప్రావిన్స్‌లో భారత సైన్యం తాత్కాలిక ఆస్పత్రిని ఏర్పాటు చేసింది. భూకంపం సంభవించిన ఆరు గంటల్లోనే అక్కడ సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసి, నిరంతర సేవలు అందిస్తోంది. తాత్కాలిక ఆస్పత్రిలో ఎక్స్‌రే పరికరాలు, వెంటిలేటర్లు, ఆపరేషన్ థియేటర్లు కూడా ఉన్నాయి.

అక్కడ దాదాపు 800మందికి చికిత్స అందించి కాపాడినట్లు భారత లెఫ్టినెంట్ కల్నల్ యదువీర్‌సింగ్ తెలిపారు. అవసరం ఉన్నన్ని రోజులు వైద్య సేవలు కొనసాగిస్తామని తెలిపారు. భూకంప బాధితుల్లో 10మందికి క్లిష్టమైన శస్త్ర చికిత్సలు కూడా చేసినట్లు మరో అధికారి తెలిపారు.

## మరో గుర్తు తెలియని వస్తువును కూల్చేసిన అమెరికా

### వారంలో మూడో కూల్చివేత

**వాషింగ్టన్, ఫిబ్రవరి 12:** ఇటీవల తమ దేశంపై చైనా నిఘా బెలూన్లు తిరుగుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో తాజాగా మరో గుర్తుతెలియని వస్తువును కూల్చివేసినట్లు అమెరికా ప్రకటించింది. కెనడా గగనతలంపై ఎగురుతున్న గుర్తు తెలియని వస్తువును తమ యుద్ధ విమానం కూల్చివేసిందని అమెరికా తెలిపింది. కెనడా ప్రధాని జస్టిన్‌ట్రూడో అనుమతితోనే ఈ కూల్చివేత జరిపినట్లు పేర్కొంది. ఈ ఘటనకన్నా ముందు శుక్రవారం ఉత్తర అలస్కా తీరప్రాంత గగనతలంపై ఎగురుతున్న గుర్తుతెలియని వస్తువును కూల్చివేసినట్లు అమెరికా రక్షణశాఖ ప్రధాన కార్యాలయం పెంటగాన్ ప్రకటించింది. రెండురోజుల వ్యవధిలో రెండు గుర్తు తెలియని వస్తువులను అమెరికా యుద్ధ విమానాలు కూల్చివేశాయి. వీటి కన్నాముందు, వారం రోజుల క్రితం చైనాకు చెందిన గూఢచారి బెలూన్‌ను అమెరికా కూల్చి వేసిందన్నది గమనార్హం. దీంతో, మొత్తంగా మూడు వస్తువుల్ని అమెరికా కూల్చి వేసింది. తమ రక్షణ నిపుణులు కూలిన శకలాలను సేకరించి విశ్లేషిస్తున్నారని కెనడా ప్రధాని ట్రూడో వెల్లడించారు. ఈ అంశంపై ఎప్పటికప్పుడు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తోపాటు ఆ దేశ రక్షణశాఖతో సంప్రదింపులు జరుపుతున్నామని ట్రూడో తెలిపారు.

## 16న ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక సమావేశం

### మేయర్, డిప్యూటీల ఎన్నికకు ఎల్జీ ఆమోదం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** వాయిదాలు పడుతూ వచ్చిన ఢిల్లీ మేయర్ ఎన్నికకు నిర్వహించే సమావేశం ఎట్టకేలకు ఈనెల 16వ తేదీ నిర్వహించేందుకు గవర్నర్ వికె సక్సేనా ఆమోదం తెలిపారు. ఢిల్లీమున్సిపల్‌కార్పొరేషన్ ప్రత్యేకసమావేశం ఈనెల 16వ తేదీ నిర్వహించేందుకు ఆమ్ ఆద్మీపార్టీ గవర్నర్‌కు లేఖను పంపించింది. మేయర్ ఎన్నికపై ఇప్పటివరకూ సందిగ్ధం నెలకొంది. రెండు మూడు పర్యాయాలు వాయిదాలుపడుతూ వచ్చింది. న్యూఢిల్లీమేయర్ ఎన్నిక కోసం ఈనెల 16వ తేదీ ఉదయం 11గంటలకు డా.ఎస్‌పి ముఖర్జీ సివిక్‌సెంటర్ నాలుగో అంతస్తులో ఈప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. మేయర్ డిప్యూటీ మేయర్ల ఎన్నికతోపాటు స్థాయీసంఘానికి ఆరుగురుసభ్యుల ఎన్నిక కూడా అదేరోజు నిర్వహిస్తారు. అంతకుముందు ఈనెల 9వ తేదీ మున్సిపల్ కార్పొరేషన్‌కు ఢిల్లీ ప్రభుత్వం నుంచి ఈ తేదీపై ఆమోదం తెలుపుతూ లేఖ ఇచ్చింది. అయితే తుది విడతగా లెఫ్టినెంట్ గవర్నర్ ఖరారుచేయాల్సి రావడంతో ఆదివారం 16వ తేదీ నిర్వహించేందుకు ఎల్జీ ఆమోదం తెలిపారు. అంతకుముందు జనవరి ఆరు, జనవరి 24, ఫిబ్రవరి ఆరవ తేదీల్లో మూడు సార్లు ఎన్నికలు వాయిదా పడ్డాయి. చివరకు ఆరవ తేదీ ఢిల్లీమున్సిపల్ కార్పొరేషన్ సమావేశం కార్యకలాపాలను తదుపరి నోటీసు వచ్చేంతవరకూ వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. వరుసగా మూడుసార్లు వాయిదాపడిన తర్వాత ఇపుడు నాలుగోసారి అయినా మేయర్, డిప్యూటిమేయర్ల ఎన్నికలు జరిగేందుకు విపక్షాలు సహకరిస్తాయన్న ఆశాభావంతో అధికారపక్ష సభ్యులున్నారు.



## గవర్నర్ మార్పిడిని స్వాగతించిన శివసేన,ఎన్సీపీ


**ముంబయి, ఫిబ్రవరి 12:** మహారాష్ట్ర గవర్నర్ మార్పును శరద్‌పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపి, ఉద్ధవ్‌థాకరే శివసేనలు స్వాగతించాయి. భగత్‌సింగ్ కోష్యారీ రాజీనామా చేయడం ఆస్థానంలో కొత్తగవర్నర్‌ను నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే. ఈ నియామకంపై ఎన్‌సిపి, థాకరే శివసేనలు స్వాగతిస్తూ కొత్త గవర్నర్ రాజ్‌భవన్ హుందాతనాన్ని పరిరక్షిస్తారని ఆకాంక్షిస్తూ బిజెపికి కీలుబొమ్మగా మారవద్దంటూ సూచనలు చేసారు. జార్ఖండ్ గవర్నర్ రమేష్ బైస్ మహారాష్ట్ర కొత్తగవర్నర్‌గా నియమితులయిన సంగతి తెలిసిందే. ఎన్‌సిపినేత జయంత్‌పాటిల్ మాట్లాడుతూ వచ్చే గవర్నర్ బిజెపికి కీలుబొమ్మగా ఉండరనే ఆశిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం మహారాష్ట్ర గవర్నర్‌ను మార్చిన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు వెల్లడించారు. మహావికాస్ అగాఢి ఎప్పటినుంచో గవర్నర్‌ను మార్చాలని డిమాండ్‌చేస్తోంది. ముందున్న గవర్నర్ ఆయన హోదాను సైతం కించపరుచుకున్నారని, రాష్ట్రంలో ఉన్న సామాజిక నేతలను సైతం కించపరిచేవిధంగా వివాదాస్పద వ్యాఖ్యలుచేసారన్నారు. అలాగే ప్రస్తుతం రాజ్యాంగ విరుద్ధమైన రాష్ట్రప్రభుత్వ ప్రమాణస్వీకారానికి ఆయన ప్రోత్సాహం ఇచ్చారని పేర్కొన్నారు. అలాగే థాకరేవర్గం నేత ఆదిత్య థాకరే కూడా గవర్నర్ రాకను స్వాగతించారు. మహారాష్ట్రకు ఇదొక గొప్ప విజయమని పేర్కొన్నారు. కోష్యారీ ఛత్రపతి శివాజీ మహరాజ్‌ను, మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయిపూలేలను అవమానించారని, మన రాజ్యాంగం, అసెంబ్లీ, ప్రజాస్వామ్య సిద్ధాంతాలను కూడా ఇప్పటిగవర్నర్ విస్మరించి వ్యవహరించారని ఆదిత్యథాకరే పేర్కొన్నారు. కోష్యారికి ఎంవిఎ ప్రభుత్వానికి మధ్య తీవ్ర యుద్ధమే నడిచింది. రాష్ట్రప్రభుత్వం పంపించిన ప్రతిపాదనలకు విరుద్ధంగా కోష్యారి 12 ఖాళీ ఎమ్మెల్సీ పదవులను భర్తీచేయడం అప్పట్లో రాద్ధాంతం అయింది. గవర్నర్‌గా పరిధిని మించి వ్యవహరించారని థాకరేవర్గం ఆరోపణలుచేసింది. 2019 నవంబరులో కోష్యారి గవర్నర్‌గా అప్పటి బిజెపినేత దేవేంద్ర ఫడ్నవిస్, ఎన్‌సిపి అజిత్‌పవార్‌లను ముఖ్యమంత్రి, ఉపముఖ్య మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయించారు. బిజెపి, శివసేనల మధ్యనే అప్పట్లో ముఖ్యమంత్రి పదవిపై తీవ్ర రాద్ధాంతం జరిగిన సంగతి తెలిసిందే.

## పెళ్లి దుస్తుల్లోనే పరీక్ష హాల్‌కు..

### ఓ నవ వధువు సాహసం

**తిరువనంతపురం, ఫిబ్రవరి 12:** పెళ్లిరోజే పరీక్ష ఉండటంతో ఓ నవవధువు పెళ్లి దుస్తుల్లోనే పరీక్షా హాల్‌కు వెళ్లిన ఘటన కేరళలో జరిగింది. అందుకు సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కేరళకు చెందిన శ్రీలక్ష్మి బేథని నవజీవన్ కళాశాలలో ఫిజియోథెరపీ చదువుతోంది. ఆమెకు ఇంట్లో పెద్దలు పెళ్లి నిశ్చయించారు. సరిగ్గా అదేరోజు కాలేజీకి వెళ్లి ఓ పరీక్ష రాయాల్సి ఉంది. దాంతో, ఆమె పెళ్లి కూతురిగా ముస్తాబైన దుస్తులతో నేరుగా పరీక్ష హాల్‌కు వెళ్లాల్సి వచ్చింది. తన తల్లిదండ్రులతోపాటు వరుడి కుటుంబీకులు కూడా ఆమెను పరీక్ష రాయడానికి ప్రోత్సహించారు.

స్నేహితులు కూడా ఆమెకు పలు విధాల సాయపడ్డారు. దాంతో, ఆమె పట్టుచీర, మెరిసే నగలు ధరించి కళాశాలకు వెళ్లింది. శ్రీలక్ష్మి మిగతా విద్యార్థుల వలె ల్యాబ్ కోట్ ధరించి పరీక్ష రాసింది. ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్ అయింది. నవ వధువుగా ఆమె తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ నెటిజన్లు అభినందిస్తున్నారు. పెళ్లి తర్వాత కూడా ఆసక్తి ఉంటే



చదువుకు ఆటంకం కలగకూడదన్న అభిప్రాయానికి ఈ చర్య ఓ ప్రోత్సాహంగా ఉంటుందని పలువురు కామెంట్ చేశారు.

## హనీట్రాప్‌లో చిక్కుకొని సమాచారం లీక్

### ఇద్దరు హెచ్‌ఎసిఎల్ ఉద్యోగుల అరెస్ట్

**సిమిలిగుడ, ఫిబ్రవరి 12:** వలపు వల(హనీట్రాప్)లో చిక్కుకొని ముఖ్యమైన సమాచారాన్ని లీక్ చేసిన ఆరోపణలపై హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హెచ్‌ఎసిఎల్)కు చెందిన ఇద్దరు ఉద్యోగుల్ని సిబిఐ అధికారులు అరెస్ట్ చేశారు. అరెస్టయిన ఇద్దరు ఒడిశా కొరాపుట్ జిల్లా సునాబెడలోని హెచ్‌ఎసిఎల్‌లో పనిచేస్తున్నారు. సంస్థలో సీనియర్ అధికారిగా పని చేస్తున్న సత్యజిత్ ఖడంగా, మరో ఉద్యోగి దేబాశిస్‌కుమార్ నాయక్‌లు ఓ యువతి విసిరిన వలపు వలలో పడి సమాచారాన్ని లీక్ చేసినట్లు గుర్తించారు. నాసిక్‌లోని హెచ్‌ఎసిఎల్ ప్రధాన కార్యాలయానికి అందిన ఫిర్యాదుతో దర్యాప్తు జరిపిన అధికారులు వారిద్దరినీ అరెస్ట్ చేశారు. రక్షణశాఖ పరిధిలో ఉండే హెచ్‌ఎసిఎల్‌లోని సమాచారం ఎంతో కీలకమైందనేది తెలిసిందే.

## పెట్రోల్ బంకులో హైకోర్టు జడ్జికే టోకరా..!

### 50 లీటర్ల ట్యాంక్‌లో 57 లీటర్లు పోసినట్లు బిల్లు

**భోపాల్, ఫిబ్రవరి 12:** పెట్రోల్ బంకుల్లో మోసాల గురించి అప్పుడప్పుడూ వింటూ ఉంటాం. తాజాగా ఓ పెట్రోల్ బంకు నిర్వాహకులు హైకోర్టు జడ్జినే మోసగించి ఇరకాటంలో పడ్డ ఘటన మధ్యప్రదేశ్‌లో జరిగింది. 50 లీటర్ల పెట్రోల్ సామర్థ్యమున్న కారులో 57 లీటర్లు నింపినట్లు ఇచ్చిన బిల్లు చూసి మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి ఒకరు ఆశ్చర్యపోయారు. వెంటనే విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తెచ్చారు. దాంతో, రంగంలోకి దిగిన అధికారులు ఆ పెట్రోల్ బంకును సీజ్ చేశారు. జబల్‌పూర్‌లో ఈ ఘటన జరిగింది. ఈఘటనతో అక్కడి ఇతర బంకులనూ తనిఖీలు చేయిస్తున్నారు.

హైకోర్టు జడ్జి ఇటీవల కారులో వెళ్తూ ఓ పెట్రోల్ బంకు దగ్గర ఆగారు. ట్యాంక్ ఫుల్ చేయించమని డ్రైవర్‌కు చెప్పారు. ఆ తర్వాత బంకు నిర్వాహకులు ఇచ్చిన బిల్లు చూసి కంగారుపడ్డారు. కారు ఇంధన ట్యాంక్ సామర్థ్యం 50 లీటర్లు కాగా, 57 లీటర్లు పోసినట్లు బిల్లు ఇవ్వడంతో అవాక్కయ్యారు. దాంతో, ఈ విషయాన్ని వెంటనే జిల్లా అధికారులకు తెలియజేశారు. అక్కడికి చేరుకున్న అధికారులు ఆ పెట్రోల్ బంకును సీజ్ చేశారు. ఆ ప్రాంతంలోని ఇతర పెట్రోల్ బంకుల విషయంలోనూ అను మానాలు వ్యక్తం కావడంతో..తనిఖీలు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## ప్రతిష్టాత్మక అయోధ్య కేసు బెంచ్‌లో ఎపి గవర్నర్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** ఆంధ్రప్రదేశ్‌కు కొత్తగవర్నర్‌గా నియమితులయిన సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి ఎస్ అబ్దుల్‌నజీర్ ఎపి రాష్ట్రానికి మూడో గవర్నర్‌గా బాధ్యతలు చేపడుతున్నారు. ఈ ఏడాది జనవరి నాల్గవ తేదీనే నజీర్ సుప్రీంకోర్టు న్యా యమూర్తిగా పదవీ విరమణచేసారు. ప్రస్తుత గవర్నర్ బిశ్వభూషణ్ హరి చందన్ ఛత్తీస్ ఘర్‌కు బదలీకావడంతో ఆయనస్థానంలో ఇపుడు నజీర్ నియమి తులవుతున్నారు. న్యా యమూర్తిగా పలు కీలకమైన తీర్పులు వెలు వరించిన నజీర్ త్రిపుల్ తలాక్‌కేసు, అయోధ్య బాబ్రిమసీదు వివాదంకేసులు, పెద్దనోట్ల రద్దుకేసు, గోప్యత హక్కు ఒక ప్రాథమిక హక్కు అన్న కేసుల విచారణలో విలక్షణ తీర్పులు వెలువరించారు. అంతేకాకుండా న్యాయవ్యవస్థలో మహిళల ప్రాతినిధ్యం పెరగడాన్ని ఆయన ప్రోత్సమించారు. ఇప్పటికీ మహిళల ప్రాతి నిధ్యం తక్కువగానే ఉందని ఆయన బాహాటంగానే చెప్పారు. మహిళా సాధికా రత శక్తివంతంగా అమలయితేనే అభివృద్ధి కూడా మరింత వేగవంతం అవు తుందన్న కోఫీ అన్నన్ సూక్తిని కూడా ఈసందర్భంగా ఉదహరించారు. తన వీడ్కోలు సభలో బార్ అధ్యక్షుడు వికాస్‌సింగ్ జస్టిస్ నజీర్ పాల్గొన్న అయోధ్య వివాదం కేసును ప్రస్తావించి ప్రశం సించారు. అత్యంత వివాదాస్పదమైన ఈకేసులో ఏకైక ముస్లిం న్యాయమూర్తిగా నజీర్ వ్యవహరించారని కేసును విచారించి ఏకగ్రీవ ఆమోదంతో తీర్పును వెలువరించారన్నారు. ప్రస్తుత చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు భవిష్యత్ సవాళ్లను కూడా సమర్థవంతంగా ఎదుర్కొనగలదని ఆయన తన వీడ్కోలు సభలో ప్రకటించారు.

## తోపుడు బండిపై ఆసుపత్రికి తండ్రి

### ఆరేళ్ల బుడత సాహసంపై నెటిజన్ల స్పందన



**బరోడా, ఫిబ్రవరి 12:** అనారోగ్యంతోబాధపడుతున్న తండ్రిని ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ఆరేళ్లకుర్రాడు పడ్డ అవస్థ చూస్తే కళ్లు చెమర్చక మానవు. అంబులెన్స్ లేక ఆటోలో తీసుకెళ్లేందుకు సొమ్ముల్లేక చివరకు తోపుడు బండిని తీసుకుని తండ్రిని తోపుడు బండిపై పడుకోబెట్టి ఆసుపత్రికి లాక్కెళ్లాడు. మధ్యప్రదేశ్‌లోని సింగ్రౌలిలో చోటు చేసుకున్న ఈ ఘటన నెటిజన్లను కంటతడిపెట్టిస్తోంది. ఈ ఘటనను అక్కడున్నవారు విడియోతీసి సోషల్‌మీడియాలో పోస్టుచేసారు. దీనితో విడియో వైరల్‌గా మారింది. సింగ్రౌలికి చెందిన షా కొంతకాలంగా అనారోగ్యంతో సతమతం అవుతున్నాడు. ఇటీవల మరింత తీవ్రం కావడంతో షాను ఆసుపత్రికి తీసుకెళ్లేందకు ఆయన భార్య ఆరేళ్లకొడుకు ప్రయత్నించారు. అంబులెన్స్‌కోసం ఆసుపత్రికి ఫోన్‌చేస్తే అటువైపునుంచి స్పందనలేదు. నిరుపేద కుటుంబం కావడంతో ఆటోలో వెళ్లే స్తోమత లేక ఏంచేయాలో తోచక చివరకు తోపుడు బండిపై షాను ఆసుపత్రికి తీసుకెళ్లాలని తల్లీకొడుకులు నిర్ణయించారు. ఇద్దరూ కలిసి షాను తోపుడు బండిపైకి చేర్చారు. ఆపై బండిని మూడు కిలోమీటర్లదూరంలోని ఆసుపత్రికి తోసుకుంటూనే వెళ్లడం అందరినీ కంటతడిపెట్టించింది.




## కెమికల్ ఫ్యాక్టరీలో ప్రమాదం నలుగురికి తీవ్రగాయాలు

**థాణె, ఫిబ్రవరి 12:** మహారాష్ట్రలోని థాణెజిల్లాలో ఒక రసాయ ఫ్యాక్టరీలో జరిగిన అగ్నిప్రమాదంలో నలుగురు కార్మికులు తీవ్ర గాయాలపాలయ్యారు. ఆదివారంమధ్యాహ్నాం జరిగిన ఈప్రమాదంలో తీవ్ర గాయాలపాలయిన నలుగురినీ సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. బాద్లాపూర్ ఎంఐడిసిలో ఉన్న రసాయనఫ్యాక్టరీలో హటాత్తుగా మంటలు చెలరేగినట్లు అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. కుల్గాం మున్సిపల్‌ప్రాంతంనుంచి ఆనంద్‌నగర్ ఎంఐడిసి నుంచినాలుగు ఫైరింజన్లను ఈప్రాంతానికి పంపించి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈప్రమాదంలో మరొక కార్మికుడికి 30శాతం కాలిన గాయాలయ్యాయి. మరో ముగ్గురికి స్వల్పగాయాలు మాత్రమే కావడంతో వెంటనే ఆసుపత్రులకు తరలించారు. మంటలనుంచి తప్పించుకునే క్రమంలో వీరు గాయాలపాలయినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రమాదస్థలంలో శీతలీకరణ పనులు జరుగుతున్నాయి. ప్రమాదానికి కల కారణాలపై దర్యాప్తుచేస్తున్నట్లు అగ్నిమాపకశాఖ అధికారి వివరించారు.

## భూ ఆక్రమణ చేసారని ఆంజనేయస్వామికి రైల్వేనోటీసులు!

**మోరీనా(మధ్యప్రదేశ్), ఫిబ్రవరి 12:** రైల్వే స్థలంలో గుడి కట్టినందున హనుమాన్‌జీ మా భూమిని ఆక్రమించారంటూ రైల్వే అధికారులు నోటీసులు జారీచేసిన వింత సంఘటన మధ్యప్రదేశ్‌లో చోటు చేసుకుంది. అంతేకాకుండా ఏడురోజుల్లోగా ఆక్రమణలు తొలగించాలని హనుమాన్‌జీకి అల్టిమేటం ఇచ్చి లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పింది. జెసిబి వంటి ఇతర ఖర్చులు కూడా హనుమంతుడి నుంచే వసూలు చేస్తామని రైల్వేశాఖ ఆ నోటీసులో పేర్కొంది. గ్వాలియర్ షియోపూర్‌రూట్‌లోబ్రాడ్‌గేజ్ లైన్ పనులు జరుగుతున్నాయి. మోరెనా జిల్లాలోని సబల్‌ఘర్ తహసీల్‌పరిధిలోబ్రాడ్‌గేజ్‌లైన్‌మధ్యలో ఆంజనేయస్వామి ఆలయం అడ్డుగా వస్తోంది. ఈ ఆలయాన్ని రైల్వేభూమిలోనిర్మించినట్లు సదరు రైల్వేశాఖ అధికారులు తెలిపారు. ఈ కారణంగానే అధికారులు ఆంజనేయస్వామికి నోటీసులు జారీ చేసారు. మీరు రైల్వే భూమిలో గుడికట్టుకోవడం దురాక్రమణ కిందకు వస్తుంది. ఈ ఆక్రమణను వెంటనే

తొలగించాలి. లేదంటే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుంది. అక్రమణలు తొలగించేందుకు వినియోగించే జెసిబి ఇతర ఖర్చులు కూడా హనుమంతుడే భరించాలి అంటూ అధికారులు తమ నోటీసులో వివరించారు. హనుమంతుడికి ఇచ్చిన నోటీసు కాపీని గ్వాలియర్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, జిఆర్‌పి స్టేషన్ ఇన్‌ఛార్జికి కూడా పంపించారు. ఈనెల 8న నోటీసు జారీచేయగా ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రైల్వే అధికారులను వివరాలు కోరితే నిజమేనని ధృవీకరించారు. ఆల య ఛైర్మన్ పేరుకు బదులుగా ఆంజనేయుడి పేరుమీద నోటీసులు ఇవ్వడం జరిగిందని, పొరపాటుగా జరిగిందని రైల్వే అధికారులు వివరణ ఇచ్చారు.

## ప్రపంచదేశాల్లో 67.75 కోట్ల మందికి వైరస్

### 67.82 లక్షల మంది మృతి

**జెనీవా, ఫిబ్రవరి 12:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. చిన్నచిన్న దేశాల్లో అయితే మరింత కలవరం వ్యక్తం అవుతోంది. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 67.75 కోట్లమందికికరోనాసోకి వారిలో 67.82 లక్షలమందిచనిపోయారు. మరో 41,267 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 64.99 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.08 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.54 కోట్లమందికికరోనాసోకి 20.11 లక్షలమందిచనిపోయారు. మరో 6447 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 24.09 కోట్లమందికిపైగా నమోదుకాగా మరో 24.30 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.39 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.04 లక్షలమందిచనిపోయారు. మరో 8296 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.90 కోట్లకుపైగా నమోదుకాగా మరో 33.23 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోసతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.35 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.32 లక్షలమంది చనిపోయారు. మరో 15,688 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.80 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 6.78 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 13.48 లక్షలమందిచనిపోయారు. మరో 10,217 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.60 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 4,67,266 మందిపరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2,58,538 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,57,740 మంది ఇప్పటికి వైరస్‌తో సతమతం అవుతున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం కరోనా బాధితులు 1.39 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 25,715 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,19,219 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే వైరస్‌తో సతమతం అవుతున్నట్లు తేలింది.



# రాష్ట్రంలో 7.7 శాతం పెరిగిన పచ్చదనం

## ● అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాల వల్ల రాష్ట్రంలో పచ్చదనం పెరిగిందని అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. శాసనసభలో ఆదివారం ప్రశ్నోత్తరాల సమ యంలో హరిత వనాల విస్తీర్ణం పెంపుదలపై సభ్యులు కె.కిరణ్, మనోహర్‌రెడ్డి అడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ తాము చేపట్టిన చర్యల కారణంగా ఈ ఏడేళ్లలో తెలంగాణలో 7.70 శాతం పచ్చదనం పెరిగిందన్నారు. అడవుల లోపల, వెలుపల హరిత హారం కార్యక్రమం కింద పెద్దఎత్తున మొక్కలను పెంచడానికి ఈ యేడాదిలో 19.29 కోట్ల నారు మొక్కలు, 2024లో 20.02 కోట్ల నారు మొక్కలను పెద్దఎత్తున పెంచాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అంతరించిపోతున్న అడవుల పునరుజ్జీవన కార్యకలాపాలను రాష్ట్రంలోని 6.7 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పచ్చదనాన్ని పెంచడానికి పెద్దఎత్తున పనులు కూడా చేపట్టడం అవుతుందన్నారు. నాటిన మొక్కల పరిరక్షణ, మనుగడపై ప్రత్యేక శ్రద్ధ చూపడమైందన్నారు. నాటిన మొక్కల్లో 85 శాతం మనుడగలో ఉండేవిధంగా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని వివరించారు. హరిత నిధి కింద 35 కోట్ల రూపాయలకు పైగా నిధులు సమకూరాయని వెల్లడించారు. ఇప్పటి వరకూ హరితహారం కార్యక్రమానికి 10,417 కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లు చెప్పారు. పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల్లో మొక్కల పెంపకం కార్యక్రమాలను చేపట్టడానికి వాటి బడ్జెట్‌లలో 10 శాతం గ్రీన్ బడ్జెట్‌గా కేటాయించినట్లు వెల్లడించారు. నాటిన మొక్కలకు సక్రమంగా నీటిని అందించేలా చేసేందుకు ప్రతీ పంచాయతీకి ఒక ట్రాక్టర్‌ను సమకూర్చినట్లు చెప్పారు. మొక్కల పెంపకాన్ని సక్రమ పర్యవేక్షణ జరిగేలా చేసేందుకు జియో ట్యాగింగ్ ఆఫ్ ప్లాంటేషన్స్‌ను చేపట్టడమవుతున్నట్లు వివరించారు.

### కోతుల వల్ల 72,133 ఎకరాల్లో పంట నష్టం

రాష్ట్రంలో రైతులకు నష్టాన్ని కలిగిస్తున్న కోతుల బెడదను నియంత్రించేందుకు పలు చర్యలు తీసుకున్నట్లు సభ్యులు యాదగిరిరెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమాధానమిస్తూ కోతుల బెడద వల్ల 72,133 ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. వీటి నియంత్రణకు పలు చర్యలు తీసున్నామని తెలిపారు. ఇందులో భాగంగా 148.51 లక్షల రూపాయల వ్యయంతో రెండేళ్ల క్రితం నిర్మల్ వద్ద కోతుల రక్షణ, పునరావాస కేంద్రాన్ని అటవీ శాఖ ఏర్పాటు చేసిందన్నారు. ప్రతీ కంపార్టుమెంట్‌లో 50 కోతుల చొప్పున 4 కంపార్టు మెంట్లలో ఒకేసారి 200 కోతులను ఉంచేలా ఇక్కడ సౌకర్యాలు ఉన్నాయని చెప్పారు. వ్యవసాయ, అటవీ శాఖ అధికారులతో కమిటీని ఏర్పాటు చేశామని, అన్ని జిల్లా కేంద్రాలకు విస్తరింపచేసి కోతుల సంతానోత్పత్తి తగ్గించేందుకు ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో గురుకులాలకు పెద్దపీట

## విద్యా శాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** తెలంగాణలో గురుకులాలకు తాము పెద్దపీట వేసినట్లు విద్యా శాఖ మంత్రి పి సబితాఇంద్రారెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటివరకూ ఎస్సీ, ఎస్టీ తదితర శాఖలకు సంబంధించి



మొత్తం 709 పాఠశాలలు, కళాశాలలకు సంబంధించి గురుకులాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. శాసనసభలో ఆదివారం సభ్యులు కిషోర్ కుమార్, ఎన్ భగత్, హరిప్రియ బానోతు, వెంటక వీరయ్య, మొహిద్దీన్ అడిగిన ప్రశ్నలకు మంత్రి జవాబిస్తూ వీటిలో 25వేల మంది టీచింగ్, మరో 8 వేల మంది నాన్‌టీచింగ్ స్టాఫ్ ఉన్నారని వివరించారు. ఈ గురుకులాల్లో 5 లక్షల 19 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని చెప్పారు. ఈ గురుకులాలకు ఈ బడ్జెట్లో 9,480.30 కోట్ల రూపాయలను కేటాయించినట్లు చెప్పారు. రాష్ట్రంలోని పలు గురుకుల పాఠశాలలను అప్‌గ్రేడ్ చేశామని వెల్లడించారు. అలాగే పలు గురుకులాలకు భవనాలను సకాలంలో నిర్మిస్తామని స్పష్టం చేశారు. గురుకుల విద్యార్థులకు హెల్త్ ప్రొఫైల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చే ఆలోచన చేస్తున్నట్లు వెల్లడించారు. మరోపక్క బలహీనవర్గాలకు చెందిన 3 వేల మంది విద్యార్థులకు విదేశాల్లో వైద్యం, ఇంజినీరింగ్ తదితర వాటిల్లో ప్రవేశం పొందేందుకు అవసరమైన, అద్భుతమైన విదేశీవిద్య కార్యాక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియచేశారు.

### 100 శాతం అక్షరాస్యతకు చర్యలు

రాష్ట్రంలో 100 శాతం అక్షరాస్యతకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సబిత తెలిపారు. సభ్యులు ఎం.ఆనంద్ అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ 2011 జనగణన ప్రకారం అక్షరాస్యత రేటు మొత్తం 66.54 శాతం ఉండగా, ఇందులో పురుషుల రేటు 75.04 శాతం, మహిళలు 57.99 శాతం ఉందన్నారు. రాష్ట్రంలో అక్షరాస్యత కార్యక్రమాలకుగాను 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్రం తమ వాటాగా నిధులు సమకూర్చుతున్నాయని వివరించారు.



డైరీని ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపి సంజీవరెడ్డి, చిత్రంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌డి.చంద్రశేఖర్, మాజీ ఎంపి విహెచ్, పొన్నాల లక్ష్మయ్య తదితరులు

# మోడీ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికులంతా ఏకం కావాలి

## ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మికవర్గ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులంతా ఉమ్మడిగా ఉద్యమించాలని మాజీ ఎంపి, ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి 93వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు ఎపి, తెలంగాణ రాష్ట్రాల నుంచి రాష్ట్ర అధ్యక్షులు, ముఖ్యమైన నాయకులు పాల్గొని సత్కరించి అభినందించే కార్యక్రమం ఐఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌డి.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ఉమ్మడి పిసిసి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎంపి వి.హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే ఎం.కోదండరెడ్డి, ఐఎన్‌టియుపి తెలంగాణ ఉపాధ్యక్షుడు జనక్ ప్రసాద్, నల్లబెల్లి అంజిరెడ్డి, మున్సిపల్ యూనియన్ నేతలు ఆదిల్ షరీఫ్, నాగన్నగౌడ్, ఉపేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ కార్మికులు అనేక ఏళ్ళుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4కోడ్‌లుగా విభజించడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతతత్వ విధానాలతో కార్మికులు, ప్రజలు ఐక్యం కాకుండా విచ్ఛిన్నం చేసేందుకు కుట్రలకు పాల్పడుతోందని అన్నారు. ఈ విషయం పట్ల కార్మికులు అప్రమత్తం కావాలని సూచించారు, ఈ సందర్భంగా నూతనంగా ముద్రించిన డైరీని ఆవిష్కరించారు.

# పేద ప్రజలకు వరం బస్తీ దవాఖానాలు

- ● త్వరలో సిబ్బందికి బయోమెట్రిక్ విధానం
- ● జిహెచ్‌ఎంసి పరిధిలో 1,540 ఆశా పోస్టుల భర్తీ
- ● అసెంబ్లీలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** బస్తీ దవాఖానాలు పట్టణాల్లో ఉండే పేద ప్రజలకు వరంగా మారాయని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి టి హరీశ్‌రావు పేర్కొన్నారు. బస్తీ దవాఖానాల వల్ల ప్రధానంగా హైదరాబాద్‌లోని గాంధీ, ఉస్మానియా, నీలోఫర్, ఫీవర్ తదితర ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య బాగా తగ్గిపోయిందని చెప్పారు. శాసనసభలో ఆదివారం బస్తీ దవాఖానాలపై సభ్యులు వివేకానంద్, బి గణేశ్, కె.చందర్, జాఫర్ హుస్సేన్, వివిఎం అబ్రహం, భూపాల్‌రెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ బస్తీ దవాఖానాలు అద్భుతమైన విజయాన్ని సాధించాయన్నారు. ముఖ్యంగా ప్రతీ 2 లక్షలమంది పేద ప్రజలకు ఇవి అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసినట్లు తెలియచేవారు. బస్తీ దవాఖానాలతో పేద ప్రజల ఆరోగ్యం నమయమవు తోందన్నారు. లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్ వంటి ఖరీదైన పరీక్షలను కూడా ఈ బస్తీ దవాఖానాల్లో ఉచితంగా చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం బస్తీ దావాఖానాల్లో 57 రకాల వైద్యపరీక్షలు జరుగుతున్నాయని, మార్చి నెలాఖరు నుండి 134 రకాల పరీక్షలను అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. అలాగే 158 రకాల మందులను కూడా ఉచితంగా అందిస్తున్నామని వివరించారు. త్వరలోనే బస్తీ దవాఖానాల్లో సిబ్బందికి బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేస్తామని వివరించారు. పేదప్రజల సౌకర్యార్థం బస్తీ దవాఖానాల పని దినాల్లో మార్పు చేస్తున్నామని చెప్పారు. ఇకపై శనివారం సెలవు ఉంటుందని, ఆదివారం యదావిధిగా పనిచేయనున్నాయని వెల్లడించారు. ఈ బస్తీ దవాఖానాల్లో ఇప్పటివరకూ కోటి మంది పేద ప్రజలు వైద్య సేవలు అందుకున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ఏప్రిల్ నెల నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేస్తామన్నారు. వీటితోపాటు మేడ్చల్ జిల్లాకు త్వరలోనే మెడికల్ కాలేజీని మంజూరు చేస్తామని తెలియచేశారు. క్రమంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వైద్య కళాశాలను ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు.

# ఫ్లోటింగ్ సోలార్‌ప్లాంట్లతో మత్స్యకారులకు నష్టం

## విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని పెంచేందుకు తమ ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని విద్యుత్ శాఖ మంత్రి జి జగదీశ్‌రెడ్డి తెలిపారు. ప్రధానంగా సౌర, పవన, వ్యర్థాల నుండి విద్యుత్ ఉత్పత్తి పెంచడానికి, వినియోగించుకోవడానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం ద్వారా 287 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని చెప్పారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగంపై సభ్యులు కె చందర్, మహేశ్‌రెడ్డి అడిగిన



ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ కాళేశ్వరం తదితర సాగునీటి ప్రాజెక్టుల రిజర్వాయర్లపై ఫ్లోటింగ్ సోలార్ ఉత్పత్తి యూనిట్లను ఏర్పాటు చేసేందుకు పలు సమస్యలు వస్తున్నాయని, ప్రధానంగా చేపల సంపదకు నష్టం వాటిల్లుతుందని మత్స్యకారుల నుండి అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో దీనికి ప్రోత్సాహం కల్పించడం లేదని స్పష్టం చేశారు. అయితే కాల్వలు తదితర నీటి వనరులపై ఫ్లోటింగ్ సోలార్‌ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవచ్చని చెప్పారు. వీటితో పాటుగా, ఇళ్లపై కప్పులు, స్కూళ్ల తదితర వాటిపై ఎవరు సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకున్నా ప్రభుత్వం ప్రోత్సాహాన్ని ఇస్తుందని తెలపారు. రాష్ట్రంలోని 1,520 స్కూళ్లపై సోలార్‌ప్లాంట్లను ఇప్పటికే ఏర్పాటు చేశామన్నారు. గత ఏడేళ్లలో రాష్ట్రంలో సౌర విద్యుత్ 5,748 మెగావాట్లు, పవన్ విద్యుత్ 128.10 మెగావాట్ల మేర ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. రాబోయే రెండు సంవత్సరాల్లో 2500 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

# దేశ ప్రగతిని విస్మరిస్తోన్న కేంద్రం

> రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చడానికి చూస్తోంది
> శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో రాష్ట్ర ప్రభుత్వ వాటాను కొనసాగిస్తాం.. అవసరమైతే పెంచుతాం
> మండలిలో ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదం సందర్భంగా మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** కేంద్రంలో భారతీయ జనతా పార్టీ(బీజేపీ) నాయక త్వంలోని ప్రభుత్వం దేశ ప్రగతిని మరచిపోయిందని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. దేశాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే అంశాన్ని పక్కన బెట్టిన బీజేయేతర రాష్ట్ర ప్రభుత్వాలను ఎలా కూల్చాలో ఆలోచిస్తోందని మండిపడ్డారు. ద్రవ్య వినిమయ బిల్లు-2023 ఆమోదంపై శాసన మండలిలో ఆదివారం జరిగిన చర్చకు మంత్రి హరీశ్‌రావు సమధాన మిచ్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నిర్వహణలో జీఎంఆర్ సంస్థలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ వాటాను కొనసాగిస్తామని..దానిని ఉపసం హరించుకునే ఆలోచన ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. అవసరం అయితే రాష్ట్ర ప్రభుత్వ వాటాను పెంచుతామని మంత్రి తెలిపారు. కేంద్రంలోని బీజేపీ పార్టీ ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేస్తుందని మండి పడ్డారు. ఇప్పటి వరకు రూ. 4 లక్షల 6వేల కోట్ల ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేసిందని మంత్రి సభలో తెలిపారు. రైతులు వినియోగించే విద్యుత్‌కు మీటర్లను ఏర్పాటు చేయాలన్న కేంద్ర ఆదేశాలను సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని స్పష్టం చేశారు. దీంతో రాష్ట్రానికి రావల్సిన నిధులను సైతం రాకుండా కేంద్రం అడ్డుకుంటోందన్నారు. సింగరేణిని ప్రైవేటుపరం కానివ్వం కాగా కాన్వీమని మంత్రి స్పష్టం చేశారు. ఓల్డ్‌సిటీ అభివృద్ధికి ఇప్పటికే రూ. 15వేల కోట్లను ఖర్చు చేశామన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేయడమే కాకుండా అదనంగా కూడా ఖర్చు చేసినట్లు మంత్రి సభకు తెలిపారు. గిరిజన బంధు విషయంలో ఫిబ్రవరి నెలలో పోడు భూముల పట్టాల పంపిణీ అనంతరం భూములు లేని గిరిజనుల లెక్క తేలుతుందని.. ఆ సమయంలో గిరిజనబంధు పథకం అమలు చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది 150నర్సింగ్ కాలేజీలను మంజూరు చేస్తే వాటిలో ఒక్కటి కూడా తెలంగాణకు ఇవ్వలేదన్నారు. గత ఏడాది మంజూరు చేసిన మెడికల్ కాలేజీల్లోనూ ఒక్క కాలేజీని కూడా రాష్ట్రానికి మంజూరు చేయలేదని మంత్రి మండిపడ్డారు. యూపీఏ కంటే బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ అధికారంలో అభివృద్ధి తక్కువగా జరిగిందన్నారు. హిండేన్‌బర్గ్ నివేదికపై ప్రధాని మోడీ ఎందుకు మాట్లాడటం లేదని మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. తప్పు చేశారు కాబట్టే మాట్లాడటం లేదని.. రేపు ప్రజాక్షేత్రంలో తప్పకుండా ప్రజలు గుణపాఠం చెబుతారని మంత్రి స్పష్టం చేశారు. మంత్రి సమాధానం అనంతరం రెండు ద్రవ్యవినిమయ బిల్లులు-2023ను శాసనమండలి ఆమోదించినట్లు మండలి ఛైర్మన సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు.

# రాష్ట్రంలో దివాలాదిశగా విద్యుత్ పంపిణీ సంస్థలు

## కరెంట్ ఉత్పత్తి, కొనుగోలుపై శ్వేతపత్రం విడుదల చేయాలి
## కాంగ్రెస్, బిజెపి అధికార పక్షంతో కుమ్మక్కు
## వైఎస్సార్ ప్రతి పథకాన్ని మళ్లీ అమలుచేస్తాం: షర్మిల



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** ముఖ్యమంత్రి కెసిఆర్ మిస్‌మేనేజ్మెంట్ కారణంతో రాష్ట్రంలో దివాలా దిశగా విద్యుత్ పంపిణీ సంస్థలు చేరుకున్నాయని వైఎస్సార్‌టిపి చీఫ్ షర్మిల ఆరోపించారు. జనగామ జిల్లా అమ్మాపూర్, వెల్దండ, బచ్చన్నపేట మండలంలోని కొడ్వటూరు, కేసిరెడ్డిపల్లి మీదుగా సాగనున్న ప్రజాప్రస్థానం కార్యక్రమంలో షర్మిల మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా కూడా ఐదుగంటలు కరెంట్ అందడం లేదని, 24గంటలు కరెంట్ ఇస్తున్నాం అని కేసీఆర్ ఊదరగొడుతున్నారు కానీ రైతుల ఫోన్లకు ఎందుకు మేసేజ్‌లు వస్తున్నాయని అన్నారు. రైతులు పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తంచేస్తున్నారన్నారు. కేసీఆర్ ఇలాకా గజ్వేల్‌లో కూడా 24గంటల కరెంటు లేదని ఆరోపించారు. కరెంట్ కోతలపై ఇంతవరకు ప్రభుత్వం నోరువిప్పడం లేదని, పచ్చి అబద్దాలు, గోబెల్స్ ప్రచారం తప్ప అని విమర్శించారు. విచ్చలవిడిగా విద్యుత్‌ను వాడి పవర్ డిస్ట్రిబ్యూటరీ కంపెనీలను దివాలా తీయించాడని, విద్యుత్ వాడకం విషయంలో మిస్ మేనేజ్మెంట్ ఎక్కువన్నారు. ఒక కాళేశ్వరం ప్రాజెక్టుకోసమే ఐదువేల కోట్లు కరెంటు బిల్లులు కట్టాల్సి ఉందని ఆరోపించారు. ఎస్‌పీడీసీఎల్, ఎన్‌పీడీసీఎల్ కంనెనీలను దివాళా తీయించాడని, ఎన్‌పీడీసీఎల్ నష్టాలు 19వేల కోట్లు అయితే ఎస్‌పీడీసీఎల్ 21వేల కోట్లు నష్టం అని తెలిపారు. మనం ఉత్పత్తి చేస్తే నాలుగు రూపాయలతో పోయేది మూడింతలు ఎక్కువ ఖర్చు పెడుతున్నారని, పవర్ తక్కువ డిస్ట్రిబ్యూటర్ లైన్స్ మాత్రం ఎక్కువ.. నీళ్ల లేవుకానీ పైపులు వేసుకుని కూర్చున్నట్లు ఉంది కేసీఆర్ పద్ధతి అని ఎద్దేవా చేశారు.

### కెసిఆర్ ఓ బోడ మల్లన్న లెక్క

బచ్చన్నపేట మండల కేంద్రంలో జరిగిన మాట ముచ్చట కార్యక్రమంలో షర్మిల మాట్లాడుతూ ఎనిమిదేళ్లుగా సీఎం కేసీఆర్ ఆడింది ఆట పాడింది పాట అని, అందుకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు పూర్తిగా లొంగిపోయి అధికార పక్షంతో కుమ్మక్కయ్యాయని ఆరోపించారు. ప్రజా సమస్యలు తీర్చడంలో వారు విఫలమయ్యారన్నారు. ప్రజల సమస్యలు తీర్చడానికి వైఎస్ఆర్ ప్రతి పథకాన్ని మళ్లీ అద్భుతంగా అమలుచేస్తామన్నారు. కేసీఆర్‌కు ఓట్లతో పని, కేసీఆర్ బోడమల్లన్న లెక్క అరచేతిలో బంగారు తెలంగాణ అని చూపించారని ఆరోపించారు. బీఆర్‌ఎస్‌పార్టీ అకౌంట్‌లో 860కోట్లు ఉన్నాయని, కేసీఆర్ కమీషన్‌లు, ఆయన బిడ్డ లిక్కర్ స్కాంలు, కొడుకు రియల్ ఎస్టేట్ చేస్తున్నారని ఆరోపించారు.

# వ్యవసాయ రుణాల మాఫీకి కట్టుబడి ఉన్నాం

## ● మంత్రి నిరంజన్‌రెడ్డి స్పష్టీకరణ

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని లక్ష రూపాయలలోపు వ్యవసాయ రుణాలను మాఫీ చేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి స్పష్టం చేశారు. అసెంబ్లీలో ఆదివారం ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్ సభ్యుడు పి వీరయ్య అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ రాబోయే రోజుల్లో రూ. 36 వేల నుండి రూ. 90 వేల వరకూ ఉన్న వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తామన్నారు. ఇందుకు 2023-24 బడ్జెట్‌లో రూ. 6,385 కోట్లను కూడా కేటాయించినట్లు చెప్పారు. రుణ మాఫీ నిమిత్తం మొత్తం 21.556.64 కోట్ల రూపాయల మేర అవసరం అవుతాయని అంచనాగా చెప్పారు. ఇప్పటి వరకూ 36 వేల రూపాయల లోపునకు సంబంధించి 5.42 లక్షల మంది రైతుల వ్యవసాయ రుణాలను మాఫీ చేసినట్లు వెల్లడించారు. కాగా 2014లో



ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని 35.31 లక్షల మంది రైతులకు సంబంధించి రూ. 16,144 కోట్ల చొప్పున వ్యవసాయ రుణాలను మాఫీ చేసినట్లు చెప్పారు.

### కొల్లాపూర్‌లో మామిడి మార్కెట్

రాష్ట్రంలోని కొల్లాపూర్‌లో మామిడి మార్కెట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి నిరంజన్‌రెడ్డి తెలిపారు. మామిడి కాయల మార్కెట్‌పై సభ్యులు హర్షవర్ధన్ రెడ్డి, మొహిద్దీన్, డి చిన్నయ్య అడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొల్లాపూర్, వ్యవసాయ మార్కెట్ యార్డులో ఒక కొత్త మామిడి మార్కెట్‌ను ప్రకటించడం జరిగిందన్నారు. ఉత్తర తెలంగాణలోని జగిత్యాల, నిర్మల్ తదితర జిల్లాల్లో పండించే మామిడికి మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు గాను మార్కెట్ యార్డు పరిధిలో 12 గుంటల విస్తీర్ణం కేటాయించామని తెలిపారు. వీటి పనులను త్వరలోనే చేపడతామని పేర్కొన్నారు. జరుగుతుందని చెప్పారు.

# 5 రోజులపాటు కొనసాగిన మండలి బడ్జెట్ సమావేశాలు

## 5 బిల్లులకు ఆమోదం

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసనమండలి సమావేశాలు 5 రోజులపాటు కొనసాగినట్టు శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. బడ్జెట్ సమావేశాలు 17 గంటల పాటు సాగాయన్నారు. 10 షార్ట్ క్వశ్చన్స్‌పై చర్చించామని తెలిపారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా మొత్తం 47 మంది చర్చల్లో పాల్గొన్నారని చెప్పారు.

శాసనమండలి బడ్జెట్ సమావేశాల సందర్భంగా మొత్తం 5 బిల్లులను ఆమోదించినట్టు తెలిపారు. ఆదివారం సాయంత్రం 6.35 గంటలకు శాసనమండలి సమావేశాలను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్టు ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిన ప్రకటించారు.

### శాసన మండలి చీఫ్‌విఫ్‌గా భానుప్రసాదరావు

శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్‌గా బండ ప్రకాష్ ఎన్నిక పూర్తయిన తరువాత శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్‌విఫ్‌గా టి భానుప్రసాద రావును నియమించినట్టు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ విప్‌లుగా సుంకరి రాజు, పాడి కౌశిక్‌రెడ్డిలను నియమించినట్టు ప్రకటించారు.

# అన్నిరంగాల్లో అభివృద్ధిలో సాగుతోన్న తెలంగాణ

> ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఎపి
> ఆంధ్రప్రదేశ్ బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తోట చంద్రశేఖర్



ప్రసంగిస్తున్న ఆంధ్రప్రదేశ్ బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తోట చంద్రశేఖర్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధిలో ముందుకు సాగుతోందని, కాని పొరుగు రాష్ట్రమైన ఎపిలో మాత్రం అభివృద్ధి కుంటుపడిందని ఆంధ్రప్రదేశ్ బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ అన్నారు. తెలంగాణ నేటివిటి ఎంప్లాయిస్ వర్కింగ్ ఇన్ సిమాంధ్ర (టిఎస్‌ఈడబ్ల్యుఎస్‌ఎ) నాన్‌లోకల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్‌ఎల్‌టిఎ) సంయుక్త ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉద్యోగుల అంతరాష్ట్ర బదిలీలపై ఉమ్మడి సదస్సు టిఎస్ ఈడబ్ల్యుఎస్‌ఎ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది. తోట చంద్రశేఖర్ మాట్లాడుతూ మీ సమస్యలను సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఈ విషయంలో వినతిపత్రాన్ని కూడా ఇచ్చానన్నారు. సిఎం కెసిఆర్ కూడా సానుకూలంగా స్పందించారన్నారు. గడిచిన 9 సంవత్సరాల్లో తెలంగాణ అన్నిరంగాల్లో ముందుకు సాగుతోందని, వలసలు ఆగిపోయాయని, పోడు భూములు నేడు పచ్చదనంతో కళకళలాడుతున్నాయన్నారు. రెండు రాష్ట్రాలు భౌగోళికంగా విడిపోయినా ఎపితో పోలిస్తే తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా ముందంజలో ఉందని అన్నారు. ఎపిలో ఉద్యోగులకు జీతాలు సరైన సమయంలో రావడం లేదని, ఉద్యోగుల పరిస్థితి ఈ విధంగా ఉంటే సామాన్య ప్రజలు ఎన్ని కష్టాలు ఎదుర్కొంటున్నారో చెప్పనక్కర్లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు రావడంతో నిరుద్యోగ సమస్యలేదని, ఎపిలో కొత్త పరిశ్రమలు రాకపోవడంతో నిరుద్యోగులు వివిధ రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. మూడున్నర సంవత్సరాల్లో కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసుకుని కోటి ఎకరాలకు నీరు అందిస్తోందని, ఎపిలో పోలవరం ప్రాజెక్టు నేటికి పూర్తి కాలేదని విమర్శించారు. మంచి పాలనకు అందించే పార్టీలనే ఎన్నుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్‌ఎస్ నేతలు రావుల కిషోర్ బాబు, రమేశ్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి బి.అంజయ్య, మోమన్‌రావు, ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, డాక్టర్ శ్రీనివాస్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క రోజులో కరోనా కేసులు 124

### దేశవ్యాప్తంగా బాధితుల సంఖ్య 4,46,84,118

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 12:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 124 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,84,118 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,51,525మంది కోలుకోగా 1843 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,750కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,280కి చేరగా,79,88,777 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,107కి చేరింది.అందులో 67,57,280మంది కోలుకున్నారు.71,579మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,73.177చేరింది.అందులో 40,32,745 మంది కోలుకున్నారు.40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,723కి చేరింది. అందులో 35,56,626 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# ప్రధాని మోడీపై సిఎం కెసిఆర్ పిట్ట కథ

### సభలో నవ్వులే నవ్వులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 12:** దేశ ఆర్థిక దుస్థితిపై పార్లమెంట్‌లో చర్చ జరగాల్సి ఉందని,అయితే అలా జరగడం లేదని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రధాని మోడీకి వాస్తవాలు చెప్పకుండా పొగడ్తలతో సరిపెడుతున్నారని పేర్కొన్నారు. ఆయన కూడా వాటిని విని మురిసిపోతున్నారని ఎద్దేవా చేశారు. అన్నీ తెలిసే సమయానికి ఆయన మాజీ ప్రధాని అయిపోతారని విమర్శించారు. ఈ సందర్భంగా ఆసక్తికర కథను కెసిఆర్ చెప్పుకొచ్చారు. భారత దేశం 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ అవుతుందని పేర్కొన్నారు. అది చాలా తక్కువ అని, అభివృద్ధికి సూచిక అయిన తలసరి ఆదాయంలో భారత్ 138వ స్థానంలో ఉందని, బంగ్లాదేశ్,భూటాన్,శ్రీలంక కంటే మన తలసరి ఆదాయం తక్కువ అని, దేశ ఆర్థిక దుస్థితిపై పార్లమెంట్‌లో చర్చ జరగాల్సి ఉందన్నారు. కానీ అలా జరగట్లేదని, పైగా అక్కడ అందరూ మోడీని పొగుడుతున్నారని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో ఈ వ్యవహారం చూస్తేంటే నాకు ఒక కథ గుర్తుకు వస్తోందన్నారు. తిరుమల రాయుడనే రాజు ఉండేవాడు. దురదృష్టవశాత్తూ ఆయనకు ఒకటే కన్ను ఉండేది, ఈ విషయంలో ఆయన ఎప్పుడూ బాధపడుతుండేవాడు, అదే రాజ్యంలో ఒక కవి ఉండేవాడు. ఆయన పేదవాడు, అతడికి ఏవో సమస్యలు రాగా, రాజుగారి దగ్గర బహుమానం పొందాలంటే ఆయన్ను పొగడాలని అందరూ సలహా ఇస్తారు. కవికి అవసరం ఉంది కాబట్టి, ఇష్టం లేకపోయినా అన్నా తిగూడి హరుడవు.... అన్నా తినిగూడనప్పుడు అసుర గురుండవు. అన్నా తిరుమలరాయ కన్నొక్కటే లేదు గానీ, కౌరవపతివే అని కవిత్వం చెబుతాడు. అంటే భార్యతో ఉన్నప్పుడు నువ్వు మూడు కళ్ల శివుడవు,ఆయన భార్య రెండు కళ్లతో కలిపి మూడు కళ్లు కలిగినవాడని అర్థం.ఇక భార్యతో లేనప్పుడు నువ్వు రాక్షసుల గురువైన శుక్రాచార్యుడంతటి వాడివి. శుక్రాచార్యుడికి ఒక కన్ను మాత్రమే ఉంటుంది కదా. ఆ ఒక్క కన్ను కూడా లేకపోతే నువ్వేమైనా తక్కువ వాడివా కౌరవపతి' అంటే ధృతరాష్ట్రుడంతటి వాడివి' అని పొగుడుతాడు. ఇప్పుడు పార్లమెంట్‌లో ప్రధాని మోడీని ఉద్దేశించి ఇలాగే పొగుడుతున్నారు. మంచి పనులు చేయాలి. అభివృద్ధి చేయాలని చెప్పకుండా బాగుంది. బాగుంది అని చెబుతున్నారు. అన్నీ తెలిసే సమయానికి ఆయన మాజీ ప్రధాని అయి పోతారంటూ పేర్కొన్నారు.
మంచి ప్రదర్శన లేనప్పుడు కూడా అనవసరంగా పొగడటం మంచికి దారితీయదు అంటూ ప్రధాని మోడీపై కెసిఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ సందర్భంగా స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డితో సహా సభలో ఉన్న మంత్రులు,ఎమ్మెల్యేలంతా బాగా నవ్వారు.

# 'కాటేజీ డోనర్ స్కీమ్'తో 13 విశ్రాంతి గృహాల పునర్నిర్మాణం!



### కొండపై వేగంగా సాగుతున్న పనులు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల పుణ్యక్షేత్రం సందర్శనకు రోజు వారీగా లక్షమందివరకు వస్తున్న భక్తులు....వసతి కోసం దాదాపు 7 వేలపైగా గదులు.. 30వేల మందిభక్తులు పైచిలుకుదాటితేనే వసతి కష్టాలు ఇదీ తిరుమలకొండపై ఇప్పుడు ఎదురవుతున్న ప్రధాన సమస్య. కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థమ్ రోజువారీగా వస్తున్న సామాన్యభక్తుల సంఖ్య అనూహ్యంగా రెట్టింపవుతోంది. భక్తుల సంఖ్యకు తగ్గట్లు తిరుమల కొండపై నూతన భవనాలు నిర్మించేందుకు ఎట్టి పరిస్థితులు అనుకూలంగా లేవు. పర్యావరణహితం కోరి కొండను కాంక్రీట్‌జంగిల్‌గా మార్చకూడదనే విషయంపై హైకోర్టు ఇచ్చిన నిబంధనలు అమలులో ఉన్నాయి. ఈ నేపథ్యంలో కొండపై సిఆర్‌ఓ, ఎంబిసి, కౌస్తుభం, పద్మావతి విచారణ కార్యాలయాల పరిధిలో ఉన్న కాటేజీ గదులు,విశ్రాంతి గృహాల గదులు, అతిథిగృహాలు మరమ్మతులు 116కోట్ల రూపాయలతో అధునీకరించారు. ఇంకా కొన్ని దాతల సహకారంతో నిర్మించిన, ప్రస్తుతం పాతబడిన కాటేజీలను, విశ్రాంతి గృహాలను ఆధునీకరించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకోసం ఇప్పటికే "కాటేజీ డోనర్ స్కీమ్" క్రింద ఆసక్తి వున్న దాతలను ఆహ్వానించారు. ప్రస్తుతం తిరుమలలో మరో 13 వరకు పాత విశ్రాంతి గృహాల పునర్నిర్మాణం పనులు చేపట్టేందుకు దాతలు టెండర్లు దాఖలు చేశారు. హెచ్‌విడిసిలోని ఒకాటేజీ నిర్మాణానికి రికార్డుస్థాయిలో దాదాపు 21కోట్లరూపాయలకు టెండర్ వేశారు.
ఇంకా కొన్ని విశ్రాంతి గృహాలకు, కాటేజీల ఆధునీకరణకు 5.50కోట్ల రూపాయల నుంచి 12కోట్ల రూపాయల వరకు పలువురు టెండర్లు వేసి టిటిడికి విరాళాల రూపంలో అంద జేశారు. హెచ్‌విడిసిలోని 493,496 కాటేజీలతో బాటు మరో ఏడు కాటేజీల పునర్నిర్మాణానికి టిటిడి టెండర్లు ఆహ్వానించింది. టెండర్లు వేసిన దాతలు మొత్తం విరాళాలను నెలరోజుల్లోపు టిటిడికి చెల్లించాలి. కాటేజీ డోనర్ స్కీమ్ క్రింద నిర్మాణం పూర్తిచేసిన భవనంలో ఓ గదిని దాతకు కేటాయిస్తామని టిటిడి ప్రకటనచేసింది.
గతనెలలో తిరు మలలో ఆప్కాన్స్ సంస్థ ఓ అతిథిగృహాన్ని ఆధునీక రించి 12గదులను టిటిడికి అప్పగించింది. ఈ విశ్రాంతి గృహం భక్తులకు అందుబాటులోకి వచ్చింది. ఇప్పటికే తిరుమలలోని నారాయణగిరి విశ్రాంతి గృహాలు, ఎస్వీ విశ్రాంతి గృహం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, ప్రజాప్రతి నిధులు, ఐఎఎస్, ఐపిఎస్ కేడర్ అధికారులు వారివారి కుటుంబసభ్యులతో వచ్చినపుడు బసచేసే స్పెషల్‌టైప్ విశ్రాంతి గృహాల గదులను అన్ని సదుపాయాలతో టిటిడి ఆధునీకరించింది.
ఈ విశ్రాంతి గృహాల గదుల అద్దెను కూడా టిటిడి పెంపుదలచేసిన విషయం విదితమే. ఇంకా తిరుమలలో సామాన్యభక్తులేగాక విఐపిలుబసచేసే సూరాపురంతోట(ఎస్‌పిటి)విశ్రాంతి గృహాల గదులు కూడా ఆధునీకరించాలని భక్తులు కోరుతున్నారు. ఈ గదుల్లో కొన్నిట్లో మంచాలు,పడకలు బాగలేకపోవడం, కొన్ని గదుల్లో నీరు లీకేజీ అవుతున్నట్లు భక్తుల ఫిర్యాదు.
ఈ నేపథ్యంలో రానున్న రెండు నెలల్లో మరో కొన్ని విశ్రాంతి గృహాలు ప్రారంభానికి నోచుకోనున్నాయి.తిరుమలలో ఉన్న గదుల్లో 2వేల వరకు ఆన్‌లైన్‌లో భక్తులు బుక్‌చేసుకునే వీలుకల్పించారు. మిగిలిన గదుల్లో కొన్ని ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు బుక్‌చేసుకున్న భక్తులకు కేటాయిస్తున్నారు. మిగిలిన గదులన్నీ అధికశాతం సామాన్యభక్తులకే కేటాయించేలా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రతిరోజూ వసతి కల్పన విభాగానికి సూచనలు ఇస్తుంటారు.

# జనాభా గణన ఎందుకు చేపట్టడం లేదు?

### ప్రధానిని ప్రశ్నించిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 12:** దేశంలో జనాభా గణన ఎందుకు చేపట్టడం లేదని సిఎం కెసిఆర్ కేంద్రాన్ని అడిగారు. అసెంబ్లీలో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఎందుకు జనాభా గణన చేపట్టడం లేదని ప్రశ్నించారు. దీని వెనుక కారణం ఏమిటీ? అని నిలదీశారు. రెండు సార్లు ప్రపంచ యుద్ధాలు వచ్చినా జనాభా గణన ఆపలేదని, దానికి ఉండే ప్రాధాన్యం దృష్టాన్య గణన ఆపలేదన్నారు. గణన జరిగితే ఇండ్లు ఎవరికి ఉన్నాయ్. దేశం పరిస్థితి,ప్రజల పరిస్థితి తెలుస్తుందని పేర్కొన్నారు. గణన చేపడితే వాళ్ల బండారం బయటపడుతుందని జరుపడం లేదన్నారు. కుల గణన చేపట్టాలని బీసీ కులాలు అడుగుతున్నాయని, ఎందుకు లెక్కించడం లేదని ప్రశ్నించారు. ఎస్సీలు 15శాతం అని చెప్పారని, కానీ అది ఇప్పుడు 16.50శాతం నుంచి 17శాతాన్ని మించిపోయిందని తెలిపారు. కొన్ని రాష్ట్రాల్లో 19శాతం దాటిపోయిందని,జనాభా గణన లేకుండా ఏ దేశమైనా పరిపాలన చేస్తుందా? ప్రణాళి కాబద్ధమైన పరిపాలన జరగాలంటే జనగణన తప్పనిసరి అని తెలిపారు. చీకట్లోకి మోడీ ప్రభుత్వం బాణం కొడుతుందని, మేం చెప్పిందే లెక్క అన్నట్లు వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇదేనా భారతదేశాన్ని నడిపే పద్ధతి? దీనిపై ప్రజలు ఆలోచించాలి అని పేర్కొన్నారు.

# నిరూపించేందుకు మేం సిద్ధం, రాజీనామాకు కెసిఆర్ రెడీనా?

### బిజెపి చీఫ్ బండి సంజయ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 12:** అసెంబ్లీలో సిఎం కెసిఆర్ చెప్పిన మాటలన్నీ అవాస్తవాలేనని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. కెసిఆర్ చెప్పినవి అబద్దాలేనని నిరూపించేందుకు తాము సిద్దంగా ఉన్నామని, రాజీనామాకు ఆయన సిద్దమా అని సవాల్ విసిరారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం రాత్రి మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పవిత్రమైన శాసనసభలో సిఎం అబద్దాలతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారని ఆయన వ్యాఖ్యలతో అసెంబ్లీ మలినమైందన్నారు. సభలో కేవలం ప్రధాని మోడీని తిట్టే పనే పెట్టుకున్నారని, బడ్జెట్ మీద కెసిఆర్ ఒక్క మాట మాట్లాడలేదన్నారు. కానీ ప్రధానితో పోల్చుకున్నారని, సభలో లేని వ్యక్తి గురించి మాట్లొడొచ్చా? ఆయన అలా మాట్లాడుతుంటే స్పీకర్ అయినా ఆపాలి కదా? ఇప్పటికీ వందసార్లు రాజీనామా చేస్తానన్నారు. ఆయన మాట్లాడినవన్నీ అబద్దాలే, వాటిని నిరూపించేందుకు తాము సిద్దంగా ఉన్నామని తెలిపారు.రాజీనామాకు కెసిఆర్ సిద్దమా? డేట్,టైం ఫిక్స్ చెయ్,కెసిఆర్ అబద్దాలు చూసి ప్రజలు నవ్వుతున్నారు. మూడేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ మూడో స్థానంలోకి వెళ్తోందని, మరి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏంటీ? ఎందుకు అప్పుల పాలైంది? కృష్ణా నది మీద ప్రాజెక్టులు ఎందుకు కట్టట్లేదని ప్రశ్నించారు. సింగరేణిని ప్రైవేట్ పరం చేయనని ప్రమాణం చేస్తారా? సింగరేణి డబ్బులతో బిఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలు నడుస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఇతర రాష్ట్రాలకు ఎందుకు వలస వెళుతున్నారు. మర్చిపోయి పదే పదే ఈటల పేరు ప్రస్తావించి ఉంటారు పేర్కొన్నారు. ప్రాజెక్టుల నుంచి భూముల అమ్మకం వరకు అంతా అవినీతి ఉందని, మోడీ ప్రభుత్వం 150 దేశాలకు వ్యాక్సిన్ ఎగుమతి చేసిందన్నారు. తెలంగాణతో నీకు తెగతెంపులు అయ్యాయని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశావని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని బండి సంజయ్ విమర్శలు గుప్పించారు.



## జగ్గయ్యపేటలో జాతీయ మెగా లోక్‌అదాలత్‌లో 1560 కేసులు పరిష్కారం

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో 1560 కేసులు పరిష్కారించారు. లోక్ అదాలత్ ఇన్‌ఛార్జి చైర్మన్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి శోభారాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు యర్ర మాసు ధనుంజయ, పలువురు న్యాయవాదులు, పోలీసు అధికారులు, బ్యాంకుల, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. 1526 క్రిమినల్ కేసులు, 7 సివిల్ కేసులు, 16 బ్యాంక్ రికవరి కేసులు, 3 ఎక్సైజ్ కేసులు, 5 చెక్‌బౌన్స్ కేసులు, 3 మనోవర్తి కేసులు పరిష్కరించి రూ.21,42,870 చెల్లింపజేసినట్లు సిబ్బంది వివరించారు.

# శివరాత్రికి సిద్ధమవుతున్న శతాబ్ది చరిత్ర గల ఆలయం



జెడ్డంగి భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో అన్ని శైవక్షేత్రాలు మహ శివరాత్రి ఉత్సవాలకు సిద్ధమవుతున్నాయి. 18 సం.తరువాత శనివారం రోజున మహాశివరాత్రి, మాసశివరాత్రి, శనిత్రయోదశి ఒకే రోజున రావడం విశేషం. జెడ్డంగి గ్రామంలో ఏకరాతి గృహలో భూమి నుండి ఉద్భవించి స్వయంభూ వెలసిన భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఆలయానికి శతాబ్ధ చరిత్ర ఉంది. ఈఆలయానికి సమీపంలో ప్రవహిస్తున్న వాగుకు మదేరు అని పిలుస్తారు. సర్‌ఆర్థర్ కాటన్ జీవిత చరిత్రపై 1975 సం.ముద్రించి పుస్తకంలో ముఖ్య దేవాలయాలు ప్రస్తావించారు.
64 దేవాలయాల్లో జెడ్డంగి ఆలయ ప్రస్తావనలో ఈప్రాంతంలో మాండవ్యముని సంచరించడం వలన వాగుకు 'మదేరు' అని పేరు వచ్చిందని స్పష్టంగాఉంది. రంపచోడవరం ఐటిడిఏద్వారా గుర్తించి ప్రముఖ పర్యాటక కేంద్రాల్లో ఈఆలయం గుర్తింపు పొందింది. సంతాన, కుటుంబ, ఆర్థిక అనేక సమస్యలుతో ఉన్నవారు ఈఆలయంలో పూజలు చేయడంతో సమస్యలు తీరుతున్నట్లు భక్తులు వెల్లడిస్తున్నారు. కోరిన కోర్కెలు తీర్చే దేవుడుగా భక్తులు ప్రగాడ విశ్వాసం. విశాఖ శారదాపీఠం స్వామిజీ, ఎమ్మెల్యేలు, యంపిలు ఈ ఆలయానికి దర్శించి పూజలను చేయడం జరిగింది. మహాశివరాత్రి సందర్భంగా నాలుగురోజులుపాటు ఉత్సవాలు జరపడానికి ఆలయకమిటీ ఏర్పాటు చేస్తు న్నారు. మొదటిరోజు రాత్రి జెడ్డంగి పురవీధులు గుండా భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఊరేగింపు జరుగుతుంది. ఇప్పటివరకూ పల్లకీలో స్వామి ఊరేగింపు జరిగేది.
ఈఏడాది ఆలయ ధర్మకర్త కుటుంబీకులుచే ఊరేగింపుకు రథాన్ని సిద్ధం చేస్తున్నారని కమిటీ అన్నారు. మొదటిరోజు అన్నదానంకు ఆలయ ధర్మకర్త కొంగర బాబ్జీదొర కుటుంబీకులు ఏర్పాటు చేస్తున్నారు. రెండు రోజులు కూడా భక్తులు అన్నదానం చేయనున్నట్లు ఆలయకమిటీ తెలిపారు. ఈకార్యక్రమంలో కమిటీ పెద్దలు శింగిరెడ్డి రామకృష్ణ, కొంగర మురళీకృష్ణ, గణజాల తాతారావు, శింగిరెడ్డి రవి, బదిరెడ్డి శ్రీధర్, వాశంశెట్టి గంగాధర్, తోట దుర్గాప్రసాద్, శింగిరెడ్డి సురేష్, గుడివాడ రాజేష్, దొంగర శ్రీనివాస్, వీరమళ్ళ సత్య నారాయణ పలువురు పాల్గొన్నారు. మండలంలో వాతంగి, రాజవొమ్మంగి, గొబ్బిలమడుగు, లబ్బర్తి, కిర్రాబు, అమ్మిరేకుల, వంచంగి కుంతీదేవి ఆలయాలు మహాశివరాత్రి పూజలకు సిద్ధమవుతున్నాయి. ఆలయాల కమిటీల ఆద్వర్యంలో భక్తులకు సౌకర్యాలను ఏర్పాట్లు చేస్తున్నారు.

# విజయవాడ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా డా.కె బాబ్జి

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ వైఎస్సార్ హెల్త్ యూనివర్శిటీ వైస్ చాన్సలర్‌గా డాక్టర్ కె.బాబ్జి నియమి తుల య్యారు. ఆయన కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజీ పూర్వపు ప్రిన్సిపల్‌గా వ్యవహరించారు. ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసారు. కె,బాబ్జి నియామకాన్ని రాష్ట్ర గవర్నర్,విశ్వవిద్యాలయం ఛాన్సలర్ గవర్నర్ విశ్వభూషణ్ హారిచందన్ ఇప్పటికే ఆమోదించారు. బాబ్జీ విశ్వవిద్యాలయం ఉప సంచాలకునిగా మూడేళ్లపాటు కొనసాగుతారు. ఈ నెల 9వతేదిన ప్రభుత్వం వీసీ ఎంపిక కోసం సెర్చ్ కమిటీని ఏర్పాటు చేసింది. ముగ్గురు వైద్యవిద్యా ప్రముఖులు డాక్టర్ బాబ్జి.డాక్టర్ శివరామరెడ్డి,డాక్టర్ పెద్దిరెడ్డి వెంకటసుధాకర్‌లతో పాటు మరో 25 మంది విశ్వ విద్యాలయ ఉప సంచాలక పదవి కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో డాక్టర్ బాబ్జిని సెర్చ్ కమిటీ ఎంపిక చేసింది. బాబ్జి కాకినాడలో నూర్యో సర్జరీ విభాగంలోను పనిచేసారు. డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో అకడమిక్ డీఎంఈగా. అనంతరం పదోన్నతిపై డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌గాను పనిచేసారు. కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా గత ఏడాది ఫిబ్రవరి28న పదవి విరమణ చేసారు.



# మోటారు సైకిళ్ల దొంగ అరెస్టు

### రూ.6 లక్షల విలువైన 11 మోటార్ సైకిళ్లు స్వాధీనం

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** మోటార్ సైకిళ్ల చోరీచేస్తూ వాటిని అమ్ముకుని జల్సాలకు అలవాటుపడిన మోపిదేవి గ్రామానికి చెందిన నిందితుడు పులి వెంకటేశ్వరరావును ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ పోలీసులు అరెస్ట్‌చేశారు. నిందితుడినుండి రూ.6లక్షల విలువైన 11 మోటార్ సైకిళ్లు స్వాధీనంచేసుకున్నారు. జగ్గయ్యపేట సిఐ అడపా నాగమురళి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నేరపరిశో ధన వివరాలను వెల్లడించారు. ఇటీవలి కాలంలో మోటార్‌సైకిళ్ల చోరీకి గురవుతున్న నేపథ్యంలో విజయవాడ సిటి పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా ఆదేశాలతో డిసిపి మేరిప్రశాంతి పర్యవేక్ష ణలో నందిగామ ఏసిపి నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సిఐ నాగమురళి, జగ్గయ్యపేట ఎస్ఐబి వెంకట రామారావు, సిబ్బంది కానిస్టేబుళ్లు హరి, సురేష్, లక్ష్మీనారాయణలతో ఒక బృందంఏర్పడి నేర పరిశో ధన చేశారు. జగ్గయ్యపేట, నల్గొండ, గుంటూరు, ప్రకాశం, మోపిదేవి, రొయ్యూరు తదితర ప్రాంతాల్లో నిందితుడు పులి వెంకటేశ్వరరావు మోటార్ సైకిళ్ల చోరీచేశాడు. దీంతో దర్యాప్తు విస్తృతం చెయ్యగా మొత్తం 11 మోటారు సైకిళ్లను గుర్తించి వాటిని స్వాధీనపర్చుకున్నారు. వీటి విలువ దాదాపు రూ.6 లక్షలు ఉంటుందని తెలిపారు.

# ప్రజాసేవకు అవకాశం పూర్వజన్మ సుకృతం



రైల్వేలో సీనియర్లను గౌరవప్రదంగా సత్కరిస్తున్న సీనియర్ డిపిఓ చౌహాన్

### సీనియర్ల సలహా సూచనలే తమకు శిరోధార్యం

### రైల్వేకార్మిక సంబంధాల ఉన్నతాధికారి చౌహాన్

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** మానవసేవయే-మాధవసేవగా భావించి, ఉద్యోగరూపంలో ప్రజాసేవచేసే అవకాశం రైల్వే పర్సనల్ బ్రాంచ్ సిబ్బందికి లభించడం పూర్వజన్మ సుకృతం అని ద క్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్ పేర్కొన్నారు. స్థానిక రైల్వే ఉన్నత పాఠశాలలో ఆదివారం రైల్వే పర్సనల్ బ్రాంచి ఆడంబరంగా నిర్వహించిన పూర్వ ఉద్యోగుల సమ్మేళన కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది. ఈసందర్భంగా సీనియర్ డిపిఓ చౌహాన్ మాట్లాడుతూ.. గత కొన్ని దశాబ్దాలుగా గుంతకల్లు రైల్వే డివిజన్‌లో పనిచేస్తున్న సిబ్బందితో తనకు సోదరభావ సంబంధం ఉందని, ప్రస్తుతం తాను గుంతకల్లు రైల్వే డివిజన్‌లో సీనియర్ డిపిఓగా నపిచేయడం అదృష్టంగా, ఆనందంగా ఉందన్నారు. ఆనందం ఎక్కడో ఉండదని ఎక్కడో ఉండదని బంధాల్లో, స్నేహ సంబంధాలలో మాత్రమే ఉంటుందని పలకరింపులు, ఆప్యాయత, అనురాగాలు లేకపోతే మనిషి జీవితం శూన్యం అని అన్నారు.
రెండు మూడు దశాబ్దాల సుదీర్ఘ కాలం అనంతరం కలుసుకున్న అలనాటి ఉద్యోగస్తులు తమ తమ యోగ క్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. కోవిడ్-19లో ప్రాణాలు కోల్పోయిన తమ సహచారులతో గల అనుబంధాలను స్మరించుకుంటూ వేదన భరిత హృదయాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రైల్వే కార్మిక సంబంధాల విభాగంలో పనిచేసి ఉద్యోగ విరమణ గావించిన అలనాటి తన సహచర అధికారులు డి.గురుప్రసాద్‌పాటు దాదాపు 65 మంది పర్సనల్ బ్రాంచి సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన ఘనంగా గౌరవప్రదంగా సత్కరించారు.
కార్యక్రమంలో పర్సనల్ బ్రాంచి అధికారులు సెల్వకుమార్, కిశోర్‌కుమార్ బరోసీ, జితేంద్ర, రైల్వే పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూధనరావు, అఖిల భారత రైల్వే పెన్షనర్స్ సమాఖ్య డివిజనల్ కార్యదర్శి సుంకప్ప, ప్రస్తుత సిబ్బంది మీనాకుమారి, విజయకళ, రాజేష్; అధిక సంఖ్యలో పర్సనల్ బ్రాంచిలో పనిచేసి ఉద్యోగ విరమణ గావించిన అలనాటి సీనియర్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూను సిఎం కెసిఆర్ స్ఫూర్తిగా తీసుకోవాలి

### సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 12:** దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూను స్పూర్తిగా తీసుకుని, సిఎం కెసిఆర్ అన్ని వర్గాల అభివృద్ధికి పాటుపడాలని సిఎల్పీ నేత భట్టి విక్రమార్క కోరు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ద్రవ్య వినిమయ బిల్లుపై జరిగిన చర్చల్లో మాట్లాడిన భట్టి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు గడ్డు పరిస్థితులు ఉండేవని గుర్తు చేశారు. నెహ్రూ చర్యలతో దేశం అభివృద్ధి చెందిందని అన్నారు. కేంద్రంలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం.. పేదల పొట్టకొట్టి పెద్దలకు పెడుతోందని ఆరోపించారు. పార్టీలకు అతీతంగా తెలంగాణ ఉద్యమంలో అందరూ పోరాడారని ఆయన గుర్తు చేశారు. సోనియాగాంధీ ఆలోచించి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ లక్ష్యాల్లో నిరుద్యోగం ఒక పెద్ద సమస్య అని అన్నారు. బడ్జెట్ ద్వారా తెలంగాణ ఉద్యమ లక్ష్యాలు నెరవేరాలని పేర్కొన్నారు. ప్రతి మండలంలో 3 కేజీ టూ పీజీ స్కూళ్లు ఏర్పాటు చేయాలని కోరారు. లౌకిక భావాలు కలిగిన నాయకత్వం దేశానికి కావాలని విద్వేష రాజకీయాలను తెలంగాణలోకి రానివ్వకూడదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కృష్ణా నదీ జలాలను ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. వైద్యానికి బడ్జెట్‌లో ఇంకా కేటాయింపులు పెంచాలని ఆయన సూచించారు.

# పాన్‌ఇండియా సెలబ్రిటీ క్రికెట్ లీగ్ (సిసిఎల్)

## ఈనెల 18నుంచి ప్రారంభం - పాల్గొననున్న 8 చలనచిత్ర పరిశ్రమలకు చెందిన స్టార్స్

దేశంలోనే అతిపెద్ద స్పోర్టైన్‌మెంట్ ఈవెంట్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్ (సిసిఎల్) సందడి మళ్లీ మొదలు కాబోతోంది. మనదేశంలో వినోదంకు రెండు ప్రధాన వనరులైన స్పోర్ట్స్, సినిమాలు.. ఈ రెండింటి యొక్క ప్రత్యేక కలయిక సిసిఎల్.. యావత్ దేశం దృష్టిని ఆకర్షిస్తూ ఈ సీజన్‌లో 8 వివిధ ప్రాంతాల నుంచి జట్లు పోటీపడబోతున్నాయ. రాయ్‌పూర్, బెంగళూరు, హైదరాబాద్, జోధ్‌పూర్, త్రివేండ్రం, జైపూర్ సహా ఆరు నగరాలు, 19 గేమ్‌లకు అతిథ్యం ఇవ్వనున్నాయి.. ప్రతిష్టాత్మక సిసిఎల్ కంప్ కింద జట్ల మధ్య జరుగుతుంది.. సల్మాన్ ఖాన్ బ్రాండ్ అంబాసిడర్‌గా




రితేష్ దేశ్‌ముఖ్ కెప్టెన్‌గా ముంబై హీరోస్, ఆర్య కెప్టెన్‌గా చెన్నై రైనోస్, వెంకటేష్ కో ఓనర్- అఖిల్ కెప్టెన్‌గా తెలుగు వారియర్స్, మనోజ్ తివారి కెప్టెన్‌గా బోజ్‌పురి దబాంగ్స్, మోహన్‌లాల్ కోఓనర్‌గా కుంచాకోబ బోపన్ కెప్టెన్‌గా కేరళ స్ట్రైకర్స్, బోనీకపూర్ ఓనర్‌గా జిసుసేన్ గుప్తా కెప్టెన్‌గా బెంగాల్ టైగర్స్, సుదీప్ కెప్టెన్‌గా కర్ణాటక బుల్డోజర్స్, సోనూసూద్ కెప్టెన్‌గా




పంజాబ్ దే షేర్. లీగ్‌లో 120 మందికి పైగా సినీ ప్రముఖులు పాల్గొంటున్నందున ఈ సీజన్ ప్రేక్షకులకు బాగా ఉత్సాహంగా ఉండబోతోంది.. బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి స్టేడియంలు మునుపటి సీజన్లలోప్రేక్షకులు పూర్తిగా హాజరయ్యారు. ఈ సీజన్‌లో మిగతా లొకేషన్స్‌లో కూడ ప్రేక్షకులు ఉత్సాహంగా చూడబోతున్నారు. 7 వేర్వేరు జీటీవీ నెట్‌వర్క్‌ల్లో మ్యాచ్‌లు ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి.. జీ అన్మోల్ సినిమా మొత్తం 19 సిసిఎల్ గేమ్‌లను ప్రసారం చేస్తుంది.. ముంబై హీరోల మ్యాచ్‌లు పిక్చర్స్ హిందీలో, పంజాబ్ దే షేర్ మ్యాచ్‌లు పీటిసి పంజాబీలో, తెలుగు వారియర్స్ మ్యాచ్‌లు జీ సినిమాలులో, చెన్నై రైనోస్ మ్యాచ్‌లు జీ తిరైలో, జీ బంగ్లాలో కర్ణాటతక బుల్డోజర్స్, భోజ్‌పురి ద బాంగ్స్, బెంగాల్ టైగర్స్ మ్యాచ్‌లు కేరళ స్ట్రైకర్స్ మ్యాచ్‌లు ఫ్లవర్స్ టీవిలో ప్రసారం కానున్నాయి.




## స్టార్ హీరోల న్యూలుక్ వైరల్



టాలీవుడ్ స్టార్ హీరో 'కింగ్' నాగార్జున తాజాగా ది ఘోస్ట్ చిత్రంతో ప్రేక్షకులను పలకరించారు. ఈసినిమా తర్వాత ఆయన తన తదుపరి చిత్రాన్ని ఇంకా ప్రకటించలేదు. ఇదిలా ఉంటే చాలా రోజుల తర్వాత కింగ్ నాగార్జు ఆదివారం నగరంలో పబ్లిక్‌గా కన్పించారు ఆయన తన కుమారులు నాగచైతన్య, అఖిల్‌తో కలిసి హైదరాబాద్ ఈ ప్రిక్స్ చూడటానికి విచ్చేశారు. పొడవాటి జుట్టు, గడ్డంతో నాగ్ సూపర్‌స్టైలిష్‌గా కన్పించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ఇపుడు సోషల్ మీడియాలో తెరవైరల్ అవుతున్నాయి. కాగా నాగ్ తదుపరి ప్రాజెక్టు వివరాలు త్వరలోనే వెల్లడికానున్నాయని సమాచారం.

## శంకర్ మూవీ కోసం చరణ్...




మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ తాజాగా ప్రముఖ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో ఓ చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే.. ఇందులో ఆయనకు జోడీగా కియారా అద్వానీ నటిస్తోంది.. శంకర్ సినిమా అంటే ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈసినిమా అనేక హంగులతో తెరకెక్కుతోంది కూడ.. అలాగే హీరోరామ్‌చరణ్‌ను డిఫరెంట్ లుక్స్‌లో దర్శకుడు ప్రజెంట్ చేయబోతున్నారని తెలుస్తోంది. వాటిలో చరణ్‌ను మంచి అల్ట్రా స్టైలిష్ లుక్‌లో కూడచూపించారు. నెక్ట్స్ చరణ్ లాంగ్ హెయిర్ పెంచి సినిమా చేశారు. కానీ ఇపుడు ఆయన తన హెయిర్ స్టైలిస్ట్ అలీం హకీమ్ కొత్త హెయిర్ స్టైల్ లుక్‌ని అయితే చరణ్ కోసం ప్రిపేర్ చేశారు.. దీన్ని కూడ తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసి తన సూపర్ డూపర్‌స్టార్ రామ్‌చరణ్‌ను సరికొత్త లుక్‌లో ప్రజెంట్ చేస్తున్నానని తెలిపారు. మరి ఈ లుక్‌లో రామ్‌చరణ్ మరింత స్టైలిష్‌గా కన్పిస్తున్నారు.. అంతేకాదు ఈ లుక్ ఫ్యాన్స్‌కు మంచికిక్ ఇస్తోంది కూడ..

## తాజా ప్రాజెక్టు కోసం హార్డ్‌వర్క్



టాలీవుడ్ స్టార్ హీరోల్లో ఒకరైన సూర్య ..తెలుగులో సైతం భారీ క్రేజ్‌ను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే.. గజినీ సినిమాతో తెలుగులో పెద్ద విజయం అందుకున్నారు. అక్కడి నుంచి మార్కెట్ ఏర్పరచుకున్నారు. తాజాగా శివ దర్శకత్వంలో తన కెరీర్‌లో 42వ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. భారీయాక్షన్ డ్రామా మూవీగా రూపొందుతోంది. ఈ సినిమాలో ఆయనకు జోడీగా దిశాపటానీ నటిస్తున్నారు. కోలీవుడ్‌కు చెంది ప్రముఖ నటులు కూడ ఇందులో కన్పించ బోతున్నారు. ఈచిత్రం స్టూడియో గ్రీన్ సంస్థపై ఎంతో భారీ వ్యయంతో ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది.. ఈచిత్రానికి సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది.. 2023 ద్వితీయార్థంలో ఈసినిమా రిలీజ్ అయ్యే అవకాశం కనపడుతోంది. ఇక ఈ మూవీలోని తనపాత్ర కోసం సూర్య జిమ్‌లో కసరత్తులుచేస్తున్న వీడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.. హార్డ్‌వర్క్ , డెడికేషన్‌కు సూర్య నిజమైన ఉదాహరణ అంటూ స్టూడియో గ్రాన్ తన సోషల్‌మీడియాలో పోస్ట్‌చేసింది.. ఈ వీడియోకు అభిమానులు ఫిదా అవుతున్నారు.

## 'రావణాసుర' తాజా సమాచారం



మాస్ మహారాజా రవితేజ హీరోగా లేటెస్ట్‌గా ఆ నటించిన రెండు చిత్రాలు కెరీర్‌లో బ్యాక్‌టుబ్యాక్ బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్లుగా నిలిచాయి.. దీంతో ఫుల్‌ఫామ్‌లో ఉన్నారా యన.. ఇక తన తదుపరి ఇంటెన్స్ థ్రిల్లర్ మూవీ 'రావణాసుర' రాబోతోంది.. ఈసినిమాను దర్శకుడు సుధీర్ వర్మ తెరకెక్కించారు. షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. మరోవైపు ఇంట్రెస్టింగ్ అప్‌డేట్స్ ఇస్తోంది.. కాగా మేకర్స్ ఇపుడు మరో ఆప్‌డేట్‌ను అందించారు. సోమవారం ఉదయం 10.08 గంటలకు మరో సరికొత్త అప్‌డేట్‌ను తాము రివీల్ చేస్తున్నట్టు నిర్మాణ సంస్థ అభిషేక్ పిక్చర్స్ ప్రకటించింది.. ఈచిత్రంలో ఆరుగురు భామలు హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రం ఏప్రిల్ 7న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ మేరకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## 'బిగ్ స్నేక్ కింగ్'



యెలూరి సురేంద్రరెడ్డి సమర్పణలో బుద్ధ భగవాన్ ఫ్రై.లిలో వస్తున్న సినిమా బిగ్ స్నేక్ కింగ్. మార్చి 3న ప్రపంచ వ్యాప్తం గా రిలీజ్ అవుతున్న ఈసినిమా ట్రైలర్ లాంచ్ వేడుకను ఈనెల 14న నిర్వహిస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. ఈచిత్ర కథాంశం గమనిస్తే. చైనాలోని ఒక గ్రామంలో లీ కొంత మంది గ్రామస్థులను అక్రమ తవ్వకాల కోసం ఒక గుహ దగ్గరికి తీసుకువెళ్తారు. అయితే వారి కారణంగా వందేళ్లుగా నిద్రపోతున్న అతిపెద్దపాము అనూహ్యంగా నిద్రలేస్తుంది.. ఆ గ్రమస్థులు తప్పించుకునే సమయంలో, లీ మాత్రమే బ్రతికి బయటపడతాడు.. కొన్ని రోజుల తర్వాత ఆ పెద్దా పామును తరిమికొట్టటానికి గ్రామపెద్దలు యాగాలు చేయటం ప్రారంభిస్తారు. అపుడు మహారాజు కుమారుడు చెంగ్ ఆ గ్రామానికి వచ్చి వారికి సహాయం చేస్తాడు. లీ కుమార్తె మింగ్ యు కూడ అతనితో కలిసి సహాయం చేస్తుంది. వారిద్దరూ పెద్ద పామును గ్రామస్తుల నుంచి మళ్లించి డైమమైట్‌తో చంపేస్తారు.భూమిపై ప్రాణికి హాని చేయకూడదని గ్రామస్థులందరూ ప్రతిజ్ఞ చేస్తారు.

## ఓటిటిలోకి రాబోతున్న బ్లాక్‌బస్టర్



'నటసింహ' నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన బ్లాక్‌బస్టర్ మూవీ వీరసింహారెడ్డి. ఈ చిత్రంలో శృతిహాసన్ హీరోయిన్‌గా నటించింది.. దర్శకుడు గోపీచంద్ మలినేని తెరకెక్కిం చారు. ఈచిత్రం బాలయ్య కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. మురళి శర్మ, వైర్సటైల్ నటి వరలక్ష్మీశరత్‌కుమార్, కన్నడ స్టార్‌నటుడు దునియా విజయ్ విలన్‌రోల్‌లోనటించారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై రూపొందింది. ఈ మూవీ ఇపుడు థియేట్రికల్ రన్‌ను కంప్లీట్ చేసుకుని ఓటిటి లోకి వచ్చేందుకు సిద్ధమైంది.. ఈసినిమా అఫీషియల్ స్ట్రీమింగ్ హక్కులు డిస్నీప్లస్ హాట్‌స్టార్ కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే.. ఇందులో అయితే ఈచిత్రం స్ట్రీమింగ్‌కు సిద్ధమైనట్టు హాట్‌స్టార్ అనౌన్స్ చేసింది.. ఈ ఫిబ్రవరి 23న స్ట్రీమింగ్ కానుందని అధికారికంగా ప్రకటించారు.



## పాత్రలోంచి బయటకు రావటానికి 2,3 రోజులు పట్టింది

టాలీవుడ్ అందాల భామ రాశీఖన్నా..అందం, అభినయంతో తనదైన స్టైల్‌లో మూవీస్ చేస్తూ కెరీర్‌లో దూసుకుపోతోంది. తెలుగు,తమిళ, హిందీ చిత్రాల్లో నటిస్తోంది..ఇక ఈ భామ సోషల్‌మీడియాలో నిత్యం చురుగ్గానే ఉంటూ అభిమానులకు టచ్‌లో ఉంటుందనే సంగతి తెలిసిందే. నిత్యం హాట్ ఫొటోలను షేర్‌చేస్తూ అభిమానులకు ఒకింత అందాల విందు వడిస్తూనే ఉంటుంది. తాజాగా ఈ బ్యూటీ ఫర్జీ అనే వెబ్‌సిరీస్‌లో చాలా అందంగా కన్పించింది.. అంతేకాదు రొమాన్స్ సీన్స్‌లో అలరించింది.ఇపుడు ఈ వెబ్‌సిరీస్‌కు సంబంధించిన సీన్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి..ఈ సిరీస్ గురించి ఆమె స్పందించింది కూడ.. ఈ సిరీస్‌లో మేఘ అనే ప్రభుత్వ అధికారిపాత్రలోనటించానని, ఇది ఛాలెంజింగ్ క్యారెక్టర్ అని పేర్కొనాన్రు. ఈరోజుల్లో కెరీర్ సక్సెస్‌ఫుల్‌గా సాగాలంటే కష్టమైన టాస్క్‌లు చేయాలని, అందుకే ఈసిరీస్ కోసం తాను కొత్త విషయాలను నేర్చుకోవాల్సి వచ్చిందని తెలిపారు. ఫర్జీలో నటించేటపుడు వరుసగా16 రోజులు మేఘ పాత్రనుషూట్ చేయటం జరిగిందని, తర్వాత నేను పాత్రలోంచి బయటకు రావటానికి రెండుమూడ్రోజులు పట్టిందని పేర్కొంది.

## కష్టపడితే మంచి ఫలితం



టాలీవుడ్ స్టార్ భామ సమంత రూత్ ప్రభు ఇటీవల మాయోసైటిస్‌తో బాధపడిన సంగతి తెలిసిందే. దీంతో ఆమె కొన్ని నెలలుగా వైద్యులచే చికిత్స తీసుకుంటున్నారు. తన హెల్త్‌పై తాజాగా అప్‌డేట్ అందించారామె.. ప్రస్తుతం తాను మాయాసైటిస్ నెలవారీ చికిత్స ఐవీఐజి లో భాగంగా చికిత్సకు సంబంధించి సెషన్‌కు హాజరైనట్టు తెలిపారు. దానిని తన సోషల్‌మీడియాలో ఒక పోస్ట్ షేర్ చేస్తూ న్యూ నార్మల్ అని పేర్కొన్నారు. ఈ థెరపీ ద్వారా ఇమ్యూనిటీ సిస్టమ్ మరింతగా బలపడటంతోపాటు ఇకపై ఎటువటి ఇన్ఫెక్షన్‌తో కూడిన వ్యాధుల బారిన పడకుండా ఆమె చికిత్స తీసుకుంటున్నారు. దాదాపు 2 నుంచి 4 గంటలపాటు సమయం పట్టే ఈచికిత్సను సమంత ప్రస్తుతం ఇంట్లోనే తీసుకుంటున్నారు.. దీంతోపాటు ఆమె వ్యాయామం ఏమాత్రం మానలేదు.. కష్టపడాలని, కష్టం అని తెలిసినా విడవకుండా కష్టపడితే మంచి ఫలితం తప్పక ఉంటుందని ఆమె మరో పోస్ట్‌లో పేర్కొన్నారు.ఇదిలా ఉండగా తమ అభిమాన హీరోయిన్ ఇపుడు చాలా వరకు కోలుకుంటున్నారని ఆమె ఫ్యాన్స్ సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

## రాఘవ లారెన్స్ 'రుద్రుడు' ఫస్ట్ సింగిల్



మల్టీ టాలెంటెడ్ రాఘవ లారెన్స్ హీరోగా కతిరేసన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ థ్రిల్లర్ రుద్రుడు.. ఈచిత్రం రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఫైవ్‌స్టార్ క్రియేషన్స్ ఎల్ఎల్‌పి ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.. కతిరేశన్ సమర్పిస్తున్నారు. ఈచిత్రంలో రాఘవలారెన్స్ సరికొత్తగా ట్రాన్స్ ఫార్మ్ అయ్యారు.. ఇప్పటికే విడుదలైన రుద్రుడు టీజర్‌కు మంచి స్పందన వస్తోంది.. మ్యూజిక్ ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ ఫస్ట్‌సింగిల్ ప్రాణాన పాటలే పాడుతుంది.. అనే పాటను ఆదివారం విడుదల చేశారు.. ఫుట్ ట్యాపింగ్‌గా ప్రజెంట్ చేశారు. దరన్‌కుమార్ ఈ పాటను ఎక్స్‌ట్రార్డినరీగా రీక్రియేట్ చేశారు, రాకేందు మౌమౌళి ఈ పాటకు అందించిన సాహిత్యం ఆకట్టుకుంది.. ఈ పాటలో లారెన్స్ డ్యాన్స్ మూవ్స్ మెస్మరైజ్ చేశాయి. ఈచిత్రంలో శరత్‌కుమార్ కీలకపాత్రలో నటిస్తున్నారు. లారెన్స్ సరసన ప్రియాభవాని శంకర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఏప్రిల్ 14న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది..

## యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ : 'మిస్టర్ కింగ్' యూనిట్

ప్రముఖ దర్శకురాలు, దివంగత విజయనిర్మల మనుమడు శరత్‌కుమార్ హీరోగా , శశిధర్ చావలి దర్శకత్వంలో తెరకెక్కిన యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మిస్టర్ కింగ్.. హన్వికక్రియేషన్ బ్యానర్‌పై బిఎన్‌రావు నిర్మించారు. యశ్విక విష్కల , ఊర్వీ సింగ్ హీరోయిన్‌గా నటించారు. మణిశర్మ సంగీతం అందించారు. ఈచిత్రంలో పాటలు ఇప్పటికే సూపర్‌హిట్ అయ్యాయి.. అలాగే టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈనెల 24న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబో



తోంది.. ఈనేపథ్యంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. శరత్‌కుమార్ మాట్లాడుతూ, మణిశర్మగారు ఇచ్చిన సంగీతం అద్భుతంగా ఉంటుందన్నారు. ఈచిత్రాన్ని ఈనెల 24న విడుదల చేస్తున్నామని తెలిపారు. ఈచిత్రం కోసం యూనిట్ హార్డ్‌వర్క్‌చేసిందన్నారు. నిర్మాత ఎక్కడా రాజీపడకుండా నిర్మాంచారన్నారు. ఇది తనకు మొదటి చిత్రంగా తెలిపారు. అందరి సహకారం అందించారని, ప్రేక్షకులు ఈచిత్రాన్ని ఆదరించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. దర్శకుడు శశిధర్ మాట్లాడుతూ, ఆత్మగౌరవం ఉన్న ప్రతి అబ్బాయి, చూడాల్సిన సినిమా అన్నారు. ఆడపిల్ల ఉన్న ప్రతి కుటుంబం చూడాల్సిన చిత్రమన్నారు. సినిమా ప్రమోషన్స్‌కు మంచి స్పందన వస్తోందన్నారు. కార్యక్రమంలో యశ్విక నిష్కల, ఊర్వీసింగ్, బిఎన్‌రావు, డిఓపి తన్వీర్, రాజ్‌కుమార్, తదితరులు మాట్లాడారు.

# చెక్క పాత్రల శుభ్రత



ఆరోగ్యం, ట్రెండ్.. కారణమేదైనా వంట కోసం చెక్కతో తయారుచేసిన పాత్రలు, గరిటెలు ఉపయోగించడం ఇప్పుడు కామనైపోయింది. అయితే వీటి వాడకం ఎంత సులువో.. వీటిని శుభ్రం చేయడం అంత కష్టం. ఎందుకంటే ఈ పాత్రలపై ఉండే అతి సూక్ష్మ రంధ్రాల్లోకి చేరిన నూనె క్రమంగా జిడ్డుగా మారి బ్యాక్టీరియాను సులభంగా ఆకర్షిస్తుంది. తద్వారా మన ఆరోగ్యానికీ నష్టం. మరోవైపు పాత్రల నాణ్యతా తగ్గిపోతుంది. మరి, అలా జరగకుండా ఉండాలంటే.. చెక్కతో తయారుచేసిన పాత్రలు, గరిటెల్ని శుభ్రం చేసేటప్పుడు కొన్ని చిన్న చిన్న చిట్కాలు పాటించాలంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి..



- పాత్రలపై పేరుకున్న జిడ్డైనా, మరకైనా త్వరగా వదలగొట్టాలంటే.. వాటిని కాసేపు వేడి నీళ్లలో నానబెడతాం. చెక్క పాత్రల్ని శుభ్రం చేయడానికీ ఈ చిట్కాను పాటించచ్చంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో వేడి నీళ్లలో డిష్‌వాషింగ్ లిక్విడ్/సోప్ వేసి తయారుచేసిన మిశ్రమంలో వీటిని కాసేపు నానబెట్టాలి. ఆ తర్వాత కడిగేస్తే జిడ్డుదనంతో పాటు దుర్వాసనలు కూడా తొలగిపోతాయి.
- చెక్క పాత్రలపై పదార్థాల అవశేషాలకు సంబంధించిన మరకలు పడితే అంత సులభంగా పోవు. ఇలాంటప్పుడు వెనిగర్, నీళ్లు. ఈ రెండూ సమపాళ్లలో తీసుకొని.. ఆయా పాత్రల్ని రాత్రంతా నానబెట్టాలి. ఉదయాన్నే శుభ్రం చేసి పొడిగా తుడిచేస్తే సరిపోతుంది.
- బేకింగ్ సోడా కూడా చెక్క పాత్రల్ని శుభ్రం చేయడంలో సమర్థంగా పనిచేస్తుంది. ఈ క్రమంలో వాటిపై కాస్త బేకింగ్ సోడా చల్లి.. కొద్దిగా నిమ్మరసం పిండాలి. ఆపై మృదువుగా ఉండే స్క్రబ్బర్‌తో రుద్దితే.. అవి సులభంగా శుభ్రమవుతాయి.
- కొన్నిసార్లు చెక్క పాత్రలు శుభ్రం చేశాక కూడా జిడ్డుగా కనిపిస్తాయి. అలాగని వాటిని వదిలేస్తే వాతావరణంలోని దుమ్ము, బ్యాక్టీరియా చేరి అనారోగ్యపూరితంగా తయారవుతాయి. ఇలాంటప్పుడు వాటిపై కాస్త బరకగా ఉన్న




ఉప్పు చల్లి.. సగానికి కట్‌చేసి నిమ్మ ఎక్కతో రుద్దాలి. తద్వారా నిమ్మలోని ఆమ్ల గుణాలు చెక్క పాత్రల్లోని జిడ్డుదనాన్ని తొలగించడంతోపాటు.. సువాసననూ వెదజల్లుతాయి.
- నిమ్మరసం కలిపిన వేడి నీళ్లలో చెక్క పాత్రల్ని అరగంట పాటు నానబెట్టినా చక్కటి ఫలితం ఉంటుంది. తద్వారా పదార్థాల అవశేషాల కారణంగా వాటి నుంచి వచ్చే దుర్వాసనలు తొలగిపోతాయి. అలాగే అవి ఎక్కువ కాలం మన్నుతాయి కూడా.
- శాండ్ పేపర్‌తో చెక్క పాత్రల్ని మరింత సమర్థంగా శుభ్రం చేయచ్చంటున్నారు నిపుణులు. దీంతో పాత్ర లపై రుద్దడం వల్ల. వాటిపై ఉండే అతి సూక్ష్మమైన రంధ్రాల్లో ఇరుక్కున్న పదార్థాల అవశేషాలు సులభంగా తొలగి పోతాయి. అలాగే పాత్రలు మరింత మృదువుగానూ తయారవుతాయి.
- చెక్క పాత్రల్ని శుభ్రం చేశాక.. వాటిపై కాస్త హైడ్రోజెన్ పెరాక్సైడ్ చల్లడం వల్ల వాతావరణంలోని బ్యాక్టీరియా, క్రిములు చేరకుండా జాగ్రత్తపడచ్చు. అయితే తిరిగి వాటిని వాడే ముందు శుభ్రం చేసుకోవడం మర్చిపోవద్దు.
- చెక్క పాత్రలు/గరిటెలు ఎక్కువ కాలం మన్నాలంటే.. శుభ్రం చేశాక వాటిపై కాస్త నూనె రాయడం మంచిది.
- వీటిని చేత్తోనే శుభ్రం చేయాలి. డిష్‌వాషర్లో వేయడం వల్ల అవి విరిగిపోయే అవకాశం ఎక్కువ.
- అలాగే వీటిని తడిగా ఉన్నప్పు ర్యాక్‌లో భద్రపరచం వల్ల వాటిపై ఫంగస్ పెరిగే ప్రమాదం ఉంటుంది. కాబట్టి పొడిగా తుడిచి.. గాలికి పూర్తిగా ఆరాకే అల్మరాలో సర్దేయడం ఉత్తమం. ❑

# శ్రీలంక రుచులతో 'శరణార్థి' వంటకాలు




జననీ జన్మభూమిశ్చ అంటారు.. అలాంటి పుట్టి నూరినీ, నేలనీ విడిచి.. ప్రాణాలు గుప్పిట పట్టుకుని, పసి పిల్లలతో, ఖాళీ కడుపులతో శ్రీలంక నుంచి వచ్చిన శరణార్థులు వారంతా! ఆకలి విలువ వీళ్లకంటే ఎవరికి ఎక్కువ తెలుసు? అందుకేనేమో నోరూరించే తమ శ్రీలంక రుచులతో అందరి కడుపు నింపే ప్రయత్నం చేస్తున్నారీ మహిళలు. దేశంలో తొలి 'రెఫ్యూజీ రెస్టరంట్'ని నిర్వహిస్తున్న మహిళల విశేషాలివీ..

వేడివేడి ఇడియాప్పం.. జోడీగా మటన్‌కూర పుట్టు, కొబ్బరిపాలు, ఉల్లిపాయలు, నిమ్మరసంతో చేసిన సొధీ వంటకం, ఆ పక్కనే కొబ్బరిపాలతో హల్వా ఇలా చెప్పుకొంటూపోతే సీఫుడ్, చికెన్ వెరైటీలూ కలిపి 30 రకాల వంటకాలు ఉంటాయి. వేటి ఘుమఘుమలు వాటివే. ఎర్ర బియ్యంతో చేసిన వంటకాలు మరీ ప్రత్యేకం. ఇంతకీ ఈ రెస్టరంట్ ఎక్కడా అంటారా? తమిళనాడు తూత్తుకుడి నగర పరిధిలోని శరణార్థుల శిబిరాల ప్రాంతంలో ఉంటుందీ 'ఒలై పుట్టు' రెస్టరంట్. శ్రీలంక సంప్రదాయ వంటకం పేరిది. పొరుగుదేశం శ్రీలంక నుంచి పొట్టచేత పట్టుకుని, ఖాళీ కడుపులతో వచ్చి.. 11 మంది మహిళలు చేసిన చక్కని ప్రయత్నం ఇది.



**వలస జీవితాల్లో వెలుగు...** కొన్ని నెలల క్రితం తూత్తుకుడి సముద్రతీరంలో ఓ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. అందులో ఓ స్టాల్‌ని శరణార్థ మహిళలకు ఇచ్చారు. వాళ్ల చేసిన వంటకాల రుచులకు ఫిదా అయిన సిఎం స్టాలిన్ సోదరి, ఎంపి కనిమొళి.. 'ఈ రుచులు భలే ఉన్నాయి. శిబిరాల్లో వీరిచేతే రెస్టరంట్ తెరిపిస్తే బాగుంటుంది' అన్నారు. అనుకుందే తడవు ఓ భవనం నిర్మితమైంది. రెస్టరంట్ పెట్టడానికి కావాల్సిన నిధులని యునైటెడ్ నేషన్స్ హై కమిషనర్ ఫర్ రెఫ్యూజీ (యూఎన్‌హెచ్‌సిఆర్) అందించింది. శరణార్థుల హక్కుల కోసం పోరాడే 'ఆర్గనైజేషన్ ఫర్ ఈలం రెఫ్యూ జీస్ రిహాబిలిటేషన్ (ఆఫర్)' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎంపికలు నిర్వహించి.. ప్రతిభ చూపిన 11మందిని రెస్టరంట్ నిర్వహణ కోసం తీసుకున్నారు. ప్రముఖ చెఫ్‌లతో ప్రత్యేక శిక్షణ ఇప్పించారు.

**తెగించారు.. సాధించారు...** .. ఉదయం 8.30 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకూ క్షణం తీరిక లేకుండా ఉంటారు. ఒలైపుట్టు నిర్వహించే మహిళలు. వంటలు, వడ్డింపు, నిర్వహణ వ్యవహారాలన్నీ సమర్థంగా చూస్తూ, అతిథులకు ఏ లోటూ రాకుండా చేస్తున్నారు వీరికి నాయకత్వం వహిస్తున్న వాసంతీ కోకిలాదాసన్. '1990లో తప్పనిసరి పరిస్థితుల్లో మాదేశం విడిచి రావాల్సి వచ్చింది. ఇక్కడికొచ్చాకే పెళ్లి చేసుకున్నా. ముగ్గురు పిల్లలు. వాళ్ల పోషణ కోసం శరణార్థుల శిబిరంలోనే ట్యూషన్లు చెప్పేదాన్ని. వచ్చే రూ.5 వేలు సరిపడక ఇబ్బంది పడుతున్నప్పుడే మాకీ అవకాశం వచ్చింది. మా సత్తా నిరూపించుకోగలుగుతున్నాం' అంటారామె సంతోషంగా. 'శ్రీలంక నుంచి వచ్చేటప్పుడు నా ఒడిలో 9నెలల బిడ్డ ఉంది. పడవ సముద్రం మధ్యలో ఉండగా తోటివారు మమ్మల్ని వదిలేసి పారిపోయారు. ఆ తర్వాత భద్రతా దళాలు మమ్మల్ని రామేశ్వరం సమీపంలోని శిబిరానికి తరలించాయి. ఆకలితో, భయంతో.. పసిబిడ్డని ఎత్తుకుని బిక్కుబిక్కుమంటూ వచ్చా. ఎన్నో రోజులు అన్నమే దొరకలేదు' అంటూ గతాన్ని గుర్తు చేసుకున్న రోహిణి ఇప్పుడెంతో మందికి ఆకలి తీరుస్తున్నారు. ఇంచుమించు ఇలాంటి గాథలే కృష్ణవేణి, కావేరీ, గౌరి, భువనవి కూడా.



'రాష్ట్రవ్యాప్తంగా.. 102 క్యాంపుల్లో 59వేల మంది శరణార్థులు ఆశ్రయం పొందుతున్నారు. వీళ్లని చూసిన చాలామంది మాకూ అటువంటి అవకాశం ఇవ్వమని అడుగుతున్నారు. వారికి అండగా ఉండేందుకు అన్ని క్యాంపుల్లోనూ ఇలాంటి రెస్టరంట్లను మహిళలతోనే తెరిపించనున్నాం' అంటున్నారు శరణార్థుల కోసం పనిచేస్తున్న ఆఫర్ సంస్థకు చెందిన రత్నరాజసింగం.

**ఇదీ ప్రత్యేకం..** ఇక్కడ ఎర్రబియ్యంతో చేసిన శ్రీలంక, భారతీయ వంటకాలని ప్రత్యేకంగా వండి వారుస్తారు. ప్రభుత్వ ధరలకే టిఫిన్, రెండుపూటలా భోజనాలు అందిస్తున్నారు. నాణ్యత, రుచి కోసం.. మిరపపొడి, మసాలాలు వంటివి బయట నుంచి కొనకుండా స్వయంగా తయారు చేస్తున్నారు. స్వయం సహాయ బృంద సభ్యులుగా ఉన్న వీరంతా రోజుకు రూ.15వేల దాకా సంపాదిస్తున్నారు. ❑

## చెలి చిట్కా

ఇడ్లీలకి మినప్పప్పు రుబ్బుతున్నప్పుడు పావుకిలో పప్పుకి అరచెంచా మెంతులు వేసి రుబ్బితే ఇడ్లీలు మృదువుగా వస్తాయి. ❑

# హెయిర్ వాష్ జాగ్రత్త



ఈ తరహా సిండ్రోమ్ పార్లర్‌లో హెయిర్ వాష్ చేయించుకునే టప్పుడు మాత్రమే కాదు.. దంత పరీక్షలు చేయించుకునేటప్పుడు, టెన్నిస్ ఆడే క్రమంలో, కొన్ని రకాల యోగాసనాలు చేసేటప్పుడు, మధుమేహం-హైపర్‌టెన్షన్.. వంటి అనారోగ్యాలున్నప్పుడు, వంశపారంపర్యంగా.. ఇలాంటి సందర్భాల్లో కూడా ఈ సమస్య తలెత్తచ్చంటున్నారు నిపుణులు. అందుకే ముందు నుంచే కొన్ని జాగ్రత్తలు పాటించడం ఉత్తమం అని చెబుతున్నారు. అవేంటంటే..

- మెడను ఎక్కువ సమయం వెనక్కి వంచే పనులు, హెయిర్ వాష్‌లు, మసాజ్‌లకు దూరంగా ఉండడం మంచిది.
- ఒకవేళ పార్లర్లో హెయిర్ వాష్, ఇతర సౌందర్య చికిత్సలు చేసేటప్పుడు మెడను ఎక్కువసేపు మంచాల్సి వస్తే.. దాన్ని సౌకర్యవంతమైన సపోర్ట్‌ని అందించడం, మధ్యమధ్యలో సాధారణ స్థితికి వచ్చి రిలాక్సవడం.. వంటివి చేయడం తప్పనిసరి.
- తలస్నానానికి మరీ వేడిగా, మరీ చల్లగా కాకుండా.. గోరువెచ్చగా ఉండే నీళ్లను ఉపయోగించాలి.
- పైనపేర్కొన్న అనారోగ్యాలున్న వారు ఈ విషయంలో మరింత జాగ్రత్తపడడం మంచిది. ❑

# పిల్లల కోసం తీర్మానాలు !

కొత్త సంవత్సరం వస్తోందనగానే.. ఈ ఏడాది కారు కొనాలని, ఇల్లు కొనాలని, వేరే ఉద్యోగానికి మారాలని ఏదైనా చెడు అలవాటు మానేయాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని.. ఇలా ఎన్నో తీర్మానాలు చేసుకోవడం మామూలే. ఈ క్రమంలో పేరెంట్స్ తమ కోసమే కాదు.. పిల్లల కోసం కూడా కొన్ని తీర్మానాలు తీసుకుని, వాటిని వారి చేత అమలు చేయించాలంటున్నా నిపుణులు.

**ఆరోగ్యం కోసం....** మీ కొత్తేడాది తీర్మానాల జాబితాలో ఆరోగ్యాన్ని చేర్చుకునే ఉంటారు కదూ..! మరి మీరు ఎంతగానో ప్రేమించే మీ చిన్నారుల ఆరోగ్యం కోసం కూడా ఈ ఏడాది కొన్ని తీర్మానాలు చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా వారికి అర్థమయ్యేలా కొన్ని విషయాలను చెప్పాలి. ● ప్రతి రోజూ ఆహారంలో పండ్లను తీసుకోవడం అలవాటు చేయాలి. ● బయట దొరికే చిరు తిండ్లను తినకుండా కంట్రోల్ చేయాలి. ● ఉదయం బ్రేక్‌ఫాస్ట్ చేయడం వారికి ఇప్పటి నుంచే అలవాటు చేయాలి. ● ఫోను, టివి చూసే సమయాన్ని తగ్గించాలి. ఒక నిర్ణీత సమయంలో మాత్రమే వివిధ గ్యాడ్జెట్స్‌ను వాడేలా ప్రోత్సహించాలి.



**కొత్తవి నేర్పించాలి....** ఈ ఏడాది చిన్నారుల కోసం పెద్దలు తీసుకోవాల్సిన తీర్మానాల్లో ఇదీ ఒకటి. మనిషి నిత్యం ఏదో ఒకటి నేర్చుకుంటూనే ఉండాలి. ఇది పెద్దలకే కాకుండా చిన్నారులకు కూడా వర్తిస్తుంది. మరీ ముఖ్యంగా చిన్నతనంలో వారు ఏదైనా కొత్తది నేర్చుకోవడానికి ఎక్కువగా ఆసక్తి చూపిస్తుంటారు. కాబట్టి వారికి ఏదో ఒక ఒకత్త నైపుణ్యాన్ని నేర్పించండి. మీకు నేర్పించే సమయం లేకుంటే ఆన్‌లైన్‌లో అయినా ట్రై చేయండి.

**నైతిక విలువలు....** కేవలం స్కూల్, హోం వర్క్, హాబీలు అనే కాకుండా మీ చిన్నారులకు నైతిక విలువలను కూడా నేర్పించండి. దానికి ఈ కొత్త సంవత్సరాన్నే నాందిగా భావించండి. అంతేకాదు.. వారిలో కాస్త సేవ గుణాన్ని కూడా ఇప్పటి నుంచే అలవాటు చేయండి. ఏదైనా ఇతరులతో పంచుకునే గుణాన్ని అలవాటు చేయండి. భవిష్యత్తులో ఇది వారికి ఎంతో ఉపయోగపడుతుందని గుర్తించండి. అలాగే వారికి ఇప్పటి నుంచే కొన్ని విలువల గురించి అర్థమయ్యేలా విడమరిచి చెప్పండి.

**మంచి అలవాట్లు...** ఇదేవిధంగా కొత్తేడాదిలో మీ చిన్నారులకు కొన్ని మంచి అలవాట్లను నేర్పించడాన్ని కూడా ఒక తీర్మానంగా తీసుకోండి. ఉదాహరణకు ఎక్కడ చూసినా కాలుష్యం పెరుగుతోన్న క్రమంలో మీ చిన్నారులకు మొక్కల పెంపకాన్ని అలవాటు చేయండి. ఒక మొక్కను నాటి దాని బాధ్యతను వారికే అప్పగించండి. ప్రతి రోజూ నీళ్ల పోయడం అలవాటు చేయండి.ఆ మొక్క ఎదిగే తీరు చూసే చిన్నారి సంతోషానికి అవధులు లేకుండా పోతాయి. ఇది వారి ఆలోచనలలోనూ మంచి మార్పునకు దారి తీస్తుంది. కాబట్టి ఇలాంటి ఏదో ఒక మంచి అలవాటును కొత్త సంవత్సరంలో వారికి పరిచయం చేయండి.

**ఇది మీ కోసమే !** బిజీబిజీ పరుగుల జీవితంలో పక్కవారిని పట్టించుకునే తీరిక కూడా లేకుండా పోతోంది. భార్యాభర్తలిద్దరూ ఉద్యోగం చేసే కుటుంబాల్లో ఇది మరీ ఎక్కువగా కనిపిస్తోంది. ఇక కాస్త సమయం దొరికిందంటే చాలు.. ఫోన్లు, ల్యాప్‌టాప్‌లతో గడిపేస్తున్నారు. ఈ సంవత్సరం నుండి మీ చిన్నారితో సాధ్యమైనంత ఎక్కువ సమయం కేటాయించాలనే తీర్మానాన్ని తీసుకోండి. ❑

# పనస హల్వా



**కావాల్సినవి :** పనస తొనలు-పది, బెల్లం తురుము-అర కప్పు, కొబ్బరి తురుము - ముప్పావు కప్పు, నెయ్యి-రెండు పెద్ద చెంచాలు, డ్రైఫ్రూట్స్-గుప్పెడు, యలకుల పొడి - చెంచా.

**తయారీ :** పనస తొనలను మిక్సీలో వేసి గుజ్జు చేసి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు బాణలిలో నెయ్యి వేడిచేసి డ్రైఫ్రూట్స్‌ను వేయించి పక్కన పెట్టుకోవాలి. ఇందులోనే పనస తొనల గుజ్జును వేసి చిన్నమంటపై కాసేపు వేయించాలి. మరో గిన్నెలో బెల్లం తురుము వేసి కొద్దిగా నీళ్ల పోసి కరిగించాలి. ఈ నీటిని వడకట్టి ఉడికించిన గుజ్జులో పోసి కలపాలి. దీనికి కొబ్బరి తురుము జత చేయాలి. మిశ్రమ దగ్గరగా అయ్యేవరకు కలుపుతూనే ఉండాలి. చివరగా డ్రైఫ్రూట్స్, యలకుల పొడి వేస్తే సరి. ❑

# బ్రిస్క్ వాక్‌లో జాగ్రత్తలు

బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు ఎలా నడుస్తున్నారన్నది చాలా ముఖ్యం. 'సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్' (సిడిసి) నిబంధన ప్రకారం నిమిషానికి 100 అడుగులు ఉండేలా బ్రిస్క్ వాక్ చేయాలి. దీన్ని కన్నా ఎక్కువ అడుగులతో బ్రిస్క్ వాక్ చేస్తే తప్పుగా బ్రిస్క్ వాకింగ్ చేస్తున్నారని గమనించుకోవాలి.

- నడిచేటప్పుడు చేతులను ఎక్కువగా ఊపుతూ నడుస్తుంటారు. అలా చేస్తే బ్రిస్క్ వాకింగ్ సరిగా చేయడం లేదని అర్థం. చేతులను ఎక్కువగా ఊపడం వల్ల నడక వేగం ఏమీ పెరగదు. అందుకే మీ శరీరం సెంటర్ లైన్‌ని చేతుల కదలికలు



దాటకుండా చూసుకోవాలి.బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు మోచేతులను 90 డిగ్రీల పొజిషన్‌లో ఉంచాలి. చేతులను బిగదీసినట్టు ఉంచకుండా రిలాక్సింగ్‌గా ఉంచాలి.
- బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు నడుమును అటు ఇటు తప్పుతుంటారు. ఫాస్ట్ రన్నింగ్ చేసేటప్పుడు అలా సహజంగా జరుగుతుంది. కానీ బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు మాత్రం అలా నడుమును ఇష్టమొచ్చినట్టు అటు ఇటు ట్విస్టు చేయకూడదు.
- బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు తల వంచుకుని నడిస్తే అటు ఇటు ట్విస్టు చేయకూడదు.
- బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు వెన్నుముకను నిటారుగా ఉంచామా లేదా అన్న దానిపై దృష్టిపెట్టాలి. వీపుగూనిగా పెట్టి ముందుకు వంగుతూ నడవొద్దు.
- బ్రిస్క్ వాక్‌లో కాళ్ల కదలికలు కూడా ముఖ్యమే. బొటనవేళ్లు ముందుకుపడేలా అడుగులు వేయాలి. కాలుపైకి ఎత్తి ముందుకు వేస్తూ హిప్ భాగం వద్ద తొడలు ఫ్లెక్సిబుల్‌గా పెట్టుకోవాలి. ▸ ఏటవాలు ప్రాంతంలో బ్రిస్క్ వాక్ చేసేటప్పుడు పాదాలను బ్యాలెన్స్ చేసుకోవాలి. వీపు భాగం నిటారుగా ఉంచాలి. చిన్న చిన్న అడుగులు వేస్తూ నడక వేగం తగ్గించాలి. మోకాళ్లను కొద్దిగా ముందుకు వంచాలి. ఇలా చేయడం వల్ల కీళ్లపై తక్కువ ప్రభావం పడుతుంది. బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు ఈ విషయాలను గుర్తు పెట్టుకుంటే మంచి ఫలితాలు పొందవచ్చు. ❑

# పంచారామాలు..

ఆధ్యాత్మికం





శివకేశవులకి భేదం లేదు. శివుడే విష్ణువు, విష్ణువే శివుడు. శివుడు ఎక్కడ ఉంటాడో విష్ణువు అక్కడే ఉంటాడు. విష్ణువు అక్కడే ఉంటాడు. విష్ణువు ఉన్నచోటే శివుడూ కొలువవుతాడు. శివకేశవుల్లోని ఆ ఏకత్వాన్ని తెలిపే క్షేత్రాలే పంచారామాలు.. శివాయ విష్ణు రూపాయ శివరూపాయ విష్ణవే శివస్య హృదయం విష్ణుర్విష్ణోశ్చ హృదయం శివః, అంటే శివుని రూపమే విష్ణువు, విష్ణువు రూపమే శివుడు. శివుడి గుండెల్లో కొలువైనది విష్ణువే. విష్ణువు హృదయమే శివుడి ఆవాసం. అన్న అర్థాన్ని చాటే ఈ శ్లోకం యజుర్వేదంలోనిది. పంచారామాలుగా మనం పిలిచే ఆ ఐదు క్షేత్రాల్లోనూ కొలువున్నది శివుడే. క్షేత్రపాలకుడు విష్ణువు. పైగా ఆ శివలింగాలన్నీ ఒకే లింగం నుంచి ఉద్భవించినవే. తారకాసురుడు పరమశివభక్తుడు. తపస్సు చేసి శివుడి ప్రాణలింగాన్ని వరంగా పొందిన గర్వంతో దేవలోకం పైకి దండెత్తి, ఇంద్రుణ్ణి ఓడిస్తాడు. దాంతో దేవతలంతా తారకాసురుణ్ణి సంహరించమని ఆ శ్రీమహావిష్ణువుని కోరగా, ఆ శ్రీహరి 'తారకుడు శివభక్తుడు. శివుడి ప్రాణలింగాన్ని పొందినవాడు. నేను వధించలేను. శివుణ్ణే ఆశ్రయించండి' అని చెప్పాడు. అప్పుడు దేవతలు శివుణ్ణి శరణు కోరగా 'నా ప్రియభక్తుడైన తారకుణ్ణి నేను చంపలేను. మిమ్మల్నీ కాదనలేను. కుమారస్వామి వధిస్తాడు' అని చెబుతాడు. అంతట ఆ షణ్ముకుడి దేవసేనకు సారథ్యం వహించి తారుడితో యుద్ధం చేశాడు. శక్తి ఆయుధంతో ఎన్నిసార్లు ఆ అసురుడి శరీరాన్ని ముక్కలుగా చేసినా మళ్లీ అతుక్కుపోతున్నాయి. ఏం చేయాలో తెలియని స్థితిలో ఉన్న కుమార స్వామికి శివుడు ప్రత్యక్షమై. 'కుమారా ఆందోళన చెందకు. తారకుడి కంఠంలో నా ప్రాణలింగం ఉన్నంతవరకూ అతను చనిపోడు. దాన్ని ముక్కలుచేయాలి' అని చెబుతాడు. అప్పుడు కుమారస్వామి ఆగ్నేయాస్త్రంతో ఆ లింగాన్ని ఐదు ముక్కలు చేయగా అవి కృష్ణా, గోదావరీ తీరాల్లో పడ్డాయి. ఓంకార నాదంతో అవి మళ్లీ ఏకమవబోతుండగా విష్ణు మూర్తి ఆదేశం మేరకు పడ్డ చోటే ఆ లింగ శకలాలను దేవతలు వెంటనే ప్రతిష్ఠించి ఆలయాలు నిర్మించారన్నది పౌరాణిక కథనం. అవే ద్రాక్షారామం, అమరారామం, క్షీరారామం, సోమారామం, కుమారారామాలు. ❑

# ఆరోగ్యానికి లెమన్ గ్రాస్



మనచుట్టూ కనిపించే మొక్కల్లో చాలావరకు మేలు చేసేవే ఉంటాయి. అలాంటి మొక్కల్లో ఒకటి లెమన్ గ్రాస్. ఇది ఎసెన్షియల్ ఆయిల్ రూపంలో దీన్ని తీసుకుంటారు చాలామంది. ఈ నిమ్మగడ్డిలో సీజనల్ జబ్బులతోపాటు హైబిపి, కేన్సర్ వంటి వాటిని కంట్రోల్ చేసే గుణాలు ఎన్నో ఉన్నాయంటారు. అందుకే రెగ్యులర్ డైట్ దీన్ని చేర్చుకోవాలంటున్నా న్యూట్రిషనిస్టులు..

ప్రయోజనాలెన్నో...
- లెమన్‌గ్రాస్‌లో విటమిన్ ఎ,బి,సి, ఫోలిక్ యాసిడ్, మెగ్నీషియం,ఐరన్, పొటాషియం, ఫాస్పరస్ కాల్షియం, మెగ్నీషియం, కాపర్‌వంటి ఎన్నో పోషకాలున్నాయి.
- రెగ్యులర్ దీన్ని తీసుకుంటే సీజనల్ వ్యాధులు నుంచి కాపాడుతుంది. జలుబు, దగ్గులని తగ్గిస్తుంది. ▸ డిప్రెషన్, ఒత్తిళ్ల నుంచి బయట పడేస్తుంది మూడ్ స్వింగ్స్‌ను మారుస్తుంది.
- కొలెస్ట్రాల్ తగ్గించడంలో కీ రోల్ పోషిస్తుంది. ▸ హైబీపిని కంట్రోల్‌లో ఉంచుతుంది.
- నిద్రలేమిని నివారించి బ్రెయిన్‌ను షార్ప్‌గా చేస్తుంది. ▸ నీటిని రెగ్యులర్ తాగితే మతిమరుపు తగ్గుతుంది. కాళ్లు, చేతుల కండరాలు బలంగా తయారవు తాయి. ▸ గ్యాస్ పెరిపోకుండా కంట్రోల్ చేస్తుంది.
- డైజేషన్ సిస్టమ్‌ను మెరుగు పరుస్తుంది.
- నిమ్మగడ్డి నూనె నొప్పుల నివారణకు బాగా పనిచేస్తుంది. ▸ పీరియడ్స్ రెగ్యులర్ వచ్చే నొప్పుల నుంచి రిలీఫ్ కలిగించడం లోనూ లెమన్ గ్రాస్ బాగా ఉపయోగపడుతుంది. ▸ గర్భిణీల్లో ఒత్తిడిని తగ్గిస్తుంది. తల్లీబిడ్డలను హెల్దీగా ఉంచడంలోనూ దోహదపడుతుంది.

**లెమన్ గ్రాస్ టీ తయారీ...** ఒక గిన్నెలో రెండు కప్పుల నీళ్ల పోసి, టీ పొడివేసి మరిగించాలి. ఈ నీళ్ల మరుగుతున్న టైంలోనే లెమన్ గ్రాస్ ముక్కలను (గ్రాస్‌ను పొడవుగా ఉంటే ముడిలా చుట్టి) టీ గిన్నెలో వేసి మరిగించాలి. ఈ నీళ్ల బాగా మరిగిన తర్వాత కప్పులోకి వడకట్టి తేనె కలపాలి. తేనె వద్దనుకుంటే నీళ్ల మరుగుతున్న టైంలోనే ఒక టీ స్పూన్ చక్కెర వేసుకోవచ్చు.ఈ నీళ్లకు అల్లాన్ని కూడా కలుపుకోవచ్చు. ❑




# మూడోటెస్టు వేదిక ధర్మశాలనుంచి మార్పు!

**ధర్మశాల:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలోభాగంగాభారత్ అస్ట్రేలియామధ్య జరిగే మూడో టెస్టు వేదిక మారుతోంది. ముందుగాప్రకటించిన షెడ్యూలుప్రకారం ధర్మశాల వేదికగా మార్చి ఒకటవ తేదీ ప్రారంబం కావాల్సి ఉంది. కానీ ఇటీవలే ధర్మశాల స్టేడియంలో భారీగా పనులుచేపట్టారు. అక్కడి తీవ్రవాతావరణపరిస్థితులను దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతోపాటు ఔట్‌ఫీల్డ్, పిచ్ఏరియాను పూర్తిగా మార్చేశారు. ఇప్పటికే చాలావరకూ పనిపూర్తయింది. కానీ పిచ్ ఔట్‌ఫీల్డ్‌ను ఇంకా పరీక్షించలేదు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ అంతర్జాతీయంగా ప్రతిష్టాత్మకమైన ట్రోఫీ కావడంతో బిసిసిఐ ఎలాంటి రిస్క్ తీసుకోవాలని భావించకుండా వేదికను మార్చాలని నిర్ణయించింది. అయితే మూడో టెస్టు ఏనగరంలోనిర్వహించాలన్న అంశంపై ఒక కొలిక్కిరాలేదు. ఇండోర్, రాజ్‌కోట్, విశాఖపట్టణం, ముంబయి నగరాలు బిసిసిఐ పరిశీలనలో ఉన్నాయి. నిర్మాణపనుల కారణంగాధర్మశాల స్టేడియంలో దేశవాళీ సీజన్‌మ్యాచ్‌లు కూడా నిర్వహించలేదు. హిమాచల్‌జట్టు తన హోంగ్రౌండ్‌మ్యాచ్‌లను నదౌన్‌లో ఆడింది. మూడో టెస్టు ప్రారంభించేలోగా స్టేడియం సిద్ధంచేసేందుకు హెచ్‌పిసిఏ పరుగులుపెట్టినా వర్షం ప్రమాదం నెలకొడంతో పనులు నిలిచిపోయే అవకాశం ఉంది. మూడో టెస్టులోగా అక్కడ దేశవాళీ క్రికెట్‌మ్యాచ్‌నిర్వహించి పిచ్, ఔట్‌ఫీల్డ్‌ను పరీక్షించే అవకాశం లేకపోవడంతో బిసిసిఐ మనసు మార్చుకుంది.

## నన్నెందుకు చూపిస్తావ్..
# ముందు రివ్యూ చూపించు
### కెమేరామెన్‌పై రోహిత్ అసహనం

**ముంబయి:** ఆస్ట్రేలియాతోజరిగిన తొలిటెస్టులో భారత్ ఇన్నింగ్స్ 132 పరుగులతేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. బోర్డర్ గావస్కర్‌ట్రోఫీలో టీమిండియా 1:0స్కోరుతో ఆధిక్యంలోనిలిచింది. మూడోరోజు ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో ఆసక్తికరమైన సంఘటన జరిగింది. ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో 17వ ఓవర్ అశ్విన్‌వేశాడు. ఈ ఓవర్‌లో బంతిని హ్యాండ్స్‌కాంబ్ డిఫెన్స్ ఆడే ప్రయత్నం చేసాడు. అయితే బంతి బ్యాట్‌కు తగలకుండా ప్యాడ్స్‌కు తగిలింది. దీనితో బౌలర్ అశ్విన్ ఎల్బీ కోసం అప్పీలుచేసాడు. అంపైర్ అది నాటౌట్ అని



తల ఊపాడు. దీంతో కెప్టెన్ రోహిత్‌శర్మ డిఆర్ఎస్‌కు వెళ్లాడు. ఈ సమయంలో కెమేరామెన్ అది ఔటా కాదా అని రీప్లేలను చూపించకుండా రోహిత్‌శర్మను స్క్రీన్‌పై చూపించాడు. దీనితో రోహిత్ అసహనానికి గురయి 'నన్నెందుకుచూపిస్తున్నావ్. ముందు రివ్యూ చూపించు' అని కెమేరామెన్‌వైపు చూస్తూ సీరియస్‌గా అన్నాడు. దీనితో పక్కన ఉన్న సూర్యకుమార్ యాదవ్, షమీ, అశ్విన్ నవ్వుకున్నారు. ఇందుకు సంబంధించిన విడియో సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఈరివ్యూలో హ్యాండ్‌కాంబ్ ఔట్ అయినట్లు తేలింది. మళ్లీ 17నుంచి భారత్ ఆసీస్‌జట్లమధ్య ఢిల్లీలో రెండో టెస్ట్ ప్రారంభం అవుతుంది.



# తొలిటెస్టులో స్టార్ క్రికెటర్లు అట్టర్‌ఫ్లాప్!

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టెస్టులో భారత్ జట్టు విజయం సాధించినా గాడిన పడిందని చెప్పలేం. బ్యాటింగ్‌లో రోహిత్ అక్షర్ , జడేజా మినహా ఎవ్వరూ పెద్దగా ఆకట్టుకోలేదు. ఆసీస్ బ్యాటర్లు కూడా తడబడటంతోనే భారత్ గెలిచింది. టీమిండియాలో కీలక ఆటగాళ్లు కూడా అట్టర్‌ఫ్లాప్ అయ్యారు. టెస్టు క్రికెట్‌లో టీమిండియా మిడిలార్డర్‌లో పంత్ కీలకంగా ఉండేవాడు. ఆతడిస్థానంలో సూర్యకుమార్‌ను తొలిటెస్టులో ఆడించినా దారుణంగా ఫెయిలయ్యాడు. కేవలం ఎనిమిదిపరుగులేచేసి లియన్ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. ఆతడికంటే గిల్ బెటర్ అన్న భావన వచ్చింది. ఇక సూపర్‌ఫామ్‌లో ఉన్న గిల్‌ను కాదని సీనియర్ బ్యాటర్‌గా రాహుల్‌ను జట్టులోకి తీసుకున్నారు. తొలిటెస్టులో అత్యంత ఘోరంగా విఫలం చెందాడు. అసలు గిల్ వంటివాడిని వదిలి రాహుల్‌ను ఎందుకు ఆడిస్తున్నారని చీఫ్‌సెలక్టర్ మాజీ క్రికెటర్ వెంకటేశ్‌ప్రసాద్‌లాంటివాళ్లు గట్టిగానే విమర్శించారు. శ్రీలంక సిరీస్‌లో రెండు సెంచరీలు బాదిన కోహ్లీ మళ్లీ ఫామ్ అందుకున్నాడనే అంతా భావించారు. టెస్టుక్రికెట్‌లోమ ఆత్రం ఆతడు ఎంతమాత్రం రాణించలేదు. బంగ్లాటెస్టులో ఫెయిలయినట్లే ఆసీస్‌పైనా కోహ్లీ విఫలం అయ్యాడు. రెడ్‌బాల్‌క్రికెట్‌లో స్పిన్‌ను ఎదుర్కొనేందుకు తంటాలుపడుతున్నాడు. అరంగేట్రం ఆటగాడు టాడ్‌మర్ఫీబౌలింగ్‌లో పెవిలియన్‌చేరాడు. రాహుల్‌తోపాటు కోహ్లీని కూడా జట్టులోనుంచి తీసేయాలని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

# ఫుట్‌బాల్‌మిక్స్ క్రికెట్ క్యాచ్
### సోషల్‌మీడియాలో వైరల్ అయిన అద్భుత క్యాచ్



**ముంబయి:** క్యాచ్‌విన్‌మ్యాచెస్ అనేపేరు క్రికెట్‌లో తరచుగా వినిపిస్తుంది. ఫీల్డర్ అద్భుత క్యాచ్‌తో మ్యాచ్‌ను మలుపుతిప్పిన సందర్భాలెన్నో ఉన్నాయి. ఇటీవలికాలంలో బౌండరీ లైన్‌వద్ద ఫీల్డర్లు కళ్లుచెదిరే క్యాచ్‌లు అందుకుంటున్నారు. ఒకప్పుడు బౌండరీదగ్గర ఎగిరి బంతిని అందుకుంటేనే అద్భుతం అనేవారు. ఈమధ్య ఫీల్డర్లు బ్యాలెన్స్ తప్పి బౌండరీ లైన్ దాటినప్పటికీ మళ్లీ ఒడుపుగా బంతిని అందుకుంటున్నారు. బిగ్‌బాష్ లీగ్‌లో ఓ ఫీల్డర్ బౌండరీ లైన్ బయటకు వెళ్లినా చాకచక్యంగా క్యాచ్ అందుకున్న తీరు అందరినీ ఆకర్షించింది. క్రికెట్‌రూల్స్‌ప్రకారం అది ఔటేనని గిల్‌క్రిస్ట్ లాంటి మాజీ క్రికెటర్లు కామెంట్రీ చెప్పారు. క్యాచ్‌ను తలదన్నేలా మరో ఫీల్డర్ సిక్స్‌ను క్యాచ్‌గా మలిచిన తీరు అందరినీ ఆశ్చర్యపరిచింది. జావెద్ అనే బౌలర్ బౌలింగ్‌లో మగురే అనే బ్యాటర్ బంతిని గాల్లోకి లేపగా అంతా సిక్స్ అనుకున్నారు. అమాంతం గాల్లోకి ఎగిరిన బంతిని ఫీల్డర్ అందుకున్నాడు. కానీ బ్యాలెన్స్ కంట్రోల్‌చేసుకోలేక కబౌండరీ లైన్ దాటాడు. ఈలోపే బంతిని గాల్లోకి విసిరాడు. తిరిగి బంతిని నేలను తాకేలోపే బౌండరీలైన్ ఆవల ఉన్న ఆతడు గాల్లోకి ఎగిరి బంతిని ఫుట్‌బాల్‌లా తన్నాడు. దీనితో బంతి మరోసారి గాల్లోకి ఎగిరి సమీపంలో ఉన్న ఫీల్డర్‌కు క్యాచ్‌కు వెళ్లింది. ఈ క్యాచ్ మనదేశంలోనే ఏదో క్లబ్‌గేమ్‌లో ఈ క్యాచ్ అయిందని సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్న ఈ క్యాచ్‌పై అందరూ పోస్టులుపెట్టారు. సచిన్ తెండూల్కర్‌సైతం ఫుట్‌బాల్ తెలిసిన ఆటగాడిని క్రికెట్‌లోకి దించారని వ్యాఖ్యలుచేస్తే ఫుట్‌బాల్ తెలిసిన క్రికెటరే ధోనీ మనకు ప్రపంచకప్ తెచ్చాడని మరొకరు వ్యాఖ్యానించారు.

# రెండో టెస్టులో ఆసీస్ జట్టులోకి కొత్త స్పిన్నర్

**ముంబయి:** నాగ్‌పూర్‌లో భారత్‌తోజరిగిన తొలిటెస్టులో ఓటమి పాలయిన ఆస్ట్రేలియా మిగిలిన మ్యాచ్‌ల్లో మళ్లీ ఓటమి పునరావృతంకాకుండా ఉండేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది. మొదటి టెస్టులో స్పిన్నర్లు కీలకపాత్రపోసించారు. మ్యాచ్‌లో మొత్తం 30 వికెట్లుపడితే అందులో 23 వికెట్లు స్పిన్నర్లు తీసినవే. సిరీస్‌లో మిగిలిన మ్యాచ్‌ల్లోను స్పిన్‌ప్రధాన అస్త్రంగా మారుతున్నఉడ్ల అంచనాకు వచ్చిన ఆసీస్ కొత్త స్పిన్నర్‌ను రంగంలోకి దింపుతోంది. తొలిటెస్టుకోసం తుదిజట్టులో చోటు దక్కని లెగ్‌స్పిన్నర్ మిచెల్ స్వెప్సన్‌స్థానంలో మరో ఎడమచేతివాటం మ్యాట్ కుహ్నెమాన్‌ను జట్టులోకి తీసుకుంది. ఈస్పిన్నర్ ఇప్పటివకూ అంతర్జాతీయ టెస్టుమ్యాచ్‌లు ఆడలేదు. నాలుగు వన్డేల్లో ఆరు, 36 టి20ల్లో 27 వికెట్లు తీసాడు. మొదటి టెస్టు ప్లేయింగ్ ఎలెవన్‌లో మిచెల్ స్వెప్సన్‌కు చోటు దక్కలేదు. ఇపుడు ఆతడి భార్య గర్భందాల్చింది. ఆమె బాగోగులకోసం స్వెప్సన్ బ్రిస్బేన్‌కు తిరిగి వెళ్లనున్నాడు. ఆతడిస్థానంలో ఇపుడు కుహ్నెమాన్ మిగిలిన మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటాడు. ఢిల్లీ టెస్టులో పిచ్‌స్పిన్‌కు అనుకూలంగా ఉంటే ఆమ్యాచ్‌లో నాథన్ లయన్ టాడ్‌మర్ఫీతోకలిసి కుహ్నెమాన్ స్పిన్ వేస్తాడని క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది. తొలిటెస్టులో విఫలం అయిన డేవిడ్ వార్నర్‌స్థానంలో ఫామ్‌లో ఉన్న ట్రావిస్ హెడ్‌ని రెండోటెస్టులో తుదిజట్టులోకి తీసుకుంటారని అంచనా.

# ప్రపంచమహిళాకప్ టోర్నీలో పాక్-భారత్ మహిళా జట్ల హోరాహోరీ పోరు




**కేప్‌టౌన్:** మహిళల టి20 ప్రపంచకప్‌లో భారత్ పాకిస్థాన్ జట్లు హోరాహోరీపోరాడుతున్నాయి. దక్షిణాఫ్రికాలోజరుగుతున్న మహిళల టి20 ప్రపంచకప్‌పోటీల్లో ఈ జట్ల మ్యాచ్‌పైనే ఇపుడు క్రికెట్‌ప్రపంచం దృష్టిసారించింది. గ్రూప్‌బిపోరులో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో టీమిండియా తలపడుతోంది. టాస్‌నెగ్గిన పాకిస్థాన్ బ్యాటింగ్‌ఎంచుకుంది. భారత్ టీమ్‌లో ఎడమచేతి వాటి స్పిన్నర్ రాధా యాదవ్‌మాయాజాలానికి పాకిస్థాన్ 68 పరుగులకే నాలుగు వికెట్లు నష్టపోయింది. 12.1వ ఓవర్‌లో రాధా బౌలింగ్‌లో రిచా ఘోష్‌కు క్యాచ్ ఇచ్చి పాక్ క్రికెటర్ అమీన్ 11 పరుగులవద్ద ఔట్ అయింది. 15 ఓవర్ల తర్వాత పాకిస్థాన్ మహిళలజట్టు స్కోరు 91/4గా మిగిలింది. ఈమ్యాచ్‌లో మన బౌలర్లు మంచి ఫైర్‌మీదున్నారు. దీప్తిశర్మ, రాధా యాదవ్, పూజావస్త్రాకర్ తలోవికెట్ తీయడంతో పాక్ 43 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో చిక్కుకుంది. వస్త్రాకర్ బౌలింగ్‌లో రిచాకు క్యాచ్ ఇచ్చి నదాధర్ డకౌట్ అయింది. మ్యాచ్‌లో 42పరుగులవద్ద పాక్‌జట్టులో మునీబా ఆలీ పెవిలియన్‌కు చేరింది. కాగా ఈ మ్యాచ్‌లో భారత వైస్‌కెప్టెన్ స్మృతి మంధాన ఆడటంలేదు. ఆసీస్‌తో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్ సందర్భంగా స్మృతిచేతివేలికి గాయం అయింది. స్మృతి స్థానంలో హార్లీన్ డియోల్ తుది జట్టులోకి వచ్చింది. ఈమ్యాచ్‌కు శిఖాపాండే కూడా దూరంగా ఉందని కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ టాస్ అనంతరం తెలిపారు.

# నిరుపయోగమవుతున్న 13 కోట్ల పాన్ కార్డులు


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** మన ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన వివరాలు తెలుసుకోవాలంటే పాన్‌కార్డు తప్పనిసరి. పాన్ బ్యాంకు ఖాతా తీయడం నుంచి ఆర్థిక లావాదేవీలు జరిపేందుకు




తప్పకుండా కావాల్సిందే. ఆధార్‌కార్డులాగానే పాన్ కార్డు కూడా ముఖ్యమైన డాక్యుమెంట్‌గా మారిపోయింది. దీనిని ఇన్‌కమ్ టాక్స్ డిపార్ట్‌మెంట్ జారీచేస్తుంది. అయితే పాన్‌కార్డును ఆధార్ కార్డుతో అనుసంధానం చేయాలని ఇప్పటికే కేంద్రంతో పాటు ఆదాయపు పన్ను శాఖ కూడా పదే పదే చెబుతూ వస్తోంది. ఇప్పుడు పాన్ కార్డు ఉన్నవారికి ఇది కీలక అప్‌డేట్. నిర్లక్ష్యం చేస్తే మీ పాన్‌కార్డు శాశ్వతంగా రద్దయ్యే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వం జారీచేసిన ఈ అత్యవసర నోటిఫికేషన్ జారీచేసింది. ఈ నోటిఫికేషన్ ప్రకారం కోట్లాది పాన్‌కార్డులు నిరుపయోగం కానున్నాయి. ఈ మేరకు సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సిబిడిటి) ఛైర్‌పర్సన్ నితిన్ గుప్తా మీడియా సమావేశంలో ఈ సమాచారం అందించారు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ తెలిపిన వివరాల ప్రకారం, దేశవ్యాప్తంగా ఉన్న 61 కోట్ల పాన్‌కార్డుల్లో ఇప్పటి వరకూ 48 కోట్ల మంది మాత్రమే తమ పాన్‌కార్డును ఆధార్‌తో అనుసంధానం చేశారు. ఇంకా 13కోట్ల మంది పాన్‌కార్డును ఆధార్ కార్డుతో అనుసంధానం చేయాల్సి ఉంది. మార్చి 31, 2023లోగా పాన్ కార్డును ఆధార్‌తో లింక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే విధించిన గడువు ముగిసినందున పెనాల్టీ ఛార్జీలతో అనుసంధానం చేసుకోవాలి. లేకపోతే మీరు బ్యాంకు లావాదేవీలు, ఇతర వ్యాపార కార్యకలాపాలు కొనసాగించలేరు. ఇప్పటి వరకు పాన్‌కార్డు ఉన్నవారు ఆధార్ కార్డుతో అనుసంధానించకపోతే వెంటనే పూర్తి చేసుకోవడం మంచిది. మార్చి 31 తేదీ లోగా ఈ పని పూర్తి చేయకుండా మీ పాన్‌కార్డు నిరుపయోగంగా మారేఅవకాశం ఉంది. అయితే ఇప్పటి వరకు పాన్‌ను ఆధార్‌తో అనుసంధానం చేయని వారు మార్చి 31లోగా రూ.1000 పెనాల్టీ చెల్లించి చేసుకోవాల్సి ఉంటుంది.

# ట్విట్టర్ ఉద్యోగిపై మస్క్ వేటు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 12:** ట్విట్టర్ ఇంజినీర్ ఉద్యోగి ఒకరు పొరపాటున డేటాను డిలీట్‌చేయడమే సర్వర్ డౌన్ సమస్యకు కారణమని తాజా నివేదికల ద్వారా తెలుస్తోంది. అలాగే ట్విట్టర్ కొత్త బాస్ ఎలాన్ మస్క్ ఉద్యోగాల కోత నేపథ్యంలో టెక్నికల్ సమస్యను పరిష్కరించే నాథుడే లేకపోయాడు. ట్విట్టర్ యూజర్ల ట్వీట్లు, ఫాలోవర్లు తదితర అంశాలపై ట్విట్టర్ కొత్త నిబంధనలను ప్రకటించింది. ఈ సెటింగ్స్ నిర్వహణలోనే యాక్సిడెంటల్‌గా డేటా డిలీజ్ అయినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా, మరో కీలక పరిణామం హాల్‌చల్ చేస్తోంది. వెర్జ్ నివేదిక ప్రకారం ట్విట్టర్ మస్క్ తన అకౌంట్‌ను ఒక రోజు ప్రైవేట్ ఖాతాగా మార్చాడు. తద్వారా ఫాలోవర్ల సంఖ్య పెరుగుతుందా; లేదా తన ట్వీట్ల ఎంగేజ్‌మెంట్, ప్రభావం తదితర విషయాలపై స్టడీ చేస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఇంజినీర్లు, సలహాదారుల బృందంతో రివ్యూ చేస్తున్నాడు. అయితే ఈ పరిశీలనలో తనకు 100 మిలియన్‌లకు మించి ఫాలోయర్లు ఉండగా కేవలం పదివేల ఇంప్రెషన్‌లు మాత్రమే వస్తున్నాయని తెలిసి



మస్క అసహనంతో రగిలిపోయాడు. దీనిపై అసంతృప్తితోమస్క్ ఇచ్చిన వివరణను అంగీకరించని ఉద్యోగిపై వేటు వేశాడు మస్క్. రెడిక్యూలస్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశాడని నివేదించింది. మస్క్ ట్వీట్లపై ప్రజల ఆసక్తి క్షీణిస్తోందని సదరు ఇంజినీరు వాదించాడు. దీనికి సంబంధించి గూగుల్ ట్రెండ్స్ డేటాను కూడా చూపించాడు. అంతేకాకుండా ట్విట్టర్ అల్గారిథమ్ మస్క్ పట్ల పక్షపాతంగా ఉందనడానికి ఎలాంటి ఆధారాలు లేవని కూడా ఇంజినీర్ చెప్పాడు. అంతే మరుక్షణమే యూ ఫైర్డ్ అంటూ మస్క్ మొండిపడడం హాట్ టాఫిక్‌గా నిలిచింది. అయితే తాజా పరిణామం ట్విట్టర్ ఇంకా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. కాగా ట్విట్టర్ డేటా ప్రకారం మస్క్ చేసిన ట్వీట్లు మామూలుగా మిలియన్ల కొద్దీ వ్యూస్ సాధిస్తాయనీ, కానీ మస్క్ 128 మిలియన్ల ఫాలోయర్లతో పోలిస్తే ఇది చాలా తక్కువేనని ఫార్చ్యూన్ నివేదిక వెల్లడించింది.

# ఫారెక్స్, కరెన్సీ ట్రేడింగ్‌తో జాగ్రత్త !

**ముంబై, జనవరి 12:** గతంతో పోలిస్తే కరోనా మొదలైనప్పటి నుంచి స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెడుతున్న వారి సంఖ్య విపరీతంగా పెరిగింది. ఈక్విటీలు, డెరివేటివ్‌లు, విదేశీ మార్కెట్ల ట్రేడింగ్‌లలో పెద్దఎత్తున పాల్గొంటున్నారు. ఇదే అదునుగా భావిస్తున్న మోస



గాళ్లు, వివిధ మార్గాల్లో వినియోగదారులను ట్రాప్ చేస్తున్నారు. కష్టమర్ల పెట్టుబడి లూటీ చేయడానికి కాచుకుని కూర్చున్నారు. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వీటిపై ఇన్వెస్టర్లను అప్రమత్తం చేసింది. అనధికార ఫారెక్స్ ట్రేడింగ్ ప్లాట్ ఫారమ్‌లలో మోసపూరిత విధానాలను ప్రమోట్ చేస్తున్న ఎంటిటిలు, ప్లాట్ ఫారమ్‌లు, వెబ్‌సైట్‌ల పేర్లతో కూడిన 'అలర్ట్ లిస్ట్'ని రిజర్వ్ బ్యాంకు అప్ డేట్ చేసింది. 34 సంస్థలతో ఉన్న ఈ జాబితాను మొదటగా గతేడాది సెప్టెంబర్‌లో సెంట్రల్‌బ్యాంకు విడుదల చేసింది. కాగా ఇప్పుడు మరికొన్నిటిని జత చేసి మొత్తం సంస్థలను 48కి పెంచింది. అలర్ట్ లిస్ట్‌లోని అనధికారిక ఎంటిటీలు, ఇటిపిలను ప్రమోట్ చేస్తున్న యాప్‌లు, ప్లాట్‌ఫారమ్‌లు, వెబ్‌సైట్‌ల పట్ల జాగ్రత్త వహించాలని ఆర్‌బిఐ ప్రజలను కోరింది. ఆయా సంస్థల ద్వారా వస్తున్న ప్రకటనలు, శిక్షణ, సలహా సేవలను నమ్మవద్దని సూచించింది. ఒకవేళ ఏదైనా సంస్థ ఈ జాబితాలో లేనంత మాత్రాన, అది అధికారిక ఎంటిటీ అని ధృవీకరించినట్లు కాదని క్లారిటీ ఇచ్చింది. అందుబాటులో ఉన్న అధీకృత వ్యక్తులు, ఇటిపి ల జాబితాను ఆర్‌బిఐ వెబ్‌సైట్‌లో చూడవచ్చు. ఈ జాబితా ద్వారా ఏదైనా వ్యక్తి, ఎలక్ట్రానిక్ ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్ (ఇటిపి) అధికారిక స్థితిని తెలుసుకోవచ్చు. అనధికార సంస్థల ద్వారా విదేశీ కరెన్సీతో చేసే లావాదేవీలకు ప్రజలే బాధ్యత వహించాల్సి ఉంటుంది.

# యాహూలో 20% ఉద్యోగులకు ఝులక్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 12:** టెక్ కంపెనీల్లో ఉద్యోగుల తొలగింపుల పరంపర కొనసాగుతోంది. తాజాగా యాహూ కూడా తమ సిబ్బందిని తగ్గించుకోనున్నట్లు ప్రకటించింది. దాదాపు 20శాతం మంది ఉద్యోగులకు ఉద్వాసన పలకనున్నట్లు ప్రకటించింది. ముఖ్యంగా యాడ్-టెక్ విభాగంలోని ఉద్యోగుల్లో సగం మంది ఇంటి బాట పట్టనున్నారు. ఆర్థిక పరిస్థితులవల్ల ఉద్యోగులను తొలగించడం లేదని యాహూ సిఇఒ జిమ్ లైన్‌జోన్ చెప్పడం విశేషం. లాభదాయకతలేని కంపెనీ బిజినెస్ అడ్వర్టైజింగ్ విభాగాన్ని మరింత బలోపేతం చేయడం కోసమే ఈనిర్ణయం తీసుకున్నామని ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. తమ కీలక ప్రకటనల వ్యాపారమైన డిఎస్‌పిలో పెట్టుబడులను తగ్గించుకోవాలని భావిస్తున్నట్లు యాహూ తెలిపింది. ద్రవ్యోల్బణం, మాంద్యం నేపథ్యంలో చాలా సంస్థలు వాణిజ్య ప్రకటనలపై వ్యయాన్ని భారీగా తగ్గించుకుంటున్నాయి. యాహూను 2021లో ప్రైవేట్ ఈక్విటీ సంస్థ అపోలో గ్లోబల్ మేనేజ్‌మెంట్ ఐదు బిలియన్ డాలర్లకు కొనుగోలు చేసిన విషయం విదితమే.

## వాణిజ్యం

# తాకట్టులో అదానీ కంపెనీల షేర్లు

**ముంబై, ఫిబ్రవరి 12:** ఇటీవల అదానీ గ్రూప్‌పై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో షేర్ల ధరలు భారీగా క్షీణిస్తున్నాయి. దీంతో రుణాలు ఇచ్చిన సంస్థల ప్రయోజనాల కోసం మూడు కంపెనీల ఆధ్వర్యంలోని అదానీ ఎంటర్‌ప్రైజెస్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు చెందిన ఎస్‌బిఐక్యాప్ ట్రస్టీ కోకు షేర్లను తాకట్టుపెట్టింది. దీని ద్వారా లోన్ ఇచ్చిన సంస్థలకు నష్ట భయం ఉండక పోగా, పెట్టుబడిదారుల నమ్మకాన్ని తిరిగి పొందినట్లవుతుందని అదానీ గ్రూప్ భావిస్తోంది. కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం, అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్, అదానీ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్, అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ కంపెనీలు తమ షేర్లను ఎస్‌బిఐక్యాప్ ట్రస్టీ కోకు తాకట్టు పెట్టాయి. అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ 0.35శాతం షేర్లను తాకట్టు పెట్టింది. అంతకు ముందు ఉన్న 0.65 షేర్లతో కలిసి మొత్తం తాకట్టు పెట్టిన షేర్లు ఒక శాతానికి చేరాయి. అదానీ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్ 0.11 శాతం షేర్లు తాకట్టు పెట్టగా, పాత షేర్లు 0.44 శాతంతో కలిపి మొత్తం 0.55 శాతానికి చేరాయి. అలాగే అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ మొత్తం తాకట్టు పెట్టన షేర్లు 1.06శాతానికి చేరాయి. ఇందులో పాతవి 0.68 శాతం, కొత్తవి 0.38శాతంగా ఉన్నాయి. ఇటీ వల హిండెన్‌బెర్గ్ రీసెర్చ్ ఆరోపణల కారణంగా అదానీ షేర్ల ధరలు భారీగా క్షీణిస్తున్న విషయం విదితమే. పెట్టుబడిదారులు భారీగా అమ్మకాలకు దిగుతుండడంతో వారి విశ్వాసాన్ని ఎలాగైనా పొందాలనే అదానీ గ్రూప్



తమ కంపెనీల షేర్లను ఇలా తాకట్టు పెట్టి వాని నమ్మకాన్ని తిరిగి పొందాలని భావిస్తోంది. అలాగే ఇటీవల అదానీ గ్రూప్‌కు చెందిన కొన్ని కంపెనీల షేర్ల ధరలు తిరిగి కోలుకుంటున్న సంకేతాలు చూపిస్తున్నాయి.

# భారీ రిటర్నుల దిశగా స్మాల్‌క్యాప్ ఫండ్స్

**ముంబై, ఫిబ్రవరి 12:** ప్రస్తుతం మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టేవారు పెరుగుతున్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో స్మాల్, మిడ్‌క్యాప్ కంటే బ్లూచిప్, ఇండెక్స్ ఫండ్‌లే మంచివని నిపుణులు చెబుతున్నారు. అయితే లాంగ్ టర్మ్‌లో పెట్టుబడి పెట్టేవారు, రిస్క్ తీసుకునే వారు స్మాల్‌క్యాప్ ఫండ్లలో పెట్టుబడి పెట్టొచ్చని సూచిస్తున్నారు. అయితే గత మూడు సంవత్సరాలుగా అత్యుత్తమ పనితీరు కనబరచిన స్మాల్ క్యాప్ ఫండ్లు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. క్రిసిల్, వాల్యూ రీసెర్చ్ రెండు రేటింగ్ ఏజెన్సీలు క్వాంట్ స్మాల్‌క్యాప్ ఫండ్‌కు 5 స్టార్ రేటింగ్ ఇచ్చారు. ఈ ఫండ్ 3 సంవత్సరాలలో 50.3శాతం వార్షిక రాబడిని, అదే కాలంలో 99.41శాతం సంపూర్ణ రాబడిని ఇచ్చింది. ఈ ఫండ్ ఐటిసి, ఆర్‌బిఎల్ బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంకు, జిందాల్ స్టెయిన్‌లెస్, ఐఆర్‌బి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్ కంపెనీల్లో ఎక్కువగా పెట్టుబడి పెట్టింది. మీరు ఈ ఫండ్‌లో నెలవారీగా రూ.10వేలను సిప్‌గా ఇన్వెస్ట్ చేసి ఉంటే దాని మొత్తంగా రూ.3,60,000 కడతారు. అంటే 51.1 శాతం వార్షిక రాబడితో 3 సంవత్సరాలలో రూ.7,58.022గా మారి ఉండేది. మీరు ఫండ్‌లో సిప్ పెట్టుబడి పెట్టాలంటే కనీసం




రూ.1000తో ఈ ఫండ్‌లో ప్రారంభించాల్సి ఉంటుంది. ఇది 3 సంవత్సరాలలో 2వ అత్యధిక సిప్ రిటర్న్‌తో జాబితాలో ఉన్న మరొక స్మాల్‌క్యాప్ ఫండ్. ఫండ్ 3 సంవత్సరాల సిప్‌లో 35శాతం వార్షిక రాబడిని అందించింది. ఈ ఫండ్‌లో రూ.10వేలు నెలవారీ సిప్ చేస్తే 3 సంవత్సరాలలో రూ.6,29,394 అయి ఉండేది. ఈ ఫండ్ ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా, బ్యాంకు ఆఫ్ బరోడా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కెపిఐటి టెక్నాలజీస్, బజాజ్ ఎలక్ట్రానిక్స్‌తో సహా టాప్ హోల్డింగ్‌తో ఈక్విటీలో 96.5శాతం పెట్టుబడులను కలిగి ఉంది. కెనరా రోబెకో స్మాల్‌క్యాప్ ఫండ్ 3 సంవత్సరాల సిప్‌లో అత్యధిక రాబడితో ఈ జాబితాలో 3వ స్థానంలో ఉంది. 3 సంవత్సరాల సిప్‌లో, ఫండ్ 32.94శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. అదే సమయంలో ఇది 59.92శాతం సంపూర్ణ రాబడిని ఇచ్చింది. ఈ ఫండ్‌లో నెలవారీ రూ.10,000 సిప్‌తో 3 సంవత్సరాలలో పెట్టుబడి పెడితే దాని విలువ ఇప్పుడు రూ.6,24,011గా మారి ఉండేది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.